*Issued on 4-2-61*

8 MAR 1961

Volume. V

No. 6

19th March, 1960
(Saturday)
29th Phalguna 1881 S.E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

| | Pages |
|---|---|
| Business of the House ... | 508 |
| Budget for the year 1960-61—Voting of Demands for Grants | |
| Demand No. XXVII— Civil Works—Rs. 7,54,71,800<br>Demand No. XLIV — Capital outlay on Civil Works —Rs. 5,44,03,200<br>—Passed | 509-547 |
| Demand No. XXV—Other Miscellaneous Departments—Rs. 1,22,50,900<br>—Discussion not concluded ... | 546-620 |

NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

[*Part II–Proceedings other than Questions and Answers*]

## OFFICIAL REPORT

---

*Fifty-ninth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Saturday, the 19th March, 1960*

The House met at Half Past Eight of the Clock

[ *Mr. Speaker in the Chair* ]

### QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### BUSINESS OF THE HOUSE

*శ్రీ ఎం సత్యనారాయణరాజు (చీపురుపల్లి-జనరల్): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ సర్, ఇవాళ మార్చి 19 వ తారీఖు. ఇంకో పన్నెండు రోజులలో—ఏప్రియల్ ఒకటవ తారీఖునుండి పూరి పేసింజర్ ఆపివేస్తామంటున్నారు. ఆ ట్రయిన్ నిలిపివేయ కూడదని కోరుతూ మన అసెంబ్లీ ఒక రిజల్యూషన్ పాస్‌చేసి పంపితే బాగుంటుంది. మన ప్రభుత్వం వెంటనే ట్రంక్ ఫోన్ ద్వారానైనా సరే సెంట్రల్ గవర్నమెంట్‌కు తెలియజేసి, ఆ ట్రయిన్ నిలుపుదల చేయకుండా చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇందాక దీనిని గురించి మాట్లాడాము. గౌ. మంత్రిగారు దీని విషయంలో కేంద్రానికి గట్టిగా వ్రాస్తామన్నారు. కాబట్టి ఇప్పుడు ప్రత్యేకంగా ఒక తీర్మానం పాస్ చేయనక్కరలేదు.

*శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి) : అధ్యక్షా, మిస్‌లేనియస్ డిమాండులో చాలా విషయాలు ఉన్నవి. దాంట్లో ఉమన్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ కూడ ఉన్నది. ఆ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి నోట్ మనకు ఇవ్వలేదు. నోట్ అక్కర్లేదు ; రిప్లయిలో చెబుతాము అని మంత్రిగారు అన్నారు. రిప్లయిలో చెబితే చాలదు. దానికి సంబంధించిన నోట్‌కూడ ఇవ్వం చాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : దానికి సంబంధించి నోట్ ఇచ్చారు. గౌరవసభ్యులాలికి ఆ నోట్ కాపీ అందజేయబడుతుంది.

## BUDGET FOR THE YEAR 1960-61
## VOTING OF DEMANDS FOR GRANTS
### *DEMAND No. XXVII - Civil Works—Rs.* 7,54,71,800
### *DEMAND No. XLIV - Capital Outlay on Civil Works Rs.* 5,44,03,200

*శ్రీ కె. రాజమల్లు (సిరిపూర్-జనరల్): అధ్యక్షా, తెలంగాణాలో బాక్‌వర్డ్ ఏరియాస్‌గా ఉన్న అదిలాబాద్ జిల్లాలోని సిరిపూర్, అసిఫాబాద్ తాలూకాలు అడవిప్రాంతము. అక్కడ ఒక గ్రామానికి ఒక గ్రామానికి సంబంధాలు లేకుండా ఉన్నవి. అక్కడ రోడ్స్ లేవు. సిటీలో చాలా విశాలమైన రోడ్స ఉన్నప్పటికీ, ఆ సిటీలో ఉన్న సందులలో కూడ ఆ పెద్ద రోడ్స్‌కు కలుపుతూ ఎప్రోచ్ రోడ్స వేయటం జరుగుతున్నది. కాని రూరల్ ఏరియాస్‌లో రోడ్స వేయకుండా ఆ ప్రాంతాన్ని నెగ్‌లెక్ట్ చేస్తున్నారు. రోడ్స్, కమ్యూనికేషన్స ఉన్న ప్రాంతాలలోని ప్రజలు చైతన్యవంతులై ఉంటారు. వారు నాగరికత కలిగి ఉంటారు. రోడ్స్, కమ్యూనికేషన్స లేనటువంటి గ్రామాలలోని గ్రామీణ ప్రజలు నాగరికత లేకుండా వున్నారు. అక్కడ రోడ్స వేస్తే—గవర్నమెంట్ బస్సులు నడవకపోయినా, ప్రయివేట్ ఓనర్స టాక్సీలు నడవటానికి సిద్ధంగా ఉన్నారు. అక్కడ రోడ్స వేస్తే అక్కడి ప్రజలలో చైతన్యం వచ్చేదానికి అవకాశము ఉన్నది. సిటీలలో ఎక్కువ అవసరం లేకపోయినా సిమెంట్ రోడ్స్‌కు హెచ్చు డబ్బు ఖర్చుపెట్టుట జరుగుతున్నది.

సిరిపూర్ తాలూకా పూర్తిగా అడవిప్రాంతము. అక్కడ ఏ మాత్రం రోడ్స్‌లేవు. గ్రామాల రోడ్స్‌కొరకు ప్రత్యేకంగా డబ్బు కేటాయించి, బొత్తిగా రోడ్స్‌లేని ప్రాంతాలలో రోడ్స వేయాలని కోరుతున్నాను. పి. డబ్ల్యు. డి. డిపార్ట్‌మెంట్‌లో ఎన్నో అవకతవకలు జరుగుతున్నవి. అక్కడ జరుగుతున్న అవకతవకలు చెప్పాలంటే— ఒక్కరోజులో చెప్పలేము. ఉదాహరణకు ఒకటి రెండువిషయాలు చెబుతాను. అసిఫాబాద్, మంచిర్యాల మధ్య రెండు బ్రిడ్జీలు వరదలవల్ల కూలిపోయి సంవత్సరంన్నర అవుతున్నది. మంచిర్యాల చెన్నూరు మధ్యనున్న పెద్దబ్రిడ్జి— జయపూర్ బ్రిడ్జి— వర్షంవల్ల కూలిపోయింది. దాని వల్ల ఒకప్రాంతంనుండి మరొక ప్రాంతానికి కమ్యూనికేషన్స పూర్తిగా బ్రేక్ అయినవి. అక్కడ బస్సులు, లారీలు పోలేని పరిస్థితులు ఉండుటచేత ఆ ప్రాంతములో ఆహారవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. ఇటీవల గవర్నర్ గారు ఆ ప్రాంతానికి రావటం, చూడటము జరిగింది. కూలిపోయిన బ్రిడ్జిని క్లియర్ చేసి, కనీసం చిన్న లారీలు పోవటానికికూడ ఏ మాత్రం ప్రయత్నము చేయలేదు. ఇప్పటికే వేసవికాలము అయిపోతున్నది. తర్వాత వర్షాకాలము వస్తుంది. అప్పుడు బ్రిడ్జిలను మరమ్మతు చేయటము అసలే సాధ్యము కాదు.

అసిఫా పేటమధ్య చెన్నూరు మంచిర్యాలమధ్య బ్రిడ్జిలు కూలిపోయాయి. ఆ కూలిపోయిన బ్రిడ్జిలను ఇంజనీర్స్ వచ్చి ఎందుకు చూడలేదు. వాటిని మరమ్మతు చేయటానికి ఎందుకు ప్రయత్నించలేదు? పుట్నూరునుండి అసిఫాబాద్‌కు ఒక రోడ్ స్కీము శాంక్షన్ అయినది. ఆ స్కీము గురించి ప్రజలలో కొన్ని అపోహలు ఉన్నవి. అక్కడి ప్రజలు దానినిగురించి ఎన్నో రకాలుగా మాట్లాడుకొంటున్నారు. ఒక కంట్రాక్టర్ ఆ రోడ్‌లో కొంతపని పూర్తిచేసి మానివేశాడు. పూర్తిపని చేయలేకపోయాడు. తిరిగి టెండర్స్ పిలిస్తే, ఒక కంట్రాక్టర్ అప్లయిచేసి గవర్నమెంట్ దగ్గర 30 వేల రూపాయలు డిపాజిట్ చేశాడు. ఇతడుకాక వేరే టెండర్స్ ఏవీ రాలేదు. ఈ ఒకటే టెండర్ వచ్చింది. కాని ఆయనకు కాంట్రాక్ట్ ఇవ్వలేదు. అతనికి పని అప్పగించకుండా మళ్లీ టైమ్ పొడిగించి ఇంకా టెండర్స్ వచ్చేదానికి అవకాశం ఇచ్చారు. తిరిగి టైమ్ పొడిగించి ఇంకా టెండర్స్ వచ్చేదానికి ఎందుకు అవకాశం ఇవ్వవలసివచ్చిందో నాకు బోధపడటంలేదు. సెకండ్ టైమ్‌కూడ వేరే టెండర్లు రాలేదు. 30 వేలు డిపాజిట్ చేసిన కంట్రాక్టర్ పనిచేయటానికి సిద్ధంగాఉన్నా, సెకండ్ టైమ్ కూడ అతనికి పని అప్పగించకుండా డిలేచేస్తున్నారు. పాత కంట్రాక్టర్‌కే ఇవ్వటానికి ఆలోచన చేస్తున్నారు. పాత కంట్రాక్టర్‌కు వారికిమధ్య ఏమి సంబంధాలు ఉన్నవో అర్థం కావటంలేదు. ఇది సరైనపద్ధతి కాదు. దీనివల్ల గవర్నమెంట్‌కు డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న వారికికూడ చెడుపేరు రావటము జరుగుతుంది. ఈ సందర్భంలో ప్రభుత్వానికి పరసనల్ ఇంటరెస్ట్ ఉన్నట్లు కనుపిస్తున్నది. 30 వేలు డిపాజిట్ చేసిన కంట్రాక్టర్ బాధపడేదేమిటంటే— తాను డిపాజిట్ చేసిన డబ్బును తిరిగి ఇమ్మనమన్నప్పటికీ, అతని డబ్బు అతనికి వాపసు ఇవ్వటంలేదు. అతనిచేత రోడ్ వర్క్‌కూడ చేయించటంలేదు. దీనివల్ల చీఫ్ ఇంజనీర్‌కు, ఇతర ఆఫీసర్‌కుకూడ చెడుపేరు వస్తుంది. ఎందువల్ల ఈ విధంగా మాటిమాటికి టెండర్స్ పిలవవలసివచ్చింది? 30 వేలు రూ.లు డిపాజిట్ చేసినవారికి ఎందుకు కంట్రాక్ట్ ఇవ్వలేదు? మినిస్టర్‌గారు పీటికి సమాధానము చెప్పవలసి ఉన్నది. అసిఫాబాద్‌లో ఎన్నో గవర్నమెంట్ బిల్డింగ్స్ ఉన్నవి. ఒకప్పుడు అది జిల్లా హెడ్ క్వార్టర్స్‌గా ఉన్నది. ఇప్పుడు తాలూకా హెడ్ క్వార్టర్స్‌గా ఉన్నది. అక్కడఉన్న బిల్డింగ్స్ హైస్కూల్‌కుగాని, ఇతర ఆఫీసులకుగాని పనికివస్తాయి. కాని ఆ బిల్డింగ్స్‌మీద శ్రద్ధ చూపించక పోవటంవల్ల, అవి కూలిపోతున్నవి. ఆ బిల్డింగ్స్‌ను చూసేవారు లేరు. అక్కడ గవర్నమెంట్ ఆఫీసర్స్ ఉన్నప్పటికీ వారు ఆబిల్డింగ్స్‌మీద శ్రద్ధ చూపించటంలేము. అక్కడఉన్న బిల్డింగ్స్ మంచివే వాటిని శ్రద్ధపర్చక పోవటంవల్ల కూలిపోతున్నవి. కాబట్టి, గవర్నమెంట్ బిల్డింగ్స్‌ను (కూలిపోకుండా) కాపాడటానికి సరైన ఏర్పాటులు చేయవలసిందిగా మనవిచేస్తున్నాను.

కంట్రాక్టర్లు నేషనల్ ఇంటరెస్ట్‌తో పనిచేయటంలేదు. ఈదేశం నాది, దేశాభివృద్ధికి పాటుపడాలి—అనే బాధ్యతతో వారు పనిచేయటంలేదు, మనం కంట్రాక్టర్స్‌ను బ్లేమ్ చేయుటతో సరిపోదు. కంట్రాక్టర్స్‌చేత పనిచేయించే గవర్నమెంట్ ఆఫీసర్‌పైనకూడ బాధ్యత ఉన్నది. ఆఫీసర్స్ సరిగా, ఇంటరెస్ట్‌గా బాధ్యతతో పనిచేస్తే, కంట్రాక్టర్ కూడ అదే ఇంటరెస్ట్‌తో పనిచేస్తారు. నేషనల్ ఇంటరెస్ట్‌తో ఆఫీసర్స్ పనిచేస్తే, కంట్రాక్టరుకూడ అదే ఇంటరెస్ట్‌తో పనిచేస్తారు. కాబట్టి, మినిస్టర్ గారు అక్కడి ఆఫీసర్స్‌కు, కంట్రాక్టర్స్‌కు సరి అయిన తాఖీదు ఇవ్వాలని కోరుతున్నాను.

· **Sri K. Koti Reddy* (*Lakkireddipalli*): Mr. Speaker Sir, I just want to bring to the notice of the hon. Minister a few needs of my district in addition to saying a few words in general. First of all, the fact that for some time we have been spending from loan funds on buildings and communications is a great temptation for the Ministers to spend moneys—I do not say recklessly but any way without consideration of the essential needs. I have been agitating to see if it is possible to economise in the matter of buildings. I wish that the Government goes into the question whether it is not possible to reduce the expenditure. Take for example, buildings on elementary education or for the matter of that, high schools. You know both at Adayar and Viswabharathi education was practically given under a tree. Now when our finances cannot meet all the adequate needs of the country, then more essential needs could be supplied even from loan funds. It is absolutely necessary that so long as we do not get all the moneys we need from the loan funds, we have to be very very careful and I do not think the Government is taking proper steps in that direction.

Sir, with regard to communications, I would like to point out that the roads in Cuddapah district are very very bad. I do not want to go into the whole matter because I wish to draw the attention of the Government only with regard to two roads particularly Gandi road and the Gadikota road. So far as the Gadikota road is concerned, there is no road at all. Gadikota is a village between two hills through which a river is passing. A lot of income is got from tobacco, from fruits and otherwise and to go there we have to go only by bullock-cart. It is very difficult to go for

6 miles in the sand. I hope Sir, steps will be taken to see that the road is put up early. Gandi road leads from Pulivendala through Raichoti taluk. There is a causeway across Papagni also between two hills where a river passes through and to go 4 or 5 miles in that river is not an easy thing. If a road is laid by the side of that river, it will lead to Chittoor district. It will become inter-State road and a very important road and I hope Sir, Government will see their way to see that the road is put up. No doubt, there are schemes. Probably, it will take a long time for the schemes to be be finalised and I hope steps will be taken early.

I am glad that a provision has been made for a causeway at Nandalur across the river Cheyyeru. It has a long history about it. Some years back when there was a conflict between the railways. and the State, a causeway was proposed to be put up at Tangatur, an out of the way village. Recently we see that there is considered to be no conflict between the provincial highways and the Government of India and a provision has been made to-day.

I just wanted to bring to the notice of the Government about the road from Cuddapah to Kodur. I do dot know whether it has been taken as a highway. It is a very important road. If that road has been properly maintained and black-topped, the distance to Madras will be lessened by 40 miles. It leads to Tirupati. Tirupati is a very important place.

With regard to buildings. I want to say that the Government is spending a lot of money but we cannot afford big palaces and I really wish that with regard to at least a few buildings they have to be built in an artistic way, though most of the buildings need not be in an artistic way, where the chief consideration will be economy. I only say that we have been building a number of buildings both for offices as well as for residences. It may be necessary. I do not deny. But it is possible to economise even in that direction. So long as we receive only ten per cent of the salaries on these buildings, we may not be able to build any artistic buildings. I would really like to see that these buildings also give enough income so as to cover the expenditure. If some fire proof thatched sheds

are built, what of the result of research that has been made in Delhi, I shall be very happy. Within the building it is possible to have one brick wall of 4 or 5 inches. So much of cost will be reduced if that is done. Particularly with regard to staff quarters, I would again beg of the Government to see that more space is given to these officers, particularly the low paid. It is miserable to see these people with big families being huddled in one or two small rooms. One or two rooms might be enough provided you give a good space in the front and back-yard. Not only that, if more space is given, ladies can grow vegetables. It would certainly help them in increasing their income. That is a direction in which I want to draw the attention of the Government.

Finally, with regard to village roads, the amount of money that is being spent is very inadequate. In these days, it is absolutely necessary to connect every village with roads. Even to-day I have a village which is not more than 3 miles, off the trunk road. I have to keep my car and walk to go to my village. I do not mind it but anyway, it looks as if time is come when more money has to be spent for village roads rather than for black-topping and cementing. More attention should be paid to the village roads, particularly when we wish that every village should be connected with highways. If roads are opened in the rural centres, boys can easily go to schools and return back.

With regard to fire services, we see that even before summer sets, huts are burnt, hay-ricks are burnt and if really the villages are connected by roads and if more fire service units are opened here and there, much of the damage will be stopped. A few days back in Suddapalli in Jammalamadugu taluk, a big hay-rick was burnt which costs Rs. 1500 to Rs. 2000. He cannot get the hay that was burnt to feed his cattle. I would earnestly appeal to the Minister to see that more fire service units are opened in our State and any amount of money spent in that direction is worthwhile.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : అధ్యక్షా, ఈపద్దుపై మాట్లాడిన మిత్రులందరు మంత్రిగారు ఆశాజనకంగా రెండు పద్దులకు కలిపి 12 కోట్ల 98 లక్షల చిల్లర ప్రవేశపెట్టిన పద్దులను దృష్టిలో పెట్టుకొని మాట్లాడారు. కాని ఈపద్దును పరిశీలించిచూస్తే ఒరిజినల్ వర్క్సు డెవలప్‌మెంట్ యాక్టివిటీస్

ంటే తగ్గిపోతున్నదని మనకు స్పష్టపడుతుంది. ఆ విషయాన్ని ఎరుకునాయుడు గారు విపులంగా చెప్పారు. మంత్రిగారు తమ రిపోర్టులో స్టేట్ రోడ్సును హైవేస్‌వర్క్సుగా మార్చి గత సంవత్సరము 200 మైళ్లు తీసుకొన్నామని, ఈ సంవత్సరం 74 మైళ్లు మాత్రమే తీసుకొంటామని చెప్పారు. అంటే 5 సంవత్స రాలలో తీసుకోవాలనుకొన్న 1049 మైళ్ల రోడ్డులో అంతా తీసుకోగా మిగిలిన 74 మైళ్ళను ఈ సంవత్సరం తీసుకొంటున్నామనేది వారి ఉద్దేశమేమో నాకు తెలియదు. కాని మొత్తంమీద ఈ ఫిగర్స్‌నుచూస్తే స్టేట్‌రోడ్స్‌ను హైవేస్‌గా మార్చినప్పుడు మొత్తం తగ్గిపోతున్నది

ఇక ఫార్మింగ్‌కు, మెటలింగ్‌కు 1959-60 ఎస్టిమేట్స్‌లో కోటీ తొంభై లక్షలు చూపించి రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో ఒకకోటి 74 లక్షలే ఖర్చు పెట్టినట్లు చూపించారు. మిగిలిన డబ్బు ఏమయినదో తెలియదు. అలాగే రహదారుల విషయం చూస్తే రోడ్లు, వంతెనలకు 59-60 ఎస్టిమేట్స్ ప్రకారం 189.67 లక్షలు ఖర్చుపెట్టాలని ఎస్టిమేట్‌చేస్తే 173,95 లక్షలు ఖర్చుపెట్టటం జరిగింది. అలాగే 61 లో 185.94 లక్షలు ఖర్చుపెట్టాలని చెబుతూ 94 లక్షలకుమాత్రమే ఖర్చు చూపిస్తున్నారు. వివరాలు చెప్పటానికి టైమ్‌లేదు కనుక అక్కడక్కడ కొన్ని కొన్నిముఖ్యవిషయాలు చెబుతాను. ఎలక్ట్రిసిటీ డిమాండును చూచినా డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కు, ఒరిజనల్ వర్క్సుకు చాలా వ్యత్యాసం కన్పి స్తున్నది. బడ్జెటు ఎస్టిమేట్స్ పెరగవచ్చు కాని అభివృద్ధి కార్యక్రమాలను తీసు కొంటే ఎక్కువగాఅభివృద్ధికన్పించటంలేదు. ఒరిజినల్ వర్క్స్ తగ్గిపోతున్నాయి. ఈ విషయాన్ని గమనించాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. గత బడ్జెటు సమావేశంలో హైవేస్ రోడ్లను నిర్మిస్తామని, ప్రధానమైన నదులకు వంతెనలు కడతామని మంత్రిగారు చెప్పారు. కొన్ని వంతెనలను ప్రారంభించారు, కొన్ని టిని కడుతున్నారు. అందుకు ప్రభుత్వాన్ని అభినందించ వలసినదే. కాని ప్రయోజనం లేకుండావుంది. శ్రీకాకుళం జిల్లాలో సంకెల బ్రిడ్జి కట్టారు, ప్రారంభోత్సవం జరగకముందే అది పడిపోయి 7 లక్షల రూపాయలు నష్ట పడిన సంగతి ప్రభుత్వానికి తెలుసు. ఆ విధంగా జరిగింది ఒక్క సంకిలి బ్రిడ్జే కాదు. ధర్మి దగ్గర ఒక బ్రిడ్జి కొట్టుకుపోయింది. దానికికూడ ప్రారంభోత్సవం జరగలేదు. ఈ బ్రిడ్జిలను ప్లాన్ చేసినవారిపై ప్రభుత్వం ఏమిచర్య తీసుకొన్నదని నేను ప్రశ్నిస్తున్నాను. వారిపై చర్య తీసుకొనకుండా ప్రభుత్వము ఉపేక్షిస్తే ప్రభుత్వ డబ్బు సక్రమంగా వినియోగింపబడటానికి అవకాశమే వుండదు. అందుచేత ఆ విషయాన్ని కూడ ప్రభుత్వము ఆలోచించాలని కోరుతున్నాను. ఈ విషయానికి సంబంధించే మిత్రులొకరు నిన్న అలంపూరువద్ద గౌతమిబ్రిడ్జి గురించి మాట్లాడారు. బడ్జెట్ ఫిగర్సు చూస్తుంటే

దానికి కేటాయించింది ప్రతి సంవత్సరం లాప్స్ అయిపోతున్నది. 1949 లో పునాదిరాయి వేశారు. మొదటి అయిదు సంవత్సరాలలో అవుతుందని అనుకొన్నాము, కాని కాలేదని వారు ఎంతో ఆవేదనతో చెప్పారు. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలు ఆయిపోయినవి. కాని ఇది పూర్తి కాక పోవటానికి కారణం ఏమిటని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రతి సంవత్సరము 20 లక్షల రూపాయలు లాప్స్ అవుతున్నది. దానికి గత సంవత్సరం 33 లక్షల 21 వేయి రూపాయలు అడిగితే మొత్తం పదివేలో పన్నెండువేలో మాత్రమే ఖర్చు పెట్టబడింది. అయిదు సంవత్సరాల క్రితమే పూర్తికావలసిన దానిని ఇంతవరకూ మంత్రిగారు ఎందుకు చేయించలేదో చెప్పాలని కోరుతున్నాను. ఏదో హైటెంక్షన్ స్టీల్ దొరకలేదనో, అది దొరకక పోవటంవల్ల సూపర్ స్ట్రిక్చర్‌ను నిర్మించలేకపోయామనో చెప్పటము సరయినదికాదు. నిన్న నేను హైటెంషన్ స్టీల్ గురించి మాట్లాడుతూ మనకు రావలసిన కోటా సక్రమంగా రావటములేదని చెబితే మంత్రిగారు మన చీఫ్ ఇంజనీర్లు అనవసరంగా తిరుగుతున్నారనే అభిప్రాయముతో నేను మాట్లాడినట్లుగా భావించి నన్ను అపార్థం చేసుకొన్నారేమోనని నేను భావిస్తున్నాను. 5 సంవత్సరాల క్రితము ప్రారంభించిన బ్రిడ్జికి కావలసిన ఐరన్ కోటా కేంద్రప్రభుత్వము నుండి ఇంతవరకు మనకు ఎందుకు రాకుండపోయింది? దానికి ఎవరు కారకులు? ఇక మనకు ఐరన్‌ను తీసుకొనే అవకాశమే లేదా అనే విషయాలను మంత్రిగారు శ్రద్ధగా ఆలోచించాలని కోరుతున్నాను. ఇక ప్రధానమైన రోడ్ల గురించి కొన్ని విషయాలు చెబుతాను. వాటి గురించి వివరంగా సుందరయ్యగారు చెప్పారు. ప్రతిదానికి పెద్దమొత్తాన్ని అడగటం, చివరకు తక్కువ మొత్తాన్ని ఖర్చు పెట్టటం, శాంక్షనయిన పనులన్నీ నిలచిపోవటం మొదలైన విషయాలను గురించి మాట్లాడుతూ వారనేక ఉదాహరణలు ఇచ్చారు. నేను మరల ఆ విషయాలను చెప్పి ఎక్కువ సమయాన్ని తీసుకోదలచుకోలేదు. కొన్ని రోడ్లను గురించి మాత్రము మనవి చేస్తున్నాను. ఫార్మింగ్ అండ్ మెటలింగ్ ఫర్ నంద్యాల-నందికొట్కూరు రోడ్డుకు 6 లక్షల 83 వేలు ఎస్టిమెట్ చేసి 58-59లో 3 లక్షల 85 వేలు ఖర్చు పెట్టారు. గత సంవత్సరము మూడు లక్షలు అడిగారు. రివైజ్డ్ ఎస్టిమేట్‌లో లక్షా అరవైమూడువేలు ఖర్చు పెట్టినట్లు తెల్పారు. అదేరోడ్డుమీద ఒక బ్రిడ్జి కట్టడానికి రెండు లక్షల 76 వేలు ఎస్టిమేషన్ వేసి 58-59 లో 52 వేల రూపాయల వరకు ఖర్చు చేసి మరునటి సంవత్సరము లక్షా డెభై అయిదువేలు అడిగారు. అలాగే కృష్ణాజిల్లాలో పామర్రు - చల్లపల్లి - గుడివాడ రోడ్డు రిపోర్టుకు లక్షా 19 వేలు ఎస్టిమేట్ వేశాడు. 'అది శాంక్షన్ అయినది. కాని రివైజ్డు ఎస్టిమేట్‌లో 20 వేలు మాత్రమే చూపుతున్నారు. శ్రీకాకుళంలో ఒక బ్రిడ్జికి లక్షా ఏభై వేలు ఖర్చు పెడతామని చెప్పి

చివరకు 50 వేలు మాత్రమే ఖర్చుపెట్టటం జరిగింది. పద్దుల క్రింద డబ్బు చూపించడం చివరకు ఆ డబ్బును ఖర్చుపెట్టకుండా వుండటం జరుగుతున్నది. అందుచేత ఏ పద్దు క్రింద ఎంత ఎలాట్ చేస్తారో దానిని అంతా ఖర్చుచేసే విధంగా ప్రభుత్వం పనులను చేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు పబ్లిక్ వేస్టు డిపార్టుమెంటుగా తయారయినదని చెప్పడానికి కొన్ని ఉదాహరణలు ఇస్తాను. కృష్ణాజిల్లాలో అవనిగడ్డ కోడూరుకు రోడ్డు వేశారు. దానిమీద స్పెషలు రిపేర్సు అని చెప్పి మొదట ఖర్చుపెట్టిన దానికన్న ఎక్కువ ఖర్చుపెట్టడము జరిగింది. ఈ రోడ్డు 1951-53లో వేశారు. ఈ రోడ్డు వేయడానికి రు. 2,36,000 లు ఖర్చుపెట్టారు. కాని రోడ్డు సరిగాలేదని సంవత్సరమున్నర కాకపూర్వమే దానికి రు. 2,72,000 లు **sanction** చేయడము జరిగింది. ఇది పాతకాలమునాటి కథ అని మంత్రిగారు త్రోసిపేయవచ్చు. గత సంవత్సరము బెజవాడ బందరురోడ్డు రిపేరు చేయడము జరిగింది. మంత్రి యమ్. నరసింగరావు ఆ పోర్టిఫోలియోను చూసేటప్పుడు వారిదృష్టికి తీసుకొని వచ్చాను. **Road extend** చేస్తున్నారు. **Black topping** చేస్తున్నారు. సక్రమముగా జరగడములేదని వారితో చెప్పాను. మేమందరము కలిసి ఆ రోడ్డుమీద వెళ్ళడము జరిగింది. ఆనాడే ఆ రోడ్డుయొక్క స్థితిని మంత్రిగారు స్వయముగా చూశారు. ఈనాడు దానిమీద **repair** చేసి **black topping** చేయడము జరుగుతోంది. **Bitumen boilers** కొన్నారు. ఇది చాల విచిత్రమైన కథ. వీటిని కొనడానికి ఫిబ్రవరిలో టెండర్లు పిలిచారు. 25 మార్చి నాటికి సామానులు పంపించమన్నారు. ఆ టెండర్ల ప్రకారము **boilers** పంపారు. ఆ **boilers** 1954 లో వచ్చినవి. ఈ వాటికికూడ అందులో 9 **boilers** ఉపయోగపడడము లేదు. అంటే ఈ డిపార్టుమెంటు ఎంత వేస్టు చేస్తున్నదో ఆలోచించమని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వముయొక్క డబ్బు ఎలా దుర్వినియోగమౌతోందో ఆలోచించాలి. వశిష్ట నదిపై వంతెన కట్టుటకు టెండర్లు పిలిచి 9 మాసాలు అయినదని ఇంతవరకు ఆ టెండర్లను **settle** చేయలేదని సోదర సభ్యులు చెప్పారు. ఎందుకు ఇంత కాలయాపన జరుగుతోందో ఆలోచించాలని కోరుతున్నాను. సకాలంలో ఈ టెండర్లను **settle** చేయక నెత్తిమీదకు వచ్చిన తరువాత అప్పటికప్పుడు **contractors** అడిగిన మొత్తానికి ఇవ్వడం ఎందుకు జరుగుతోందో అర్థము కావడంలేదు. ఈ **lapses** విషయములో ఇంకొకటి చెపుతాను. కృష్ణానదిమీద రు 2,30,00,000 లు ఖర్చుపెట్టి బ్రిడ్జి కట్టారు. కాని దానికివున్న **approach roads** ఇంతవరకు **form** కాలేదు. ఏ డిపార్టుమెంటులో చూసినప్పటికి జరుగుతున్న పని ఇదే. ప్రధానమైన పని పూర్తిఅం మిగిలిన **approach roads** పూర్తి కాకపోవడమువల్ల వాటి ఉపయోగము

మనము పొందలేకుండా పోతున్నాము. కృష్ణాబ్రిడ్జి పూర్తి అయి 2 సంవత్సరములయినా కొన్ని లక్షలతో పూర్తిఅయ్యే approach roads మాత్రం పూర్తికాలేదు. బందరు కాలవమీద బ్రిడ్జికట్టే విషయములో పనిమాత్రం చాల మందకొడిగా జరుగుతోంది. వీటినికూడ త్వరగా పూర్తిచేసినప్పుడు ప్రధానమైన పనులయొక్క ఫలితాన్ని ప్రజలు వెంటనే పొందగలుగుతారు. ఇవి దేశము యొక్క జీవనాళ్ళు అని చెప్పవచ్చు. మన దేశములో వ్యాపారవృత్తి అభివృద్ధి చెందాలంటే ఈ రోడ్లు గ్రామాల పాలిటి కల్పతరువని చెప్పక తప్పదు. అన్ని ప్రాంతాల ప్రజానీకము రోడ్లు కావాలని అడుగుతున్నారు. ప్రభుత్వముకూడ L. D. Works అను పేరుతోను, Block Development Works అను పేరుతోను ప్లానింగు అను పేరుతోను Village roads అను పేరుతోను ప్రజల ముందు పెట్టినపుడు ప్రజలు రోడ్లు కావాలంటున్నారు. కొన్ని ప్రాంతాలలో సగము డబ్బు ఇచ్చి, కొన్నిచోట్ల ¼ డబ్బు ఇచ్చి ప్రజలు రోడ్లు కావాలంటున్నారు. ఎన్నిరోడ్లు వేసినప్పటికి వాటి maintenance మాత్రం సరిగా జరగడంలేదు. వేలాదిమైళ్ళ రోడ్లు వేయడము జరుగుతోంది. విలేజిరోడ్లు అనండి, Inter Connection Village roads అనండి. Main road తో కలిసే roads అనండి. ఎన్నో రోడ్లు మనకు పెరుగుతున్నాయి. పంచాయితీలు తమ ముందున్న ఆర్డర్లతో రోడ్డును తయారు చేస్తున్నారు. వాటి maintenance విషయం ప్రభుత్వ మాలోచించడములేదు. జిల్లా బోర్డుల రోడ్డు లాగానే ఇవన్నీ ప్రమాద పరిస్థితులలోకి వస్తున్నవేమోనని ఆలోచించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విమానయానం ప్రయాణంచస్తే insure చేసుకోవలసిన అవసరముందని ఇదివరకు అనేవారు. అలాగే ఇప్పుడు రోడ్డుమీద ప్రయాణము చేయవలసి వచ్చినా insure చేసుకోవలసిన అవసరముంటుందేమో, ఈ రోడ్డులు మరీ అధ్వాన్న పరిస్థితిలోకి పోతున్నాయి. ఇదివరకు జిల్లాబోర్డులు వేసిన రోడ్లకు డబ్బు లేదనే సాకు చెప్పడం వలన maintenance లేకుండా పోతోంది. Village Roads కు గాని కొత్తగా నిర్మించు ఇతర రోడ్లకు గాని తగిన maintenance ఏర్పాట్లు తగిన బందోబస్తు చేయవలసినదిగా కోరుతున్నాను. ప్రభుత్వానికి షుగర్ కేన్ సెస్సు ఫండు అని కొన్ని లక్షల రూపాయల ఆదాయము వస్తోంది. ఆ ఫండుతో చెరుకు పండే ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పాము. నా అంచనాలు తప్పేమో చెప్పలేను కాని, ఒక్క ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీనుంచి ప్రతి సంవత్సరము ప్రభుత్వానికి రూ. 10,00,000 ల వరకు ఆదాయము వస్తోంది. ఆంధ్రదేశము మొత్తముమీద ప్రతి టన్ను చెరుకుకు 5 రూపాయల చొప్పున ఆదాయము వస్తోంది. ఆ డబ్బును, ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి వినియోగించమని కోరాము. మన ప్రభుత్వము 10 లక్షల రూపాయలు ఇస్తుంది.

కేంద్రప్రభుత్వమువారు 10 లక్షల రూపాయలు ఇస్తారు. మొత్తము 3 సంవత్స రాలలో 3×20=60 లక్షల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని తీసుకొంటా మని చెప్పారు కాని, ఆయా ప్రాంతాలలో చెరుకుపండే నిష్పత్తినిబట్టి వినియో గిస్తామని మాతో చెప్పారు. అటువంటిదేమీ జరగడము లేదని ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాను. కొన్ని ప్రాంతాలలో ఎక్కువ ఖర్చు చేస్తారనే ఈర్ష్య నాకు లేదు. తప్పకుండా వెనుకబడిన ప్రాంతాలవారిని, రోడ్ల సౌకర్యములు లేని ప్రాంతాలవారిని ముందుకు తీసుకొని రావాలనే నా కోరికకూడ. దానికి నేను వ్యతిరేకిని కాదు. కృష్ణాజిల్లాలోని ఉయ్యూరు ఫ్యాక్టరీవల్ల 10 లక్షల రూపాయలు వస్తున్నది. ఆ చుట్టుప్రక్కల రోడ్లు బాగుచేస్తానని ప్రభుత్వము చెప్పింది. కాని అది చెయకుండా బెజవాడ-బందరు రోడ్డును సిమెంటు చేయ డానికి 3,00,000 రూపాయలు కేటాయించారు. ఈ షుగర్ కేన్ సెస్సు ఫండు నుంచి ఇంత మొత్తాన్ని ఎందుకు కేటాయించాలో నా కర్థము కావడంలేదు. అది సరియైన విధానము కాదుకూడ. షుగర్ ఫ్యాక్టరీ చుట్టుపట్ల ఉన్న జిల్లాబోర్డు రోడ్లు కానివ్వండి-ఇతర రోడ్లు కానివ్వండి-వాటిని అభివృద్ధి చేస్తా మని మంత్రిగారిచ్చిన report లో చెప్పారు. అలా కాకుండా స్టేటు హైవేస్ రోడ్లపైన ఖర్చుపెడుతున్నారు. ఈ విధముగా ప్రజలకు అన్యాయము చెయ డము జరుగుతోందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ హైవేస్ డిపార్టుమెంటులోని ఈ సేవనాడులను కాపాడే కార్మికులు 11 వేలమంది యున్నారు. వీరి జీవన స్థితి చాల అగమ్యముగాను, అధ్వాన్నముగాను ఉంది అని చెప్పాలి. వీరి విష యము ప్రభుత్వదృష్టికి ఎన్నిపర్యాయములు తెచ్చినప్పటికి కూడ ప్రభుత్వము ఉదాసీనత వహించుచున్నది. మొదటి పే కమిటీ సమయములోనే వీరి విష యము కూడ చూడాలని చెప్పాము. రెండవ పే కమిటీలో చూస్తామని చెప్పారు. రెండవ పే కమిటీకూడ వచ్చింది. కాని ఇంతవరకు వీరి విషయము పరిశీలించడానికి పూనుకోనందులకు చాల విచారపడుతున్నాను.

అనేక పర్యాయములు ప్రభుత్వానికి డిపార్టుమెంటల్ హెడ్స్‌కు మహా జర్లరూపంలో రాయబారాల రూపంలో అనేక విషయాలు చెప్పుకొన్నారు. "మేము 11 వేలమంది వున్నాము. మాకు ఇచ్చే జీతాలు స్వల్పంగా వున్నాయి. ఎప్పుడో 1930 లో జిల్లాబోర్డులు స్థాపించినపుడు ఇచ్చిన జీతాలు. స్టేట్ హైవేస్ తీసుకొన్నప్పుడు కూడ వీటిల్లో మార్పులు జరగలేదు" అని ఆంధ్రప్రాంతంలో వున్న కార్మికులు ఆందోళన చేస్తున్నారు. మేస్త్రీలను, కార్మికులను ఖాయ పర్చాలని వారు కోరారు. అప్పట్లో ఆంధ్ర ప్రభుత్వం వుండగా కర్నూలులో ఒక సమావేశం జరిపి అందరినీ ఒకసారి కాదు; మూడు సంవత్సరాలలో మూడు దఫాలుగా చేస్తామని చెప్పటం జరిగింది. మొదటిదఫా కొంత మందిని ఖాయ

పరిచారు. మిగిలిన వారిని ఖాయపర్చటం ఇంతవరకు జరగలేదు ఎనుక వీరి విషయం ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. వీరి జీతాలు రు. 32 నుండి 38 వరకు వున్నాయి. ఇవి 30 సంవత్సరాల నాటివి. వీటిని మార్చాలి అని మొదటి పేకమిటీవారిని అడిగితే రెండవ పేకమిటీవారు ఈ విషయం ఆలోచిస్తారని వారు చెప్పారు. కాని రెండో పేకమిటీవారుకూడ ఈ విషయం ఆలోచించలేదు. హనుమంతరావు కమిటీ రిపోర్టులో ఈ విషయం వుంటుందని ఆశించాను. కాని దానిలో ఆంధ్ర విషయం ప్రస్తావించలేదు. అందులో హైవేస్ విషయమే ప్రస్తావించలేదు. తెలంగాణాలో ఇదివరకు హైదరాబాద్ ప్రభుత్వం 1947-55 లో నియమించిన పేసర్వీస్ కమిటీ, యింకో కమిటీ వీరి విషయాలు ఆలోచించి వీరి జీతాలు ఎన్‌హాన్స్ చేయాలని, యింకా కాంపెన్సేషన్ ఎలవెన్స్‌లు ఇవ్వాలని చెప్పినదానిని అమలు పరిచారు. కాని మనకు వచ్చిన ఎడ్‌హాక్ కమిటీ రిపోర్టు ప్రకారం 6 రూపాయలు ఇవ్వాలని నిర్ణయించినా అది highways కార్మికులకు వర్తించదని ఆంధ్ర ప్రాంతంలోని వారికి ఇవ్వటంలేదు. అలాగే తెలంగాణాలో నల్గొండ డివిజన్‌లోని వారికి ఇవ్వటంలేదు. ఈ విధంగా వారిని వదిలిపెట్టటం న్యాయంకాదని, పగలనక, రాత్రనక కష్టించే ఈ 11 వేల మంది కార్మికుల విషయం ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఆంధ్ర ప్రాంతంలో రాజమండ్రిలోనూ, విజయవాడలోను రెండు హైవేస్ వర్క్‌షాప్స్ వున్నాయి. విజయవాడ దానిలో దాదాపు 100 మందికి పైగా, రాజమండ్రి దానిలో 36 మంది వరకు వున్నారు. **P. W. D. work shop** లో వున్న కార్మికులకు **electricity work shop** లో వున్న కార్మికులకు హనుమంతరావు కమిటీ రిపోర్టు అమలు జరిపారుకాని హైవేస్ వర్క్‌షాప్స్ లోని కార్మికులకు అమలు జరపటంలేదు. ఎందువల్ల చేయటంలేదని మేము అడిగితే "హైవేస్ అనేది హనుమంతరావు కమిటీ రిపోర్టులో లేదు. అది పూర్వపు తెలంగాణాకు సంబంధించింది కాబట్టి అందులో **Highways** అనేది లేకుండా పోయింది. కాబట్టి ఇది ఆంధ్రలో **Highways** వారికి వర్తించదు" అని చెప్పారు తెలంగాణాలో అప్పుడు **Highways** అనేది ఇర్రిగేషన్‌లో భాగంగా వుంది గాని విడిగాలేదు. అందువల్ల ఆంధ్రలో వున్న **Highways** వారికి దీనిలో రక్షణ లేకుండా పోయింది. ఈ విషయం ప్రభుత్వానికి అసమ్మతి తెలియపర్చటానికి వారు మార్చి 22 వ తేది ఒకరోజు టోకెన్ స్ట్రైక్ చేసామని సమ్మె నోటీసు ఇచ్చారు. ఆ నోటీసులో వున్న విషయాలను చీఫ్ ఇంజనీర్ గారికి **refer** చేసి ఆలోచిస్తామని చెప్పారు. కాని వాటిని పరిశీలించే అవకాశం చీఫ్ ఇంజనీర్ గారికి దొరకదు. రోడ్లమీద గుంటలు త్రవ్వేవారికి పనిచూపించవలసిన అవసరంలేదు అనే స్థితిలో వారు వుంటున్నారు. ఈ విషయాలన్నీ సత్వరం

పరిష్కారం చేయాలని కోరుతున్నాను. ఇంటి అద్దె ఆపివేసిన విషయం గురించి కూడా ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక, రైల్వేజోన్ విషయం వుంది. మనకు కావలసిన రైళ్ళ గురించి ఆలోచించే అవకాశం మనకు లేకుండా వుంది. ఈనాడు పూరి ప్యాసెంజర్‌ను ఆపివేశారు. రైళ్ళు మన ప్రజానీకానికి అందుబాటులో లేవు. ఏదో కన్సల్టేటివ్ కమిటీని పంపిస్తున్నా పని జరగటంలేదు. అందుచేత మన ప్రజానీకానికి కావలసిన సౌకర్యాలన్నీ కల్గించుకొనటానికి మనకు ప్రత్యేకంగా ఒక రైల్వే జోన్ కావాలని కోరుతున్నాను.

చివర మైనర్ పోర్ట్సు గురించి చెప్పి ముగిస్తాను మన రాష్ట్రంలో విశాల మైన, పొడుగైన సముద్రతీరం వుంది. కాని మైనర్ పోర్ట్సు విషయం ఎస్తే ఒక విశాఖపట్టణం హార్బర్ తప్ప యింకోటిలేదు. బందరుపోర్ట్ గురించి, కొత్తపట్నం పోర్ట్ గురించి యింకా చిన్న పోర్ట్సు గురించి ఆలోచిస్తామని చెప్పటమే కాని తగిన శ్రద్ధ తీసికోవటంలేదు. మనకవి లేకపోవటంవల్ల మనకు రావలసిన ఎమ్మోనియం సల్ఫేటు మొదలైన వాటిని మద్రాసు పోర్టులో దిగుమతి చేయ వలసి వస్తున్నదికనుక ఈ విషయం కూడా ఆలోచించాలని కోరుతూ విరమిస్తున్నాను.

***నీటిపారుదల, పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి (శ్రీ ఎ సత్యనారాయణరాజు)** అధ్యక్షా మహాశయా! రహదారుల పద్దుపై జరిగిన చర్చలో వివిధ పక్షాలకు చెందిన శాసనసభ్యులు చేసిన నిర్మాణాత్మకమైన సూచనలన్నిటికి ప్రభుత్వం గౌరవమిచ్చి, వాటికి తగిన విలువనిచ్చి, కూలంకషంగా వీటిని పరిశీలిస్తుందనే మాటను నేను మనవిచేస్తున్నాను. ఏదో మర్యాదగా ఆలోచిస్తామని కాకుండా, మా దృష్టిలో వుంచుకొంటామని కాకుండా, వారు చేసిన నిర్మాణాత్మకమైన సూచనలన్నింటిని సద్భావంతో దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తామని మనవి చేయటం నా ధర్మంగా నేను భావిస్తున్నాను.

మొత్తంమీద సభ్యుల ఉపన్యాసములు వింటే ఈ గ్రామానికి రోడ్డులేదు; ఆ గ్రామానికి రోడ్డులేదు అనేవిధంగానే చర్చలు జరిగాయి. ఇది రహదారులకు సంబంధించినదని నేను చెప్పనవసరం లేదు వాటిలో జాతీయ రహదారులన్నీ కేంద్రప్రభుత్వ నిధితో నిర్మించబడుతున్నాయనే విషయం తమకు తెలుసు. రాష్ట్ర రహదారులలో ముఖ్యమైన జిల్లా రహదారులు రాష్ట్రప్రభుత్వ ఖర్చుతో నిర్మించబడతాయనే విషయంకూడా అందరకూ తెలుసు, ఈ బడ్జెటు ప్రతి పాదనపై నుదహరించిన రోడ్లకు సంబంధించినవనే విషయం గౌరవసభ్యు లందరూ గ్రహించాలని కోరుతున్నాను. గ్రామమార్గముల నిర్మాణము జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులద్వారా జరుపవలసివున్నదని గౌరవసభ్యులు

గ్రహించాలి. దానికిగాను ప్రభుత్వం ఆ సంస్థలకు తగిన ధనసహాయం, గ్రాంటు ఇస్తుంది. ఇక, ఇరవై సంవత్సరముల ప్రణాళికలో ప్రతి గ్రామం రహదారికి 1½ మైళ్ళనుండి 5 మైళ్ళ దూరంలో వుండునట్లుగా పథకాలు వేయబడు తున్నాయి. ఈ విషయాన్ని నేను ప్రశ్నల కాలంలోనే చెప్పటం జరిగింది. అందువల్ల ఈ పథకములదృష్ట్యా గ్రామమార్గములన్నీ చక్కబడగలవని అందరూ ఆశించవచ్చునని నేను భావిస్తున్నాను.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో గ్రామాలవారీగా నిర్మాణం కోసము ప్రభుత్వం అయిదు కోట్ల రూపాయలు జిల్లాపరిషత్తులకు పంచాయతీ సమితులకు గ్రాంటుక్రింద కేటాయించారని తెలియజేయటానికి నేను సంతోషిస్తున్నాను. ఈ పట్టికను కొంచెము శ్రద్ధతో పరిశీలించి చూస్తే మనము ముందుముందు చేయవలసిన ప్రగతి ఎంతఉన్నది అనేది కొంతవరకు బోధపడుతుంది. ఈ ప్రణాళిక క్రింద రోడ్లయొక్క అభివృద్ధిని గురించి ఖర్చుచేసిన పట్టికను ఒకసారి పరిశీలించండి. మొదటి ప్రణాళికలో 20 కోట్ల, 39 లక్షలు ఖర్చుచేశాము. ద్వితీయ ప్రణాళికలో 5 కోట్ల 61 లక్షలు ఖర్చుచేశాము. తృతీయ ప్రణాళికలో మనం ఖర్చుచేయటానికి అంచనాగా వేసుకున్నది, ప్రభుత్వము నిర్ణయించినది అంటే కేంద్రప్రభుత్వమునుంచీ మనకువచ్చే ధనము, వస్తుందని ఆశించింది, తీసుకుని అందులోనుంచి 20 కోట్ల రూపాయలు అంచనాగా వేసుకున్నాము. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో సంవత్సరాలవారీగా ఖర్చులయొక్క పట్టిక పరిశీలించండి.

| | |
|---|---|
| 1956-57 లో | రూ. 31,05,000 లు |
| 1957-58 లో | రూ 62,19,000 లు |
| 1958-59 లో | రూ 1,12,41,000 లు |
| 1959-60 లో | రూ 1,73,43,000 లు |
| 1960-61 లో | లో 1,82,00,000 లు |

ఈ సొమ్ము మనము ఖర్చుచేయాలని అనుకుంటున్నది. హైవేసు డిపార్టు మెంటువారి అన్నిరకాల స్కీములు సూచించేటటువంటి పట్టికను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

| | |
|---|---|
| 1956-57 లో | రూ 3,94,00,000 లు |
| 1957-58 లో | రూ 4,73,00,000 లు |
| 1958-59 లో | రూ 6,06,00,000 లు |
| 1959-60 లో | రూ 6,83,00,000 లు |
| 1960-61 లో | రూ 7,20,00,000 లు |

ఇది మనము వేసుకున్నటువంటి అంచనా.

తరువాత భవనముల నిర్మాణముక్రింద ఖర్చుఅయిన సొమ్ము వివరాలు :

| | |
|---|---|
| 1956-57 లో | రూ 1,52,11,000 లు |
| 1957-58 లో | రూ 2,18,81,000 లు |
| 1958-59 లో | రూ 2,67,06,000 లు |
| 1959-60 లో | రూ 1,85,91,000 లు |
| 1960-61 లో | రూ 4,13,00,400 లు అంచనా |

ఈ లెక్కలను పరిశీలించినట్లయితే, అక్కడ పనులు చాలా మందకొడిగా జరపబడుతున్నవని తెలుతుంది. మనకు ఏరోజుకు ఆ రోజు, ఏసంవత్సరమునకు ఆ సంవత్సరము వారి అంచనాలుఅన్నీ పడిపోతున్నవి. మనఖర్చు కూడ పడిపోతున్నది అనే వాదన వివిధ పక్షములనుంచి వస్తున్నది. కాని ఇది సరియైన వాదన కాదు అని తోస్తున్నది. కాని కొన్నికొన్ని సందర్భములనుబట్టి చూస్తే అది అతిశయోక్తిగా పెట్టుకున్న విమర్శగా కనబడుతున్నది.

తరువాత ఇంకొక విషయము కూడ ఆలోచించాలి. గౌరవసభ్యులు ఏదైనా విమర్శించేటప్పుడు జరగవలసిన కార్యక్రమములు సకాలములో పూర్తి అయితే వాటి పూర్తినిగురించి మెచ్చుకుంటూ, దానికి వారియొక్క అభినందనలు ప్రభుత్వానికి తెలియజేయడము, జరగవలసినవి జరగకుండా ఉన్నవాటిని విమర్శించి, పూర్తిచేయటానికి ప్రభుత్వముతో సహకరించి తోడ్పడము జరిగితే అది నిర్మాణాత్మకముగా ఉంటుంది. అది ప్రోత్సాహకరముగా కూడా ఉంటుంది. జరిగిన కార్యమును కూడ నిరుత్సాహంగాను, నిస్పృహ చెందినట్లుగాను కార్యక్రమ మంతయు అంధకార బంధురములోనే ఉన్నట్లుగాను చిత్రించడము అయితే, అది దేశముయొక్క పురోభివృద్ధికి తోడ్పడినట్లు కాదు. అది ఏనాటికి కూడ సాధ్యముకాదు. ప్రభుత్వము జరిపించిన కార్యక్రమము యొక్క వివరములు చూస్తే, మనము అనుకున్నటువంటి కార్యక్రమములు ఎన్నో పూర్తిఅయినవి. వీటికి ఎన్నో అభినందనలు గౌరవ సభ్యులనుంచి, ప్రజలనుంచి వింటున్నాము. పూర్తికాకుండా పోయినవాటిని గురించి విమర్శించడము న్యాయమే. ఒప్పుకుంటాను. కాని ఒక్క విషయముకూడ పరిశీలించాలి. డిపార్టుమెంట్లు గాని, అధికార్లు కాని పనులు జరిపించడములో ఏలాంటి లోపములుకాకుండా సాధ్యమైనంత కృషితో పనులు సాగిస్తునేఉన్నారు. వారు చేస్తున్నంతవరకు ఫలాంటి లోపములు లేవు. ఎక్కువ సంతృప్తికరముగ ఉన్నవని నేను చెప్పటానికి సాహసించడములేదు. పనులు కాకపోవటానికి ఫలానా వారు బాధ్యులు అని చెప్పటానికి వీలులేదు, ఎక్కడైనా లోపములు జరిగియుంటే వాటిని గౌరవసభ్యులు ప్రభుత్వము దృష్టికి తీసుకుని రావలసిందిగా ఎప్పటికప్పుడు కోరుతునే ఉన్నాము. ఆలస్యము జరిగితే, దానికి బాధ్యులు

ఎవరు? ఎందువల్ల జరిగింది అనేది పరిశీలించి సర్దుబాటుచేయవచ్చు. ప్రభుత్వము అవసరమైన చర్యతీసుకోటానికి సిద్ధముగ ఉన్నదనికూడ చెబుతున్నాను. సభ్యులు విమర్శించ దలచుకుంటే ప్రభుత్వముతోకూడ సహకరించి ఆ పనులుపూర్తి కావటానికి తోడ్పడాలిగాని, విమర్శనలతో విడిచిపెట్టడము న్యాయముకాదు. అది నిర్మాణాత్మకము అనిపించుకోదు. ప్రభుత్వపక్షము, వ్యతిరేకపక్షము అని విచక్షణలేకుండా సహకరించండనే చెబుతున్నాను. అందరము కృషిచేస్తేనే గాని ఈ పనులు సంతృప్తికరముగ సాగిపోవు. గౌరవసభ్యులు ముఖ్యంగా వ్యతిరేక పక్షమునుంచి విమర్శించారు. వాటినిగురించి ఒక్కొకరి పేరుగా జవాబులు చెప్పడము సాధ్యముకాదు. సామాన్యముగ అన్ని విమర్శలు ఒకే మోస్తరువి గనుక, వాటి నన్నింటిని నోటు చేసుకునియున్నాను. అందరికి సరిపోయే సమాధానమునే యిస్తున్నాను. తరువాత గౌతమిపంతెనను గురించి కొంత విమర్శనకూడ వచ్చింది. ఆ విమర్శనలో కొంత న్యాయముకూడ ఉన్నదని నేను ఒప్పుకుంటాను. ఆలస్యములు ఎక్కడైనా జరిగియుంటే, దానిని గురించిన లోపములు విచారించి సర్దుబాటు చేయవలసినబాధ్యత ప్రభుత్వానిదే. ఒప్పుకుంటాను. పనులు జరిపించటములో త్వరలోనే ఏ లోపములు రాకుండా పూర్తిచేయించవలెనని ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము. గౌతమిపంతెనయొక్క **super-structure** తప్ప మిగతా పనిఅంతా పూర్తిఅయినదని గౌరవసభ్యులు ఒప్పుకున్నారు. విదేశాలనుంచి ఉక్కు మనకు యింకా సప్లయికాలేదు. అందువల్లనే ఆలస్యము జరుగుతున్నది. మనకు రావలసిన **steel** అంతా సప్లయి అవుతుంది. పనులు పూర్తిఅవుతాయని ఆశిస్తున్నాము. ఎప్పటికప్పుడు వస్తుంది అని అనుకుంటున్నాము. విదేశాలనుంచి ఉక్కు రాకపోవడమువల్ల పనులు ఆగిపోయినమాట వాస్తవమే. మనకు కావలసిన ఉక్కులభ్యము అయినట్లయితే ఈపనులు రెండు సంవత్సరములలోనే పూర్తి చేయవచ్చునని ఆశించ బడుతున్నది. ఆరు, ఏడులక్షల అంచనాకోసము 1960 వ సంవత్సరము ఆఖరుకు రు. 90,72,630 లు ఖర్చు చేయబడినవి. కష్టమైనపనులు ఇవి. పునాది మొదలయినపనులు అన్నీ పూర్తి అయినవి. ఉక్కు లభ్యముకాగానే పైభాగములో చేయవలసిన తేలికపనులు త్వరలో పూర్తి చేయటానికి అవకాశము ఉంటుంది. గతములో జరిగినంత ఆలస్యము ఇకముందు జరగటానికి అవకాశము లేదు. నాకు ముందున్న **P. W. D.** మంత్రిగారు **Contractors** ను, అధికార్లను సమావేశపరచి పని త్వరలో పూర్తి చేయాలని ఆదేశము ఇచ్చారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. పనిత్వరలో పూర్తిచేయటానికి తగుప్రయత్నములు ఇప్పటికికూడ జరుగుతూనే ఉన్నవి. మరల ఒకసారి అవసరమనితోస్తే, అధికార్లను కంట్రాక్టర్లను సమావేశపరచి సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఇది జరుగుతుందని హామీ ఇస్తున్నాను. దీనికి

కావలసినచర్యలు నేను వచ్చినప్పటినుంచీ తీసుకుంటూనే ఉన్నాను. పని ఏవిధముగాను ఆగిపోకుండా చూస్తానని మనవి చేస్తున్నాను.

మిత్రుడు వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ రోడ్లకోసం వినియోగించే కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని అన్నారు. ప్రతిపక్ష సభ్యులైన విశ్వేశ్వరరావుగారుకూడ చెప్పారు ఈ విషయములో నేను ఒకసారి సమాధానము చెప్పాను. గనుక మరల దానిని repeat చేయదలచుకోలేదు, ఈ విషయాన్ని గురించి ప్రభుత్వము ఇదివరకే ఒక కమిటీని వేసింది. ఆకమిటీ వారి సిఫార్సులను ప్రభుత్వము ఆలోచించకుండా, వారికి విడిచి పెట్టారని విశ్వేశ్వరరావుగారు అన్నారు. గోపాలకృష్ణయ్యగారు అంతటి కఠినంగా అన లేదుగాని, త్వరలో పరిశీలించమని కోరారు పరిశీలన జరుగుతున్నదనే చెబుతున్నాను. పరిశీలన త్వరలో జరిపి, కార్యక్రమమును చేపట్టాలని, కార్మికులకు తగినంత ప్రోత్సాహములు యివ్వాలని ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము. దాని కోసమే తగినంత కృషిచేస్తున్నాము. రాష్ట్రములో ఉన్న వివిధ గ్రామాలకు సౌకర్యాలు ఎక్కువగ చేయాలని, రహదార్లు బాగుచేయాలని అన్నారు. ఆవిషయములోనే నేను మొదట్లో మనవిచేశాను. గ్రామగ్రామాలకు సంబంధించిన రోడ్లను, పెద్దవి, చిన్నవి, approach roads అన్నింటిని వేయించటానికి పంచాయతీ సమితులకు పూర్తి అధికారములున్నవి. అందుకోసము ప్రభుత్వము ఇవ్వవలసిన గ్రాంటు కూడ ఇచ్చినది. సాధ్యము కానివి కూడ ప్రభుత్వము ఇచ్చివేసింది. ఆ పనులన్నీ వారు చేయించుచుతూ ఉండవచ్చు. దానితోబాటు ప్రజలవద్దనుంచి వచ్చే contribution రావడములేదు. గౌరవ సభ్యులు ప్రతిపక్షమునుంచి మాట్లాడుతూ, ప్రజలు contribution ఇచ్చుకోలేరు. అన్నిపనులు ప్రభుత్వమే చేయించాలని అన్నారు. ప్రజలను ప్రోత్సహించి contribution సంపాదించే బదులు, సభ్యులే ఈ విధముగ చెప్పడము అంటే ఈ పనులు ఏ విధముగ జరగగలవు? ప్రభుత్వమే చేస్తుందని మీన మేషాలు లెక్క వేస్తూ కూర్చుని ఉంటే, ఈ అభివృద్ధి కార్యక్రమములు త్వరలో పూర్తి కావు. ఏ కార్యక్రమము అయినను, అది చెప్పటలే కానివ్వండి, రోడ్లే కానివ్వండి, వంతెన కానివ్వండి, ఏవి అయినను ఇవి అన్నీ ప్రజోపయోగకరమైన కార్యక్రమములు కాబట్టి ప్రజలను ప్రోత్సహించనిదే, వారివద్దనుంచి contribution కొద్దో గొప్పో వసూలు చేయకుండా వారి సహాయము లేకుండా త్వరలో పూర్తిచేయటానికి వీలులేదు. విదేశములలో కూడ ప్రజల సహకారముతోనే ఇలాంటి అభివృద్ధి కార్యక్రమములు జరుపుకుంటున్నారు. అది చాలా ప్రశంసనీయమైన విషయము. బాగా అభివృద్ధి అయినటువంటి దేశములలో ప్రజల contribution ఎంతో, సభ్యులందరికీ తెలియకపోలేదు. అధ్యక్షా, చైనా

దేశమును గురించి మీరే పుస్తకమును వ్రాసియున్నారు. చైనాయొక్క రాం కీయాలను మనము చాలాకాలముగ చదువుకుంటున్నాము. చైనాయొక్క సాంఘిక జీవితాన్ని గురించి వ్రాశారు. వారి సాంఘిక జీవితమును ఏ విధముగ ప్రోత్సాహకరముగ సాగించుకుంటున్నారో, వారు రోడ్లు ఏవిధముగ నిర్మించు కుంటున్నారో, ప్రాజెక్టులను ఏ విధముగ కట్టుకుంటున్నారో, ప్రజలయొక్క సహకారం ఏ విధముగ సంపాదించుకోగలుగుతున్నారో, ప్రజానీకం అంతయు ఒక్కుమ్మడిగ ఏ విధముగ ఈ పని మాది, ఈ వంతెన మాది, ఈ ప్రాజెక్టు మాది ఈ building మాది, అనేవిధముగా ఎట్లా పనులు ఉత్సాహముతో ముందుకు వచ్చి పూర్తిచేస్తున్నారో గుర్తించాల్సి ఉన్నది. ఈ యజ్ఞంలో నేనుకూడ సమిధగా ఉంటాను అనే త్యాగబుద్ధితో వారు ఏవిధంగా ముందుకు వచ్చి పనులు పూర్తిచేస్తున్నారో, అది అంతా సభ్యులు తమతమ ప్రచారములలో ప్రజలకు తెలియజేయమని కోరుతున్నాను. ప్రతిపక్షసభ్యులు ప్రజానీకాన్ని తమ ఉపన్యాసాలద్వారా రెచ్చగొట్టేదానికి బదులు, ప్రజలకు ఉన్న క్షోభితను సమీకరింపజేసి ఏవిధముగ చైనా ఈ కార్యక్రమములు ప్రజల సహకారముగ పూర్తి చేయించటానికి తోడ్పడవలసిందిగా సభ్యులను, ప్రతిపక్షము వారిని, స్వపక్షమువారిని అందరినీ కూడ కోరుతున్నాను. సభ్యులుకూడ సహకరిస్తే తప్ప ఈ పనులు త్వరలో పూర్తికావని నా నమ్మకము. కాబట్టి village roads కు సంబంధించినంతవరకు ప్రజలు contribution ఇవ్వలేరు. వారికి శక్తిలేదు అంతా ప్రభుత్వమే చేయించాలని చెప్పడము సరియైనది కాదు. Contribution ఇవ్వలేరు అని చెప్పడము తేలికయే కాని, ప్రభుత్వముయొక్క బొక్కసములో ధనము ఉన్నట్లైతే, ప్రజల సహకారము ఎందుకు ప్రభుత్వము కోరుతుంది ? రాష్ట్రములో వీలుఅయినన్ని రోడ్లు వేయించాలని ప్రభుత్వము యొక్క ఆశయము. ఇతర రాష్ట్రములకంటె మనమే ఎక్కువగ ఈ కార్య క్రమములు చేయించగలుగుతున్నాము అని, ప్లానింగు బాగుగాను, సక్రమము గాను, ప్రోత్సాహకరముగాను ముందుకు సాగించుకొని పోతున్నామనే పేరు సంపాదించాలి. ప్రభుత్వానికి సాధ్యముకానటువంటి విషయములలో ప్రభుత్వము ప్రజల సహకారముమీద ఆధారపడి ఉంటున్నది. అందుకోసమే ప్రజల సహాయము సంపాదించండి అని స్వపక్షమువారికి గాని, ప్రతిపక్షమువారికిగాని విజ్ఞప్తి చేస్తున్నాను. నా ఉద్దేశ్యములో ప్రజల సహకారము దొరికే ప్రాంతాలు మన రాష్ట్రములో అనేకము గలవు.

చేయగలిగినటువంటి ప్రాంతాలు ఉన్నాయి. పూజ్యులు వినోబాభావే చెప్పినటువంటి కార్యక్రమం అంత తేలికగా చూడవలసిన విషయం కాదు. శ్రమదానం చేయమన్నారు, బుద్ధిదానం చేయమన్నారు, శక్తిదానం చేయ

మున్నారు, 'పనదానం చేయమన్నారు. గ్రామాలయొక్క శక్తిని అంతా కుడా సమీకరించి ప్రభుత్వం చలపెట్టిన కార్యక్రమములకోసం తోడ్పాటు చేయమన్నారు. అందుచేత వారిదగ్గరనుంచి ఆ తోడ్పాటు వస్తే, ఏ పనులైన సులభంగా, చక్కగా, నిర్మాణాత్మకంగా జరుగుతాయి. నాకుకొన్ని గ్రామాలు తెలుసును. ప్రజలనుంచి contributions వచ్చినచోట ఆ గ్రామానికి సంబంధించిన ప్రజానీకం పూనుకొన్నచోట, ప్రజానీకాన్ని సమీకరించి నిర్మాణాత్మక ధోరణిలో వారిని పెట్టినచోట కార్యక్రమాలు ఎంతిగానో అభివృద్ధి చెందినాయి. పశ్చిమగోదావరి జిల్లాలో కోలమూరు అనేటటువంటి గ్రామాన్ని చూస్తే నాకు ఆశ్చర్య మవుతుంది. ఆ గ్రామంలో వీధులుమాత్రమే కాదు, సందునుమాత్రమే కాదు. హరిజనపేటలు కూడా సిమెంటురోడ్డు వేసుకొన్నారు. చెరువుకూడా కట్టుకొన్నారు. పురాతన మైనటువంటి చెరువును కట్టలుకట్టి ఎంతో బాగ తయారు చేసుకొన్నారు. సిమెంటుతోటి దానికి కావలసిన చీడీలు కట్టుకొన్నారు. చుట్టు తీగలేసుకొన్నారు. అరటిమొక్కలు వేసుకొన్నారు. కూరగాయలు పెంచు తున్నారు పంచాయితీకి ఆదాయం పెంచుతున్నారు. చేపలను బాగా పెంచుతున్నారు. దానిద్వారా ఆదాయాన్ని తీసుకొని, దానిని మరల ప్రజలకు ఉపయోగంకోసం ఖర్చు చేస్తున్నారు. హాస్పటల్ కూడా నిర్మాణం చేసుకొంటున్నారని కూడాచెప్పారు. ఆ ఒక్కగ్రామమే కాదు. అనేకగ్రామాలలో, ఎక్కడెక్కడైతే ప్రజలవగ్గరనుంచి ఉత్సాహం రేకెత్తించి వచ్చినారో, ఎక్కడైతే ప్రజలు తమదేశభక్తిని గ్రామభక్తిని చూపెట్టారో అక్కడ పనులు బాగాజరుగుతున్నాయి. కాని ప్రభుత్వముచేస్తుంది కదా అని అప్పటివరకు వేచి ఉందాము అనేటటువంటి గ్రామాలు ఉన్నచోట ఎక్కడాకూడా పనులు సాగడంలేదు. రాయలసీమలాంటి వెనుకబడిన ప్రాంతాలలో గిద్దలూరు అనేగ్రామం ఉన్నది అది నా సహచరమంత్రి రంగారెడ్డిగారి గ్రామం. అక్కడకూడా ప్రభుత్వము అంతగా ఇచ్చి చేసినటువంటది లేదు. కాని ఒక విషయం ఉన్నది. ప్రభుత్వము నుంచి తీసుకొనడంకూడా తెలియాలి. **Local Development Funds** క్రింద ఎంత ఉన్నది, ఈ కార్యక్రమానికి మనము ఎంత contribute చేస్తే, ఎంత ప్రభుత్వంవద్దనుంచి తీసుకోవచ్చుననే విషయపరిజ్ఞానాన్ని అక్కడి కార్యకర్తలు, వారు ఏ రాజకీయపార్టీకి చెందినవారైనా సరే తెచ్చుకొని దానిని study చేసి అధికారుల దగ్గరకు పోయి ఆ కార్యక్రమమంతా కూడా చూచుకోవాలి. ఆ గ్రామం చూస్తే ఆశ్చర్యం అవుతుంది. సందుసందున సిమెంటురోడ్లు వేసినారు. కోళ్ళ పెంపకంకోసం కావలసిన ఒక కేంద్రాన్ని పెట్టుకొన్నారు. చక్కని తోటలను తయారు చేస్తున్నారు. రాళ్ళమధ్య తయారు చేస్తున్నారు. ఆ కృషిని మనం జాగ్రత్తగా చూచినట్లయితే ఎంతో ఆశ్చర్య మవుతుంది. కొన్నికొన్ని కొల్లేటి ప్రాంతా

లలో, బాగా వెనుకబడిన ప్రాంతాలలో నా మిత్రుడు, శాసనసభ్యుడు మూర్తిరాజుగారు చేసినటువంట కార్యక్రమం చూస్తే, అక్కడ హరి జనులకోసం కట్టినటువంటి కట్టడాలు చూస్తే ఆశ్చర్యం అవుతుంది. ఏవిధంగా అక్కడ ప్రజలు తమ ఉత్సాహాన్ని, దేశభక్తిని చూపించారో, నిర్మాణ కార్యక్రమాలకు ఏవిధంగా తమ శక్తికొలది contribute చేశారో ఇవ్వ గలిగినవారి దగ్గర ఉన్నవారి దగ్గర తీసుకొని, ప్రభుత్వమునుంచి contributions తెచ్చుకొని యేవిధంగా అక్కడ హరిజనులకోసం భవనాలు నిర్మాణం చేసుకొన్నారో, రోడ్లయొక్క నిర్మాణం చేసుకొన్నారో అదంత చూస్తే ఆశ్చర్య మవుతుంది. ఏవో కొద్ది ఉదాహరణలు మాత్రం మనవి చేశాను. ఒకచోట చూస్తే హరిజనులందరికి సంబంధించినటువంటి ఒక కాలనీలో అంతా కలసి ఒక common kitchen పెట్టుకొని అక్కడే అందరు భోజనము చేసు కొంటూ, అక్కడనే వ్యవసాయము చేసుకొంటూ, సామూహికమైనటువంటి సిద్ధాంతాన్ని ఏదైతే మనము communism అని final గా అనుకొంటు న్నామో అది ఈవేళ చేస్తామా అనేట్లుగా ఆ వాతావరణం కనిపిస్తుంది. అక్కడ హరిజనులకు కావలసిన సౌకర్యాలు కలుగచేసినారు. వారు ఉండ టానికి గాలి, వెలుతురుగల చక్కని చిన్న ఇళ్ళు, దానితోపాటు మంచినీటి సౌకర్యము పాయిఖానాలు మొదలైన సౌకర్యాలన్నీ ఏర్పాటు చేసినారు. వారందరికి సంబంధించి ఒక common hall సర్దార్ దండు నారాయణరాజు గారి పేరిట ఒకటి నిర్మించారు. దానిని community hall అంటారు. దానిని చూస్తే నాకు చాలా ఆశ్చర్యం అవుతుంది. ఇతర దేశాలలో చూచినటువంటి community hall ను ఇక్కడ ఎట్లా కట్టినారా అని ఆశ్చర్య మవుతుంది. అందులో అటువంటిది హరిజనుల కొరకు కట్టించినారు అనే విషయం గమ నించ దగినది. ఇలాంటి మంచిపనులు చేసేచోటకూడా విమర్శలు రావచ్చు. వస్తాయి. విమర్శలు ఊరికే రమ్మంటే అందరిపైనరావు. ఉదాహరణకు చెప్పా లంటే, దారిన పోతూ ఉండేటప్పుడు ఒక గొడ్డు చెట్టుపైన రాయి వేయమంటె ఎవరు రాయి వేయరు. ఆరాయి దండుగ అవుతుంది. శక్తి దండుగ అవుతుంది. ఎక్కడైనా ఒక మామిడిచెట్టు ఉండి, దాంట్లో ఫలాలు ఉంటే, దానిపైన ఒక రాయి విసరితే పండ్లు పడతాయి. అట్లాగే పనులు జరిగినచోట విమర్శలకు అవకాశాలు ఉంటాయి. పని ఏమీ జరగనిచోట విమర్శలే ఉండవు. రైతుల భాషలో చెప్పాలంటే, నడిచే ఎద్దునే పొడుస్తారు. పండుకొనిన ఎద్దును ఎవరు పొడవరు అని అంటారు. అదేవిధంగా ఎవరైతే కార్యక్రమం చేస్తారో, వారు ప్రతిపక్షం కానివ్వండి, ప్రభుత్వపక్షం కానివ్వండి, వాళ్ళపైనే విమర్శలు ఉంటాయి. పండిట్ జవహర్లాల్ నెహ్రూ ప్రపంచవిఖ్యాత మహాపురుషుడు చెప్పినట్లు వాస్తవంగా మనము తప్పులు చేసినప్పటికినీ తప్పులేదు కాని నిస్సబ్ద

లిగా ఉండటానికి వీలులేదు. ప్రజలు నిస్తబ్ధతగా ఉండటానికి వీలులేదు. కార్యకర్తలు నిస్తబ్ధతగా ఉండటానికి వీలులేదు. తప్పులు చేయండి, కాని మరీ వేగంగా ముందుకు సాగిపోండి, కార్యక్రమం మీరు చేసుకొంటూ పోతూఉండి దానిలో మీరు క్రిందపడతారా మోకాళ్ళు విరుగుతాయి, తల పగులుతుంది, అయినప్పటికిని లేచి మళ్ళీ మీ ప్రయాణాన్ని సాగిస్తూ ఉండండి. అది సాగిస్తూ ఉండవలసిందేనని చెప్పారు, కనుక ఆ దృష్టితో చేసినప్పుడు రోడ్ల నిర్మాణం కానివ్వండి, భవనాల నిర్మాణం కానివ్వండి, ప్రజల సహకారంతో ప్రజా సేవకుల చైతన్యంతో కూడినటువంటి సహకారంతో చేసినప్పుడు, ఆ కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. నాకాలాన్ని కొంచెము కేరుగా వినియోగించానేమో తెలియదు.

రాష్ట్రంలో వివిధ కార్యాలకు, ప్రణాళికలకు సంబంధించిన విషయాలు గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. నారు చాలా సంతోషం. గోపాలకృష్ణయ్యగారు జాతీయ సమర రంగాలలో ఎన్నో ఇబ్బందులు పడి, త్యాగాలు చేసిన వారిలో ఒకరు. నేను అనేక సందర్భాలలో మనవి చేశాను. ఒక రోడ్డు నిర్మాణం కానివ్వండి. ఒక bridge నిర్మాణం కానివ్వండి, ఒక భవన నిర్మాణం కానివ్వండి. ఏవైతే ప్రజల ఉపయోగంకోసం జరుగుతున్నాయో వాటిని ఒక్కొక్కదానిని సాధించడంలో ఇది నాహోంది, ఇది నాప్రాణము, ఇది నాదేశము, నామనుష్యుల కోసం నేను ఈ కార్యక్రమం చేస్తున్నాను. అనేటటువంటి దేశభక్తి ఏదైతే ఉన్నదో, దానివలననే సాధించ గలుగుతారు తప్ప వేరేమార్గం లేదు అనేటటువంటి దృష్టి, మనకు మనతోపాటు మనయొక్క ప్రజానీకానికి కలిగించి, ఆధోరణిలో చేస్తేనే ఏ కార్యక్రమమైనా ముందుకు సాగుతుంది. అప్పుడే దేశము ముందుకు పోతుంది. కాని సుందరయ్యగారు ప్రతిపక్షనాయకులు మొన్ననో ఎప్పుడో ఒకమాటచెప్పారు. ఈ కార్యక్రమాలు ఇట్లా నత్తగుల్లలాగ సాగుతూ ఉంటే, ఎన్నివందల సంవత్సరములు పడుతుంది ఇవి సాధించడానికి. ఇది చాలా నిరుత్సాహము, నిస్పృహ కలిగిస్తున్నదని అన్నారు. కాని ప్రజాసేవారంగములో ఉండేటటువంటి వాళ్ళము రవి అస్తమించనటువంటి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని, ఇక్కడనుంచి పోగొట్టుకో గలిగిన వాళ్లము, ప్రపంచ చరిత్రలో ఎక్కడా కని, వినినటువంటి ఘన విజయాలను సాధించినటువంటి భారతదేశంలో, ఈ కార్యక్రమమంతా సాధించాలనుకొన్నాము. కాని వందలకొలది సంవత్సరాలు బానిసత్వంలోఉన్న మనకు అది కొంతకష్టము, కొంత ఆలస్యము కావచ్చు. ఎక్కడైనా ఈవేళ పేదతనాన్ని వర్ణించాలంటే కష్టమైన విషయంకాదు. అది వర్ణించ నవసరంలేదు

అనుకొంటాను ప్రజానీకానికి నశవడానికి ఒకపంథా, ఒకదిక్కు లేకుండా ఉన్నదని చెప్పడానికి రెండు మూడు గంటలసేపే కాదు. 4 రోజులదాకా వర్ణన చేయగలను. లేకపోతే కవిత్వము అల్లగల కవులు ఉన్నారు. కాని దానిని పరిష్కరించడం ఎట్లాగు అనేది చూడాలి. నిర్మాణంలో ఆలస్యం జరుగుతున్నది. కాని, ఒక రోడ్డుయొక్క నిర్మాణంలో ఆలస్యం జరుగకపోతె దేనిలో జరుగుతుందో చెప్పండి, ఒక ప్రాజెక్టు విషయంలో ఆలస్యం జరగకపోతె దేనిలో జరుగుతుందో చెప్పండి, దానికోసం కావలసిన estimates తయారు కావాలి. అందులో విపరీతమైన ఆలస్యం జరుగుతున్నదంటె ఆ ఆలస్యాన్ని నేను సమర్థిస్తున్నానని అర్థం చేసుకోకూడదు. ఆలస్యం ఎక్కడైనా జరుగుతూఉంటె ఆ అధికారులను తప్పకుండా శిక్షించాలి. శిక్షించడమే కాదు, దానిని పట్టుకొని సాధించాలి. దానిలో లంచగొండితనం ఎక్కడైనాఉంటె, చూపించండి. అటువంటి అధికారులను శిక్షించడానికి నిర్దాక్షిణ్యంగా ఉండగలనని, నేను ఇక్కడ మంత్రిగా, ఈ శాసనసభలో చెప్పుతున్నాను.

అయితే జరిగినదానికి జరగబోయేదానికి విమర్శలుచేస్తుంటే ఉద్యోగస్థులకు కూడ ఉత్సాహం ఉండదు. నాకు తెలుసును. అనేకచోట్ల ఇంజనీర్లు చేసేపనులు, నాగార్జునసాగర్ పోయి చూచినా, రోడ్లు, వంతెనలు, నిర్మాణం చూచినా, చాల ప్రశంసనీయంగా ఉన్నవి. వారినందరినీ అభినందిస్తున్నాను. తప్పులు ఉన్నచోట్ల, తప్పులు చేసేవారిని వదిలివేయకుండ శిక్షించడానికి ప్రయత్నం చేయాలి. ఎక్కడైనా లోపాలు జరిగితే ఒక అధికారి చేసిన తప్పును అమాంతంగా ప్రభుత్వానికి కడతారు, దానికి సంబంధించిన మంత్రికి కడతారు. ఆ మంత్రి చెందిన పార్టీకి కడతారు, ఆ పార్టీ ప్రతిష్ఠకు గౌరవానికి భంగం కలుగుతుంది. అపఖ్యాతి కలుగుతుంది. ఆ అధికారి మాత్రం మళ్ళీ తిరిగి ఆ పక్షాన్నే నిందిస్తూంటాడు. ఆ విషయం ప్రజాసేవా రంగంలో తిరిగేవారికి తెలిసినదే. అందువల్ల అటువంటివి ఏమీ జరగకుండ ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

సంకిలి బ్రిడ్జి విషయం చాలమంది సభ్యులు చెప్పారు. ఈ విషయంలో ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పడమే కాకుండ మిత్రుడు నరసింహప్పారావుగారు 74వ రూలు క్రింద దీని విషయం గురించి ఒక స్టేటుమెంటు చేయమని అడిగారు. నేను వివరాలు చెప్పాను. ఈ బ్రిడ్జికి మొదట అంచనాలు వేసినప్పటికంటె ఎక్కువ వరదలు వచ్చిన విషయం, ఆ వాస్తవాన్ని గౌరవసభ్యులు గుర్తించాలి. అధిక వానలవల్ల దిగువన నిర్మాణం అగుచున్న నారాయణపురం ఆనకట్ట పనికి అంతరాయం కలిగింది. నేను చెప్పాను. నేను స్వయముగా వెళ్లి త్వరలోనే ఆ బ్రిడ్జిని చూస్తానని వాగ్దానము చేశాను. వారు చెప్పినదానికి, ఇంకా ఇతరులు

ఇక్కడ చెప్పినదానికి, డిపార్టుమెంటువారు చెప్పినదానికి, వైరుధ్యం స్పష్టంగా నాకు కనిపిస్తోంది. అందువల్ల నేను వెళ్ళి స్వయముగా చూస్తానని చెప్పాను. తప్పకుండ చూచి అవసరమైతే ఆ వివరాలు తమ సమక్షంలో సభకు తెలపడానికి సందేహించను.

మన రాష్ట్రంలోని జాతీయ రహదారులు యింకా అభివృద్ధిపరచాలని, రోడ్లను ఇంకా వెడల్పు చేయాలని గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. అందులో ఏ మాత్రం సందేహంలేదు. రోడ్లను వెడల్పు చేయవలసిన అవసరం ఉన్నది, సిమెంట్ చేయవలసిన అవసరం ఉన్నది, తారు చేయవలసిన అవసరం ఉన్నది, గ్రామాలన్నింటికి రోడ్లు కావలసిన అవసరం ఉన్నది. డబ్బునుబట్టి, అవకాశాన్ని బట్టి, అవసరాన్నిబట్టి, తప్పకుండ ఈ పనులు చేస్తున్నాము. విశ్వేశ్వరరావుగారు చెబుతూ అక్కడ సిమెంట్ రోడ్డు ఎందుకు వేశారు, బందరు బెజవాడ రోడ్డుకు ఎందుకు ప్రాధాన్యత యివ్వాలి అన్నారు.

**శ్రీ వి. విశ్వేశ్వరరావు :** దేనికైతే ఖర్చు పెడుతున్నారో దానికి ఖర్చు పెట్టకుండ ఇంకొక చోట వేస్తున్నారని చెప్పానుగాని ఆ రోడ్డుకుకూడ వేయమనే నా కోరిక.

**శ్రీ ఎ. సత్యనారాయణరాజు :** అదే బెజవాడ నుంచి బందరుకు పోయే రోడ్డు. పెద్ద రహదార్లలో ఒకటి. ఆంధ్రదేశానికి మధ్యలోఉన్న బెజవాడలాంటి మహా పట్టణానికి సంబంధించిన రహదారిపైన ఎందుకు సిమెంటు వేశారని కాదు, అటువంటిచోట ఎందుకు వెయలేదని అడగాలి అని నా అభిప్రాయము.

**శ్రీ వి. విశ్వేశ్వరరావు :** నా అభిప్రాయముకూడా అదే.

**మిస్టర్ స్పీకర్ :** ఎందువల్లనంటే ఆ రోడ్డుమీదనే షుగర్ ఫ్యాక్టరీ కూడ ఉన్నది. దానికి ఖర్చు పెట్టకపోతే అన్యాయము.

**శ్రీ ఎ. సత్యనారాయణరాజు :** అవును. దానితోబాటు వారు ఇంకా కొన్ని సూచనలు చేశారు. పరిశీలిస్తున్నాము. గుంటూరు నుండి పొన్నూరు రోడ్డు వంకరటింకరగా ఉన్నదని గోపాలకృష్ణయ్యగారు చెప్పినారు. ఈ రకం రోడ్లు రాష్ట్రములో అనేకం ఉన్నవి. ఇవి ఏనాడో చేసినరోడ్లు. అప్పటి కాలములో ఉన్న పుంతదారి ననుసరించి వేయబడిన రోడ్లు. అటువంటి రోడ్లను ప్రస్తుత రవాణాసౌకర్యములకు అనుకూలంగా మార్పులుచేయిడానికి 20 సంవత్సరముల అఖిలభారత పథకములు వేస్తున్నారు. ఒక వంకర తీయాలంటే ఎన్నో ఇబ్బందులున్నవి. వంకరతీసి సరిగా వేయుటకు ఆ ప్రక్క భూమిని ప్రభుత్వము ఎక్వైర్ చేయవలసి ఉంటుంది. అందుకు రూల్సు అడ్డము వస్తాయి, ఎన్నో బాధలు ఉన్న విషయము మనకందరకూ తెలుసు. అయితే రగాల్సు

మార్చకూడదా అంటారు. రూల్సు మార్చుటకు ఎంతకాలము పడుతుందోకూడ తమకు తెలుసు. తీసుకొన్న భూమికి కాంపెన్సేషన్ ఇవ్వాలి. ఈ ఇబ్బందుల వల్ల ఆ వంకర్లు అట్లాగే ఉంచాలని కాదు. దానికి టైము పడుతుంది. వీలయిన చోట వంకర్లు తీసి నేరుగా వేస్తున్నారు. కాలప్రవాహములో ఈ వంకర్లన్నీ తీసివేయబడతాయి. ఈ సూచన న్యాయమైనది, క్రమబద్ధమైనది.

ఏదో ఒక నియోజక వర్గములోగాని, ఒక ప్రాంతములోగాని రోడ్ల నిర్మాణము సాగించుట కాకుండ, అన్ని ప్రాంతాల అవసరాలను గుర్తించి ఆ పనులు చేయాలని గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. నా సహచరులు ఫైనాన్సు మినిస్టరుగారి నియోజకవర్గములో ప్రత్యేకంగా ఎక్కడనో రోడ్డు వేశారని అయితే దానికి అభ్యంతరము, ఆక్షేపణ లేదుగాని తమ నియోజక వర్గములోకూడ వేయాలని చెప్పారు. దానికి ఒకటే సమాధానము. ఈ ఊరి వరకు ఎలెక్ట్రిసిటీ వచ్చింది. ఈ ఊరివరకు రోడ్డు వచ్చింది, తరువాత రాలేదు అంటే నేను ఎలెక్ట్రిసిటీ డిమాండు సమయమందు చెప్పాను. ఒక అడుగు ముందుకు వేస్తాము, కుడికాలు వేస్తాము, ఎడమ కాలు వేస్తాము, తరువాత కుడికాలు వేస్తాము, ఎడమకాలు వేస్తాము; ఒకకాలు వేసినప్పుడు ఇదే ఎందుకు వేశావు, అది ఎందుకు వేయలేదు, అంటే రెండూకలిపి ఒకసారి వేయడము, అది ప్రగతికి కారణము కాదుకదా, పడిపోవడానికి కారణము అవుతుంది. ఒకకాలు తరువాత ఒకకాలు వేసుకుంటూ పోతే ప్రయాణము సాగుతుంది; అనే విషయాన్ని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు, ఆ నియోజక వర్గములో వేశారంటే ఆ ప్రక్క నియోజకవర్గములోకూడ తప్పకుండ వేస్తారు. ఏ పనికూడ ఏ ఒక్క నియోజకవర్గములోనో ఆగిపోదు. ప్రత్యేకముగా ఒక ప్రాంతానికే, పలుకుబడి కలిగినవారి ప్రాంతానికే రోడ్ వేస్తున్నారనేది వప్పు కోను. ఉదాహరణకు జిన్నూరు, నా స్వగ్రామము ఉన్నది. మూడు నాలుగేండ్ల క్రిందట మా ఇంట్లో శుభకార్యము జరిగి మిత్రులంతా వచ్చినప్పుడు మంత్రులు ఒకరిద్దరు పడిపోవడంకూడ జరిగింది. కాలుజారింది. 'మీ ఇంటికికూడ రోడ్డు లేదేమి' అని అడుగుతారు. నేనైనప్పటికి మరొకరైనప్పటికి ప్రత్యేక వ్యక్తుల ప్రాబల్యంపైన వేయబడవు. బ్రహ్మానందరెడ్డిగారి నియోజకవర్గములో వెనక బడిన ప్రాంతాలు ఉంటాయి, అవసరమై ఉంటుంది. అవసరాలనుబట్టి ఆ రోడ్డు వేసిఉంటారు. అదొక కాకతాళీయ న్యాయంగా జరిగి ఉంటుందేతప్ప ప్రత్యేక ముగా బ్రహ్మానందరెడ్డిగారి కోసము వేశారనేది నేను వప్పుకోను. గౌ. సభ్యులు ఆ దృష్టితో ఉండరని ఆశిస్తున్నాను.

సూపర్‌వైజర్సును అసిస్టెంట్ ఇంజనీర్సుగా ప్రమోట్ చేసేటప్పుడు పి. డబ్ల్యు. డి. లో మాదిరిగానే 1:3 నిష్పత్తి ఈ డిపార్టుమెంటులో అంగీక

రించుట లేదని, ఇంక్రిమెంట్స్ సరిగా మంజూరుచేయుటలేదని విమర్శ గోపాల కృష్ణయ్యగారు చేశారు. ఈ శాఖలో కూడ ప్రమోషన్సు విషయములో ఒక నిర్ణీతపద్ధతి ఉన్నది. ఏ డిపార్టుమెంటులో అయినా ఈ పద్ధతి ననుసరించి అభ్యర్థి యొక్క యోగ్యత అర్హతలను దృష్టిలో ఉంచుకొని ప్రమోషన్ చేస్తూ ఉంటారు. ఇంక్రిమెంట్స్ విషయంలో తాత్కాలిక సిబ్బందిగాక పర్మినెంటువా రందరికీ నిబంధనల ననుసరించి ఇంక్రిమెంట్స్ మంజూరు చేస్తున్నారు. ఇంకొక విషయం నాకు తెలుసు. తెలంగాణా ఆంధ్రకు సంబంధించి ఒక ఇబ్బంది ఉన్నది. తెలంగాణానుంచి వచ్చినవారికి ప్రొబేషన్ పీరియడ్ లెక్కించి ఇంక్రిమెంట్స్ మొదటినుంచి ఇస్తున్నారు. ఆంధ్రకు సంబంధించి అలా లేదు. ఈ విషయము ఇంజనీర్సు అసోసియేషన్‌వారు ఒక కాన్ఫరెన్స పెట్టి ఆ రూలు అందరికీ అప్లయి చేయవలెనని తీర్మానించేశారు. అభ్యర్థనలు చేశారు. నేను నాగార్జునసాగర్ వెళ్ళినప్పుడు ఇంజనీర్సు కాన్ఫరెన్సులో తీర్మానము చేశారు. మమకుకూడ అటువంటి రూల్సు ఉండాలని అన్నారు. 6, 7, 8 ఏండ్లనుంచి ఇంక్రిమెంట్సు లేకుండా ఉన్నారని ప్రొబేషన్ పీరియడ్‌కు తెలంగాణాకు ఉన్న రూల్సు అందరికి అప్లయి చేయవలెనని కోరినారు. అది న్యాయమైన కోరికగా కనబడుతోంది. చీఫ్ మినిష్టరు గారితో, నా సహచర మంత్రులతో చెప్పాను. త్వరలో, న్యాయమైన వారి కోరికను మన్నించడానికి నిర్ణయము తీసుకొంటారని, శాంక్షన్ చేస్తారని అనుకొంటున్నాను.

రోడ్ గాంగ్ కూలీలు మేస్త్రీలు విషయంలో పెన్షన్సుగాని, ప్రావిడెంట్ ఫండ్సుగాని ఏర్పాటు చేయలేదని విమర్శచేశారు. మేస్త్రీల విషయంలో పర్మనెంట్ సిబ్బందికి ప్రావిడెంట్ ఫండ్ ఏర్పాటుచేసి ఉన్నాము. గాంగ్ మజ్‌దూర్ లకు గ్రాట్యుయిటీ ఏర్పాట్లు చాలాకాలమునుండీ ఉంటూనే ఉన్నవి. దానినిగురించి గౌరవసభ్యులు ఇంకా ఏమైనా సలహాలు ఇవ్వదలచుకొంటే, నాకు ఇవ్వవచ్చును. నాకు వారు ప్రత్యేకంగా వ్రాయవచ్చును. వారు సూచనలు చేయవచ్చును. వాటిని పరిశీలించి తగువిధంగా చేయడానికి ప్రయత్నం చేస్తాను. బ్లాకులలో, పంచాయతీ సమితుల యాజమాన్యంక్రింద నిర్మాణము అయిన రోడ్స సక్రమంగా నిర్మింపబడటంలేదని, అవి చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నవని ఒక విమర్శ చేశారు. ప్రభుత్వము, దానియొక్క డిపార్ట్‌మెంట్స పనులు చేస్తూంటే, వాటిలో లోపాలు ఉన్నవి అని విమర్శించటం జరుగుతూ ఉన్నది. ఆ విమర్శలో కొంత న్యాయంకూడ ఉన్నదని నేను ఒప్పుకొంటున్నాను. ఈ రాజ్యసత్తాధికారం ఏదైతే ఉన్నదో,—అది కేంద్రీకరించిన సత్తాధికారం కాకుండా - వికేంద్రీకరణచేసి ప్రజానీకానికి ఇస్తే, ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు పరిపాలన చేస్తూంటే, ఆ రోడ్ల నిర్మాణముగాని, మర

ఏ ఇతర కార్యక్రమాలుగాని ప్రజానీకమే జరుపుకొంటూంటే, చాలా జాగ్రత్తగా, సక్రమంగా పనులు జరపబడతాయనే ఉద్దేశ్యంతో యీ వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని అంగీకరించటం జరిగింది. ప్రజల కళ్లముందు జరిగే కార్యక్రమం వారే (ప్రజలే) జాగ్రత్తగా చేసుకొంటారనే ఉద్దేశ్యంతో యీ వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని అంగీకరించటం జరిగింది. అందుచేతనే, జిల్లాపరిషత్‌లకు, పంచాయితీ సమితులకు ఎన్నికలు జరిపాము. ఆ ఎన్నికలు ద్వారా- పంచాయితీ సమితులు ఉనికిలోనికి వచ్చాయి. అదే విధంగా జిల్లా పరిషత్‌లు ఏర్పడ్డాయి. వారు జరుపుతున్న కార్యక్రమాలు సరిగా లేవంటే, వారు నిర్మిస్తున్న రోడ్స్ సరిగా లేవంటే, మనము ఎవరిని విమర్శించటానికి అవకాశము ఉన్నదో నాకు తెలియటం లేదు. అక్కడ ఉన్న ప్రజానీకంగాని, ప్రజాసేవకులు గాని ఆ అన్యాయం జరగకుండా చూడటానికి ఎక్కువ బాధ్యత వహించాలి. దానిపైన మన సూపర్‌విజన్ ఉండాలని అంటారా- తప్పకుండా మన సూపర్‌విజన్ కూడ ఉండవచ్చును. వికేంద్రీకరణ పద్ధతి ప్రవేశపెట్టామని చెప్పి, వారిని గాలికి వదలిపెట్టటానికికూడ వీలులేదు అనే దానిని నేను ఒప్పుకొంటున్నాను. చాలా జిల్లారోడ్లను ప్రభుత్వము స్వాధీనము చేసుకొన్నారుగాని, దాని కనుగుణ్యంగా మరమ్మతు ఖర్చులు మంజూరు చేయటంలేదనే మాట విమర్శలో వచ్చింది. దానిని గోపాలకృష్ణయ్యగారు చెప్పినారు. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం ఆధీనంలో ఉన్న రోడ్ల మరమ్మతులకు సాలుసరి ఖర్చు అంచనాల ప్రకారం ఆంధ్రప్రాంతానికి కోటి, 90 లక్షల రూపాయలు కావలసిఉండగా, 59-60 సంవత్సరంలో ఒకకోటి 28 లక్షలు ఇవ్వగలిగాము. 1960-61 సంవత్సరానికి ఒక కోటి, 63 లక్షలు కేటాయింపు చేశాము. ఇంకను ఎక్కువ కేటాయింపు చేయకపోవటానికి ధనాభావమే కారణమని; అవసరము గుర్తించక పోవటము కాదని మనవి చేస్తున్నాను. హైదరాబాదు-నాగార్జునసాగర్ రోడ్, నాగార్జునసాగర్-గుంటూరు రోడ్ల మీద సరైన పద్ధతులలో పనులు జరగటములేదనే ఆక్షేపణ ఒకమిత్రుడు చేసినారు. గౌరవసభ్యులు చేసిన సూచనలను నేను గుర్తించాను. అందుకు తగిన దర్యాప్తులుకూడ చేయిస్తాను. ఈ విమర్శ చేసిన వెంటనే నేను అధికారులతో మాట్లాడాను. కాబట్టి, దానికి కావలసిన చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను. "ప్రభుత్వ కార్యాలయముల కొరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ ఖాళీగా ఉన్నవి కాన, అక్కడే భవన నిర్మాణము జరిగితే బాగుంటుంది" అని కూడ వారు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల కొరకు భవనాలు కట్టవలసిన అవసరము ఉన్నది. భవనాలు ఏ స్థలములో కట్టవలెను అన్నది ఇంకా ప్రభుత్వము నిర్ణయించలేదు. గౌరవసభ్యులు చేసిన సూచనలను ప్రభుత్వము పరిశీలిస్తుంది. దానిలో ఏమాత్రము సందేహము లేదు. సనత్ నగర్‌లో ఉన్న నివాసగృహాల విషయంకూడ వారు చెప్పారు. ఆ గృహాలలో

వర్షం కురుస్తున్నదని చెప్పారు. ఇంత పక్కా బిల్డింగ్ అయినటువంటి మన శాసనసభా భవనంలోనే వర్షం కురుస్తున్నదని మన శాసనసభ్యులు చెబుతున్నారు. అటువంటప్పుడు ఆ సనత్‌నగర్ బిల్డింగ్స్‌లో వర్షం కురుస్తున్నదంటే నాకేమీ ఆశ్చర్యం లేదు. దానికిగల కారణం ఏమిటో, అందుకు బాధ్యులు ఎవరో పరిశీలన చేస్తానని గౌరవసభ్యులకు తమద్వారా మనవిచేస్తున్నాను. ప్రస్తుతము సనత్‌నగర్‌లో ఉన్న భవనాలు కొన్ని సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డువారి అధీనంలోను, కేంద్రప్రభుత్వమువారి అధీనంలోను ఉన్నవి. గౌరవసభ్యులు వర్షం కురుస్తున్నదని చెప్పిన భవనాలు కేంద్రప్రభుత్వమువారి అధీనములో ఉన్న భవనాలు అయి ఉండవచ్చును. పి. డబ్ల్యు. డి వారు వీటిని నిర్మించి ఉండకపోయినప్పటికీ ఆ విషయాలు కనుక్కోటానికి అభ్యంతరము లేదు. ఆ విషయం పరిశీలించవలసిందిగా సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డువారికి, కేంద్రప్రభుత్వమువారికి తెలియజేస్తాము. గౌరవసభ్యులు శాసనసభ్యుల వసతిగృహం మరమతుల విషయంకూడ చెప్పారు. కంట్రాక్టర్స్‌మీద అధికారుల అజ్మాయిషీ సరిగా జరగటం లేదనికూడ చెప్పారు. శాసనసభ్యుల వసతిగృహాలకు ఈ సంవత్సరం మరమతులు చేసినమాట వాస్తవమే. పనిలో లోపం ఉన్న ఎడల, అందుకు బాధ్యులైన కంట్రాక్టర్స్‌మీద చర్య తీసుకోటానికి అభ్యంతరం లేదు. దానిని గురించికూడ పరిశీలన చేస్తాము. "కర్నూలులో పూర్వపు శాసనసభ్యుల వసతి గృహము (ఇప్పుడు వైద్యకశాశాల విద్యార్థుల హాస్టలు) తొందరపాటుగా కట్టినందువల్ల బీటలు తీసింది" అని చెప్పారు. గౌరవసభ్యులు సూచించినట్లు భవనాలు పగుళ్ళు చూపినయెడల వాటిని వెంటనే మరమ్మతు చేయించటానికి చర్యలు తీసుకొంటాము. ఎక్కువ ఖర్చుతో పెద్ద భవనాలు నిర్మించినపుడు తొందరపడి పనిచేయటము మంచిదికాదని గౌరవసభ్యులు చెప్పిన మాటతో నేనుకూడ ఏకీభవిస్తున్నాను. కాని జవహర్లాల్ నెహ్రూగారు వస్తున్నారు గనుక, వారిచేత ప్రారంభోత్సవం చేయించుటకొరకు మాత్రమే ఆ భవనాన్ని త్వరత్వరగా పూర్తిచేశారనేది నేను అంగీకరించటం లేదు. వారు త్వరగా భవనం కట్టాలని ఉద్దేశ్యం పెట్టుకొని ఉంటారు. అప్పుడే జవహర్లాల్ నెహ్రూగారు రావటముకూడ తటస్థించి ఉంటుంది. కాబట్టి వారిచేత ప్రారంభోత్సవం చేయించుటకొరకు మాత్రమే త్వరగా పూర్తిచేశారని అనుకొనటం తప్పు. జవహర్లాలు నెహ్రూగారిలాంటి పెద్దమనుష్యులచేత శంఖుస్థాపనో, ప్రారంభోత్సవమో జరుపబడిన భవనము (తొందరపాటుగా కట్టినందువల్ల) తరువాత కూలిపోతే—అది జవహర్లాల్ నెహ్రూగారిలాంటి పెద్దమనుష్యులను మనము గౌరవించినట్లా? దేశాన్ని గౌరవించినట్లా? గౌరవసభ్యులను గౌరవించినట్లా?—కాబట్టి అట్లాంటి తొందరపాటు ఉద్దేశ్యంమాత్రం లేదు. గౌరవసభ్యులు చెప్పినట్లు ఆ భవనం బీటలుచూపి ఉంటే, దానిని గురించి తప్పక

పరిశీలన చేయిస్తాను, ప్రభుత్వము ఎక్కువ విలువగల భవనాలు కట్టుట మంచిది కాదని, స్థానికంగా ఉన్న మెటీరియల్‌తోనే భవనాలు కడితే మంచిదని గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. మంచి మెటీరియల్‌తో బాగా కట్టిన భవనాలే బీటలు తీసిపోయాయనే విమర్శ ఒకవైపున వస్తున్నది. ఇక స్థానికంగా ఏది దొరకితే దానితో భవనాలు కడితే— ఆ భవనాలు కడుతూండగానే నేల మీద పడతాయేమోనని భయంకూడ ఉన్నది. గోపాలకృష్ణయ్యగారి యొక్క జీవన సిద్ధాంతాన్ని అనుసరించి తాటాకు పాకలు వేసి, వాసాలతో ఇళ్ళు కడితే వాటికి ప్రతి సంవత్సరం మరమ్మతులు కొరకు హెచ్చుగా డబ్బు పెట్టుబడి పెట్ట వలసివస్తుంది. అందువల్లకూడ హెచ్చు ఖర్చు అవుతుంది. ఈ మోడరన్ టైమ్స్‌లో ఆ విధంగా ఆలోచించలేమేమో. అయినప్పటికి—సాధ్యమైనంత పొదుపు చేయాలి అనే వారి సిద్ధాంతంతో, వారి ఉద్దేశ్యంతో నేను ఏకీభవిస్తున్నాను.

శ్రీ ఎం. సత్యనారాయణరాజుగారు మాట్లాడుతూ కోటిపల్లి-గర్భం రోడ్డు పూర్తి కాలేదని చెప్పారు కోటిపల్లినుండి గర్భంకు మట్టిరోడ్డు వేయ డానికి మొత్తము, మొదటి పంచవర్ష ప్రణాళికలో పథకము మంజూరు అయినది ఇప్పుడు పని పూర్తికావస్తున్నది సభ్యులు కోరినట్లుగా యీ రోడ్డుకు కంకరవేయు పని, ఇప్పటి విధానం ప్రకారం సగభాగం ఖర్చు జిల్లా పరిషత్ గాని, అక్కడి ప్రజలుగాని భరిస్తేనే—ప్రారంభించడానికి సాధ్యం అవుతుందని మనవిచేస్తున్నాను. కాబట్టి గౌరవ సభ్యులు అందుకు పూనుకుంటే, ఆ కార్య క్రమం త్వరగా పూర్తి అవుతుంది. లేకపోతే నేను మొట్టమొదటనే సుదీర్ఘంగా మనవి చేసికొన్నట్లు చాలా కాలం పడుతుంది. కాబట్టి సగం కంట్రిబ్యూషన్ ఇచ్చేటట్లు చూడండి. సగం కంట్రిబ్యూషన్ ఇవ్వలేని పరిస్థితిలో అక్కడి ప్రజా నీకం ఉంటే, జిల్లా పరిషత్‌వారు కొంత, ప్రజానీకం కొంత, ప్రభుత్వం కొంత భరించినట్లయితే ఆ కార్యక్రమం పూర్తి అవుతుందని మనవిచేస్తున్నాను

"చంపావతీ నదిపై మిల్లిమర్ల వద్ద వంతెన నిర్మాణము జాప్యము అవు తున్నది" అని చెప్పినారు. ఇప్పుడు దిమ్మలు పూర్తి అయి, వంతెన ఉపరిభాగం మాత్రం చేయవలసి ఉన్నది. అందుకు ప్రప్రథమంగా తయారు చేయవలసిన బేరింగ్స్‌కు కావలసిన ఉక్కు సామగ్రి ఇంతవరకు లభ్యం కాలేదు. ఉక్కు కొరతవల్ల యీ పని అనుకొన్న కాలములో పూర్తిచేయలేక పోతున్నాము. టెండర్స్‌కూడ నిశ్చయము అయినవి. ఇక, పని పూర్తికాగలదని ఆశించ టానికి అవకాశములు ఉన్నవి. గత వర్షాకాలములో వచ్చిన హెచ్చు వరదల మూలముగా వంతెనను ఇంకా పొడిగించుటకు కూడా ఆలోచనలో ఉన్నది. ఆ విషయమై రైల్వేశాఖ ఇంజనీర్స్‌తో సంప్రతింపులు జరుగుతున్నవి. కందివలస వద్దనున్న వంతెన రిపేర్స్‌లో జాప్యము జరుగుతున్నదని సత్యనారాయణ

రాజుగారు చెప్పారు. ఈవంతెన జాతీయ రహదారిపై ఉండుటచేత గనికి తగిన అంచనాలు కేంద్రప్రభుత్వమువారి మంజూరు కావలసి ఉన్నది. పడిపోయిన భాగం ఇగా వేసవిలో పునర్నిర్మాణము గావించుటకై అన్ని ఏర్పాట్లు పూర్తి అయినవి. అ పని పూర్తి అయ్యేంతవరకు సామాన్య వరదను దాటగల్గేటట్లుగా ఇప్పుడు యీ డైవర్షన్‌రోడ్డు వేయబడుతోంది. గరివిడి పరిసర ప్రాంతములలో తగినంత దారి సౌకర్యములు లేనందున, గర్భంనుండి గరివిడివరకు ఒక రోడ్డు వేయించాలనే విషయం చెప్పారు. ప్రస్తుత ప్రణాళికలో యీ విషయాలు చేర్చబడి ఉండలేదు. ఈ ప్రణాళికలో కేటాయించిన డబ్బు ఇప్పటివరకు మంజూరు అయినట్టి పనులు కొనసాగించుటకు మాత్రమే సరిపోవును. అయి నప్పటికి, తగినంత సహాయము ధనరూపములో లభించిన ఎడల యీ పనులు ప్రారంభించడానికి అవకాశము కలుగవచ్చును. సత్యనారాయణరాజుగారు ఒక మాట చెప్పినారు; సంతోషము. అక్కడున్నటువంటి మైనింగ్ ఓనర్స్ 50 వేల రూపాయలు ఇస్తామని చెప్పారు. అవి వెంటనే ఇస్తారని ఆశిస్తున్నాను. అది సరస్వతి రూపంలో కాకుండా, లక్ష్మీరూపంలో దానిని బాంక్‌లో వేసే టట్లుగా చూడాలని సత్యనారాయణరాజుగారిని కోరుతున్నాను. వేన్నీళ్ళకు చన్నీళ్ళు తోడైనట్లు ఆ డబ్బుకూడ సమకూడితే, ఆ కార్యక్రమంకూడ సాగించ డానికి వీలవుతుంది. భవన నిర్మాణ పనులలో సరైన అజ్మాయిషి లేకుండా కంట్రాక్టర్స్‌కు పూర్తిగా బిల్లులు చెల్లించుచున్నారని, అట్లు కాకుండా నిపుణులచేత తనిఖీ చేయించి సంతృప్తికరంగా ఉన్నదని వారు అభిప్రాయం వెల్లడించిననాడె కంట్రాక్టర్స్‌కు పూర్తి డబ్బు ఇస్తే బాగుంటుంది అని వారు సూచన చేశారు. పూర్తి అయినటువంటి వర్క్‌కు కంట్రాక్టర్స్‌కు అప్పటి కప్పుడు డబ్బు ఇవ్వకపోతే, తిరిగి వారు పెట్టుబడి పెట్టటానికి ముందుగా కార్యక్రమాలు సాగించటానికి అవకాశము లేకుండా పోతుంది. ఒక డామ్ నిర్మాణం అయిన తర్వాత, అది సవ్యంగా ఉన్నది, దీనికి బీటలు రావు అనేది తెలుసుకొన్న తరువాత, కంట్రాక్టర్స్‌కు డబ్బు ఇవ్వాలి అంటే, ఏ కంట్రాక్టర్ ఆ చిక్కుల్లో చిక్కులకు రావటానికి అవకాశంలేదు.

మిత్రుడు ఎరుకనాయుడుగారు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో గ్రామ అభివృద్ధికి తగినంత ప్రయోజనం కల్పించుటలేదని, 20 సంవత్సరాల ప్రణా ళికను పది సంవత్సరాల ప్రణాళికగా మార్చమని కోరారు. దానికి నేను మొట్టమొదటనే మనవిచేశాను. గ్రామాలకు సంబంధించిన రోడ్స్‌కు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉన్నదని నేను మొదటనే మనవిచేశాను. ఎరుకనాయుడు గారు ఒక ముఖ్యమైనమాట చెప్పినారు. రైతాంగం పండించే ధాన్యంగాని, ఫలాలుగాని, ఇతర ఆహారసామగ్రి గాని మార్కెట్‌కు పోవలసిన అవసరము

ఉన్నది. వాటిని మార్కెట్‌కు తీసుకుపోవటానికి అవసరమైన రోడ్స్ నిర్మాణము త్వరత్వరగా సాగకపోతే వాటి ఉత్పత్తి తగ్గిపోతుంది. అందుచేత విలేజ్‌రోడ్స్ నిర్మాణానికి వెంటనే ప్రాధాన్యత ఇవ్వాలనే సిద్ధాంతములో ఎవరికి భేదాభిప్రాయం లేదు అని నేను మనవిచేస్తున్నాను.

20 సంవత్సరాల ప్రణాళికను అమలు జరుపుటకు కావలసిన ధనం సుమారు 500 కోట్లు ఈమొత్తమును 10 సంవత్సరాలలో ఖర్చు పెట్టవలయునునది గౌరవ సభ్యుల అభిప్రాయమైతే అది సాధ్యముయ్యేట్లుగా కనబడడం లేదు. మన రాష్ట్రమునకువున్న ఆర్థిక పరిస్థితులనుబట్టి, మూడవ ప్రణాళికలో రహదార్ల కొరకు 20 కోట్లు కేటాయించుటకు తాత్కాలికంగా నిశ్చయించాము. ప్లానింగ్ కమిషన్‌వారి ఆమోదం పొందేగాని వాటికి సరియైన పథకాలను రచించుట సాధ్యంకాదు.

సాలూరు - మొక్కర రోడ్డు 12 మైళ్ళు పొడవు వుండెను. తొమ్మిది మైళ్ళు మాత్రమే ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదనే విషయం చెప్పారు, అట్లా ఎందుకు చేయవలసి వచ్చిందని వారు ప్రశ్నించారు. ఇప్పుడు అమలులో నున్న ప్రభుత్వ విధానము ననుసరించి, పురపాలకసంఘ సరిహద్దులలోని రహదార్లను ఆ పురపాలక సంఘాలే చూసుకోనవలయుననే బాధ్యత వుంది గనుక ఆ పురపాలకసంఘ పరిమితములలో నున్న భాగాన్నిమాత్రం వదలిపెట్టి మిగతా రోడ్డును ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. ఇది ఒక్క వారి ప్రాంతానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు, మొత్తం రాష్ట్రానికి సంబంధించి జరుగుతున్న విషయాన్ని మనవిచేశాను. ప్రభుత్వ విధానాన్ని అనుసరించి జిల్లా బోర్డుల రోడ్లను ప్రభుత్వం స్వాధీన పరచుకుంటున్నారుగదా! మొదటి నాలుగు సంవత్సరాలలో ఎక్కువ మైళ్ళు తీసుకుని 1960-61 సంవత్సరానికి 74 మైళ్ళు మాత్రమే స్వాధీనం చేసుకోవడానికి కారణ మేమిటని అడిగారు శ్రీ ఎరుకు నాయుడుగారు. దీనిని విశ్వేశ్వరరావుగారు కూడా పునశ్చరణ చేశారు కనుక యిద్దరికి కలిపి సమాధానం వస్తుంది. ఈ ప్రణాళికలో మొత్తం 1050 మైళ్ళ మేరకు జిల్లాబోర్డు రోడ్లను ప్రభుత్వం స్వాధీనపరచుకొనడానికి పూర్వం నిశ్చయం జరిగింది. ఆ ప్రకారంగా యిప్పటివరకు 976 మైళ్ళు తీసుకొనడం జరిగింది. మిగతా 74 మైళ్ళు వచ్చే సంవత్సరం తీసుకుంటున్నాం. ఈవిధమైన సమాధానం వస్తుందని ముందే శ్రీ విశ్వేశ్వరరావుగారు చెప్పారు. అదే సమాధానం ముందుగా ఎక్కువమైళ్ళ రోడ్డు తీసుకొనడానికి కారణ మేమనగా ఆ రోడ్లను స్వాధీన పరచుకున్న తరువాత వాటిని అభివృద్ధి కార్యక్రమముగా యీ ప్రణాళికలోనే పూర్తిచేయుటకు అవకాశం వుంటుందని.

మిత్రులు శ్రీ సూర్యనారాయణగారు విశాఖపట్నం జిల్లాలో తగినన్ని రోడ్లు లేవని, రాష్ట్రం మొత్తంమీద పూర్తికాని కార్యక్రమాలు ఎన్నో వున్నవని వుదాహరణగా నెల్లిమర్ల వంతెన, గాదిపలస వంతెన విషయం చెప్పారు. వావిలాల గోపాలకృష్ణయ్యగారి రెండవ సూచనయొక్క సమాధానం ఒకటికి విశ్వేశ్వరరావుగారి రెండు, మూడు సూచనలకు సమాధానం దీనికి వర్తిస్తుంది గనుకనే వాటిని నేను ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు,

పోనాడనుండి ఉక్కు ఫ్యాక్టరీకి వెళ్ళే రోడ్డును గురించి భీమునిపట్నం తాలూకాలో బస్సురూట్ల నిమిత్తమై వెడల్పు చేయడం గురించి నెల్లిమర్ల నుండి బప్పాడా రోడ్డును గురించి, నెల్లిమర్లనుండి కొత్తరోడ్డు విషయం. ఇంక ఆనకట్ట రోడ్డును వెడల్పు చేయడం గురించి, గజపతినగరం రైల్వేస్టేషన్, లెవెల్ క్రాసింగ్. రైల్వే హాస్టలు పెట్టవలయునను విషయాలు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రైల్వేశాఖ వారితో యీ విషయం ఆలోచిస్తాం. దీనికి సంబంధించిన కరెస్పాండెన్సు వారితో చేయడానికి వూనుకుంటాము.

స్వతంత్ర పక్షానికి చెందిన నాగినేని వెంకయ్యగారు రాష్ట్రంలో తగినంత గ్రామదారుల సౌకర్యం - మార్గ సౌకర్యాలు - లేవని, గ్రామ పంచాయతీలు ధనరూపంలో లేవని, అందువల్ల అన్నిరోడ్ల నిర్మాణం ప్రభుత్వమే తీసుకొని పూర్తిచేయవలయునని చెప్పారు. మొట్టమొదటనే దీనినిగురించి నేను మనవిచేశాను. దానిని పునశ్చరణ చేయనక్కరలేదు.

(2) రహదార్లశాఖ యింకా ఎక్కువగా జిల్లాబోర్డుల రహదార్లు స్వాధీనం చేసుకోవాలి అన్నారు. మూడవ ప్రణాళికా కాలములో యీవిషయం పరిశీలింపజేస్తాం. ఎందుకంటె, 20 కోట్ల రూపాయలవరకు ఖర్చుపెట్టాలనే అంచనా యీ ప్రభుత్వానికి వున్నదిగనుక, ప్రస్తుత విధానాన్ని అనుసరించి ముందుగా మిగిలిపోయిన అన్ని ముఖ్య జిల్లారహదార్లను, కొంతవరకు యితర జిల్లారహదార్లను మూడవ ప్రణాళికాకాలములో ప్రభుత్వం స్వాధీన పరచుకో గలరని ఆశిస్తున్నాను.

ఆంధ్రకు ప్రత్యేక రైల్వేమండలి కావాలని, యిప్పుడున్న 5 వేల మైళ్ళను 3 వేల మైళ్ళకు తగ్గించుకోవలసిందిగాను, కొత్తగా ఒంగోలు, హైదరాబాదు, కొత్తగూడెం, విశాఖపట్నంలమధ్య రైల్వేమార్గం వేయ వలయునని వారు చెప్పారు. ఈరెండు, మూడు మార్గములు మూడవ ప్రణాళికలో చేర్చుటకు కేంద్రముపై వత్తిడి చేస్తూనే వున్నాము. ఇదివరకు యీ ప్రభుత్వంనుండి కొంత కృషి జరిగింది. నేను వచ్చినతరువాత యింకొక D.O. letter కేంద్రప్రభుత్వానికి వ్రాశాము

యం. సుబ్బరాజుగారు, తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట నియోజక వర్గంనుండి వచ్చినవారు. రహదార్ల శాఖలో పనులు మందంగా జరుగుతున్నవని విషయములు వుదాహరణతో చెప్పారు. ఆలమూరు, వశిష్ట వంతెనలు ఆలమూరు వంతెన విషయంలో—అధ్యక్షా, యీ విషయం విశ్వేశ్వర రావుగారు కూడా ప్రస్తావించినట్లు నాకు జ్ఞాపకం—approve చేయబడిన పని ప్రారంభించింది 1-8-56వ తేదీన, గత మూడేళ్ళలోను పని చాలా చురుగ్గా సాగినది సుమారు 80 లక్షల రూపాయలు ఖర్చు అయినది. దీనికి కావలసిన సాధారణ వుక్కు మన దేశంలోనే ఉత్పత్తి అయినా, యీ పని నిమిత్తం అది చాలా కష్టముతో అది లభ్యము అవుతున్నది. ఎంతో ప్రయత్నం చేయవలసి వస్తున్నది. ఇప్పుడు మిగిలిపోయిన వంతెనయొక్క పూరిభాగం నిర్మించుటకు గాను ముఖ్యంగా కావలసిన ప్రత్యేకమైనట్టియు, అతి శక్తివంతమైనట్టియు వుక్కు-తీగలు మన దేశమున తయారగుటలేదు విదేశాలనుండి తెప్పించవలసిన అవసరముంది. ఇప్పటి పరిస్థితులలో విదేశ మారక యిబ్బందులు ఎంత అధికంగా వుంటున్నవో తమకు తెలియనివి కాదు. అందువల్ల పని ప్రారంభం అయినప్పుడే వాటి లభ్యమునకు ప్రయత్నం చేసినప్పటికి యింతవరకు లభ్యం కానిమాట వాస్తవం కేంద్ర ప్రభుత్వ సలహా యింజనీరు కూడా ఎక్కువగా ప్రయత్నం చేస్తున్నారు. దానిలో ఎట్టి సందేహము లేదు త్వరలో అది లభించగలదని తెలియవచ్చింది. ఈ ప్రత్యేక వుక్కుతీగ కొరతవల్లనే యీ పనులలో కొంత యిబ్బంది, కాలవిలంబనం జరిగినమాట వాస్తవం ఈ విషయంలో సభ్యులకే గాక నాకు ఎంతో విచారముగా నున్నది. కాని దీనికో నివశత్వం ఏమి చేయ గలిగిందేమీ లేదు. వెంటనే నేను కేంద్ర ప్రభుత్వమును త్వరగా చర్యతీసుకొని ఉక్కు వచ్చేటట్లు చేయవలసిందని వ్రాయడం జరిగింది. ఇది లభ్యమైతే, రెండు సంవత్సరాలలోపుగా మిగతా పని పూర్తి కాగలదని భావిస్తున్నాను. 'లభ్యం అయితే' అనే మాట లభ్యం కాకుండానే చేయుదునని చెప్పలేను కాని లభ్యం కావడానికి కావలసిన యావత్తు ప్రయత్నం చేస్తున్నామని హామీ యివ్వగలను. గౌరవసభ్యులు సూచించునట్లుగా యీ పని 1949 వ సంవత్సరములో ప్రారంభించబడలేదు కొంత ఆలస్యమైనది. 1949 వ సంవత్సరం అని వారు అనుకుంటున్నారు గనుక యింత ఆలస్యం అయినట్లుగా భావిస్తున్నారు. అంతేగాని యిందులో కొంత ఆలస్యమే జరిగిందిగాని, వారు అనుకున్నంత ఆలస్యం జరగలేదని వారికి మనవి జేస్తున్నాను.

వశిష్ట, ఈ వంతెన విషయంలో టెండర్లకు కేంద్ర ప్రభుత్వంవారి ఆమోదం పొందవలసి వుంది. అందుచేత అసలు వంతెన పని విషయంలో కొంత ఆలస్యం జరుగుతున్నా, కాలం వృధా కాకుండా దాని నిర్మాణానికి కావలసిన

యితర వస్తుసామగ్రి ఏర్పాటు చేసుకోనడం, సిబ్బంది వసతులు ఏర్పాటు చేసుకోనడం, మొదలైన **preliminary work** సాగుతూనే వున్నది. బహుశా యింక కొద్ది కాలంలోనే అసలు వంతెనపనికూడా ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నాం.

**కాకినాడ వద్ద ఉప్పుటేరు వంతెన :** ఈ వంతెనపని ఎక్కువ రద్దీగా నున్న పట్టణభాగములో నుండుటచేత రవాణా, రాకపోకలకు, పట్టణ మంచినీటి సరఫరా గొట్టాలు వేయడానికిగాను మరొక వంతెన కూడా నిర్మాణమైనది. ఇప్పుడు కొత్తగా కట్టవలసిన వంతెన ప్రాంతములో వుప్పుకాల్వకు యిరువైపుల వున్న స్థలాల్ని ప్రభుత్వం స్వాధీనపరచుకొనడానికి కొన్ని యిబ్బందులు పడవలసి వచ్చింది. దీని కారణంగా కూడా కొంత ఆలస్యం జరిగింది.

సోదరి, శ్రీమతి సీతాకుమారిగారు తెలంగాణా ప్రాంతములో ఎక్కువ రహదారీ సౌకర్యాలు కావాలని, బాన్సువాడ-నిజాంసాగర్ రోడ్డు త్వరగా బాగుచేయవలయునని, పంచదార ఫ్యాక్టరీల ప్రాంతములోని కొన్ని రోడ్లకు ఎప్పుడో చేర్చబడిన మొదటి కుప్పలు యింకను వుపయోగించలేదని కొంత విమర్శ చేశారు. వీటి విషయంలో పరిశీలన జరుగుతున్నది. త్వరలోనే తగు బాధ్యతలు తీసుకొనబడతాయని మనవిజేస్తున్నాను. వారు వుపన్యసించిన వెంటనే ఆ విషయాలు యింజనీర్లకు చెప్పడం జరిగింది. వాటిపై త్వరగానే చర్యలు తీసుకుంటాము.

శ్రీ సి. పి. తిమ్మారెడ్డిగారు రాష్ట్రానికి యితోధికంగా రహదారి, రవాణా సౌకర్యాలు కావాలని, ప్రణాళికలు రచించడమేకాదు, వాటిని అమలు జరిగేటట్లు చూడడం ముఖ్యమని, రుద్రవరం నుండి కోయిలకుంట్ల రోడ్డును బాగుచేయవలెనని, మహాదేవపురం రోడ్డు విషయంలో సరియైన చర్య తీసుకోవాలని, అహోబిలం, ఆలగడ్డ రోడ్డు పని సరిగా జరగడంలేదని కొన్ని సూచనలు చేశారు.

వారు మొదట చెప్పిన రహదారి, రవాణా సౌకర్యాలు వృద్ధిచెందవలయుననే సిద్ధాంతములో మరొక అభిప్రాయం లేదు. అదే సిద్ధాంతంతో పని చేస్తున్నాం. వారు చేసిన మొదటి సూచన ఆలోచనలో వున్నది. రుద్రవరం, కోయిలకుంట్ల రోడ్డు అభివృద్ధి విషయమై మూడవ ప్రణాళికలో వీలు వుంటుందేమో ఆలోచిస్తాము.

అహోబిలం—ఆళ్ళగడ్డ రోడ్డు విషయంలో పని చురుకుగా సాగడానికి క్రొత్తగా ఒక సబ్-డివిజన్ కూడా శాంక్షను చేయడం జరిగింది. సిబ్బందిని కూడా త్వరలోనే నియమిస్తునాము. ఇప్పుడు భవననిర్మాణములో పనిచేస్తున్న

సంబంధించి సాంకేతిక విషయాలలో ఎక్కువ నిపుణత్వం చూపడానికి శిక్షణ శాలల స్థాపించాలనికూడా చెప్పినారు. ఇప్పటికే యీ విషయంలో శిక్షణ పొందుటూ ఉన్నారు అని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ప్రత్యేక శాల అవసరము ఉండదనే భావిస్తున్నాను, ధనాభావం వల్లం. శ్రీ గంజి నాగేశ్వరరావుగారు (తూర్పు గోదావరి) మాటలాడుతూ క్రొత్తరోడ్ల నిర్మాణము జరిగేటప్పుడు ముఖ్యమైన గ్రామాలను కలపాలని ఉదహరణగా ఖమ్మం-ఎల్లందు రోడ్డు విషయము చెప్పినారు. ఈ విషయాలు దృష్టిలో ఉంచుకునే క్రొత్తరోడ్ల నిర్మాణం జరుగుచున్నది. ఖమ్మం-ఎల్లందు రోడ్డు విషయంలో కూడా ముఖ్యగ్రామాలు అన్నిటికి సాధ్యమైనంత దగ్గరలోనే దారికి వెలుపలగా వేయడము జరుగుతూ ఉన్నది. అంటే ఆరు ఫర్లాంగుల దూరంలో వెళ్ళుతుందని చెప్పవచ్చును. బోడసకుర్రు వంతెన వెడల్పు చేయాలని చెప్పినారు. లంకల గన్నవరం వంతెన నిర్మాణం ప్రారంభించాలని చెప్పినారు. కేసనపల్లి-అంతర్వేది పాలెం రోడ్డు నిర్మాణం కావించాలని చెప్పినారు. పాలకొల్లు-దొడ్డిపట్ల రోడ్డు, లొల్ల-బొబ్బర్లంక రోడ్డు వెడల్పుచేయాలని, ఈ విషయాలు నా దృష్టిలోకి తెచ్చినారు. గౌరవసభ్యులు వచ్చిన ప్రాంతాలనుంచే నేనుకూడ వచ్చినవాడను. ఈ కష్టాలు నాకుకూడ స్వయముగా తెలుసును; స్వయముగా అనుభవించిన వాడనుకూడా. అయితే శ్రీ గంజి నాగేశ్వరరావుగారు మెట్టప్రాంతాలలో, బాగా వెనుకపడిన ప్రాంతాలలో రోడ్లసౌకర్యము చేయాలని తమ ఉపన్యాసం మొదటి భాగంలో చెప్పినారు. మరి, ఏ ప్రాంతాల విషయము చెప్పినారో, దొడ్డిపట్ల విషయం చెప్పినారో, నరసాపురం విషయం చెప్పినారో, అంతర్వేది పాలెం విషయం చెప్పినారో, బోడసకుర్రు ప్రాంతం విషయం చెప్పినారో అవి వెనుకబడిన ప్రాంతాలని చెప్పినారో ఏమో తెలియదు.

**శ్రీ జి. నాగేశ్వరరావు (రాజోల్):** భద్రాచలంవంటి ప్రాంతాలు ఉదాహరణ చెప్పాను, వెనుకబడిన ప్రాంతాలంటే...

**శ్రీ ఎ. సత్యనారాయణరాజు:** అదే చెబుతున్నాను. ఆ ప్రాంతాలలో చేయాలని దానికిప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఒక వైపున చెబుతూ అంతర్వేదిపాలెం, నరసాపురం, దొడ్డిపట్ల, పాలకొల్లు-నాకుకూడా సంతోషమే అనుకొండి, ప్రత్యేకంగా ఆ ప్రాంతం నుంచి వచ్చినవాడను, అవి కావాలని నేను కోరుకుంటాను, కాని రెండింటిలో ఏదిముందుచేయాలనే విషయంవచ్చినప్పుడు ప్రత్యేక ప్రాధాన్యత వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాలి. దొడ్డిపట్ల ప్రాంతాలలోకూడ చేయాలి. అంటే రెండూ చేయడము కష్టమైన విషయము. సోదరి అమ్మన్నరాజాగారు చెప్పినారు "ఎందుకంటే అన్నివిషయాలలో వెనుకబడిన ప్రాంతము అనే మాటకి ఈ ప్రాంతాలలో **floating roads** గా ఉన్నాయి ఇవి. రెండువైపుల

నీరు ఉంటుంది. అన్నిచోట్లకంటె బాగా పండిస్తున్నారు. తోటలున్నాయి. నిమ్మతోటలున్నాయి. చెఱకుతోటలున్నాయి. ధాన్యంఉంది. అక్కడనుంచి బయటికి రావాలికదా మార్కెట్టుకి, అందుచేత యీ ప్రాంతములో రోడ్లను వెనుకబడిన ప్రాంతంముందున్న ప్రాంతం అనుకోబోకండి" అని వారు సలహా చెప్పినారు. ఆ సలహాలో కూడా కొంతవిలువ ఉంది దానిలో ఏ మాత్రము సందేహములేదు. ఎందుకంటే, అక్కడ సమస్య ఎక్కువగా రోడ్ల సమస్య. అక్కడ రైతాంగము బాగా పండిస్తున్నారు. పండిస్తున్న ధాన్యము బయటికి తీసుకువెళ్ళాలి. ఆ ప్రాంతంలో విపరీతముగా అరటితోటలున్నాయి. నరసాపురము, రామచంద్రపురం, రాజోలు తాలూకాలలో అరటిపళ్లు బాగా పండిన తరువాత మార్కెట్టుకు వెళ్ళడానికి ఆలస్యం అయితే అరటిపండంతా పాడయి పోతుంది. మామిడిపండ్లు అన్నీ పాడై పోతాయి. అటువంటిచోట్ల రోడ్ల ప్రాధాన్యత లేదని చెప్పడానికి వీలులేదు. దానికి వెనుకబడిన ప్రాంతం, ముందున్న ప్రాంతం అని చెప్పడానికి వీలులేదు. పండించిన ఆహారంఉన్నదికనుకదానికి తగిన సౌకర్యం వెంటనే చేయాలి. రెండవవైపున శ్రీమతి అమ్మన్నరాజాగారు చేసిన సూచనను నేను అంగీకరించలేను. అది ఆచరణ సాధ్యంకాదు. ఆ ప్రాంతాలలో కరువు రోడ్లనిపెట్టి అక్కడే రాళ్ళు కొట్టించి పనులు చేయించకపోతే అవసరం ఉన్నచోట తరలించరాదా అన్నారు. వారిని తరలించడము అంత తేలికైన విషయంకాదు. ఒకచోట పుట్టినవారు అక్కడనే చనిపోవాలనుకునే తత్వము మనదేశంలో ఉంది. నరసాపురం ప్రక్కనే సముద్రం ఉంది. నాలుగేళ్ళ కొక సారి ఉప్పెన వస్తుందని మనకందరకును తెలుసును. ఉప్పెనవచ్చి సముద్రము పది అడుగులు పొంగుతుంది. పదిమైళ్ళలోపున ఉన్న ఊర్లు, గుడిశలు సర్వనాశనము అయిపోతవి. "ఎందుకు అక్కడ వేసుకుంటారు, వేరేచోటికి పొండయ్యా అంటే కొట్టుకుపోగా బ్రతికి మిగిలినవాళ్ళు అక్కడనే గుడిశలు వేసుకుంటారు. కాని ఇంకొక చోటికిపోరు. అటువంటప్పుడు జిల్లాలుమారి పనిచేయవలెనంటే అది వారి స్థానానికి సంబంధించిన విషయము. వారి పెద్దలు పుట్టారు, వారి తాతలు, ముత్తాతలు అక్కడ పుట్టారు అక్కడే ఉండాలనే మనస్తత్వము ఉంటుంది. వారిని ఇక్కడకు తీసుకురావడము సాధ్యముకాని విషయము. క్షామము వచ్చినపుడు అక్కడ రాళ్ళు ఉన్నాయి, మనుష్యులున్నారు, శక్తి ఉంది, కాబట్టి రోడ్డుయొక్క నిర్మాణము సాగనీయాలి. వారికి భృతి కల్పించవచ్చుననే ఉద్దేశముతో చేస్తున్నారు. దానినికూడా తీసివేయటానికి వీలులేదు. శ్రీ నాగేశ్వరరావుగారు ఇంకో విషయం చెప్పారు. కాంట్రాక్టు పద్ధతిని మానిపించి డిపార్టుమెంటు ద్వారా పనిచేస్తే బాగుంటుంది. పనులు బాగా జరుగుతాయని వారు చెప్పినారు. అది పైకి చాల మంచిసలహాగా కనిపిస్తున్నది. పైకిమాత్రమే కాదు. నాకు కూడా అనిపించింది. భక్రా నంగల్

ప్రాజెక్టు దగ్గరకు వెళ్ళినప్పుడు అక్కడ కాంట్రాక్టు లేక డిపార్టుమెంటు ద్వారా 80% దాకా చేస్తున్నారు, పని జయప్రదముగా సాగుతున్నది అనే విషయం చెప్పారు అట్లాగే కంట్రాక్టు పద్ధతి పూర్తిగా నిర్మించేస్తే నేను విచారించేవాళ్ళలో ఒకడను కాను. డిపార్టుమెంటు ద్వారా శక్తిని ఉపయోగించి ప్రైవేటు వ్యక్తుల కాలంగాని, పెట్టుబడిగాని అక్కరలేకుండా మనమే (ప్రభుత్వమే) దానికి పూనుకుని ఆ కార్యక్రమం సాగించడానికి ధన సంపద, శక్తి మన డిపార్టుమెంటుకి కావలసినంత ఉంటే నాకు ఏమీ అభ్యంతరం లేదు. సిద్ధాంతరీత్యా ఒప్పుకొంటున్నాను. ఆచరణలో ఎంతవరకు సాధ్యమో ఆలోచించవలసి ఉన్నది. ఎవరో ఇంజనీరు సంగతి వారు చెప్పారు. చాలా బాగా పనిచేసినాడు అమలాపురంలో అద్భుతమైన విధముగా పదులవేల ప్రజానీకం ప్రశంసలను పొందుతున్నాడని చెప్పారు. కనీసం ఒక ఆఫీసరైనా శ్రీ గం' నాగేశ్వరరావుగారి ప్రశంసలకు పాత్రులైనందుకు నేను సంతోషిస్తున్నాను. అలాంటి ఆఫీసర్లను నేనుకూడా ప్రశంసిస్తున్నాను. వారు ప్రశంసిస్తున్నారు కనుక నేను విమర్శించవలసిన అవసరంలేదు. పదులవేల ప్రజానీకం ప్రశంసల నందుకున్న అలాంటి ఆఫీసరును, ఆదర్శంగా పెట్టుకొని ఇతర ఆఫీసర్లు పని చేయాలని ఆ ఆఫీసర్లకు మీద్వారా నేను appeal చేస్తున్నాను. ఏ విధముగా కార్యక్రమాలు చేసినారో ఏ విధముగా కష్టాలు లేకుండా చేసుకుంటున్నారో పరిశీలన చేయవలసినదని అతనిని పెద్దఆఫీసర్ల దృష్టిలోకి తేవడానికి ఎట్టి అభ్యంతరంలేదు. అయితే ఒకమాట మట్టుకు వారు అన్నారు. అలాగ బాగా పని చేస్తున్న ఆఫీసరును అమాంతం ట్రాన్స్‌ఫరు చేస్తారనుకుంటున్నాను అన్నారు. అనుకుంటున్నవాటికి అన్నిటికీ నేను సమాధానం చెప్పలేను. వారు మంచిపని చేస్తున్నారు గనుక అక్కడనుంచి ట్రాన్స్‌ఫరు చేస్తున్నారనే insinuation సరియైనదికాదు. అది మంచిపని చేస్తున్నారు కనక దూరం నెట్టేయాలని ప్రభుత్వం అనుకుంటోందని భావించరాదు. ఒకవేళ అలాంటిది జరుగుతున్నదంటే నా దృష్టికి తేవచ్చును. బహుశా ఇంకొకటి కారణం కావచ్చు నా దృష్టికి రాలేదు ఇంత బాగా ఆ ప్రాంతంలో మంచిపని చేశారు, ఇంకో ప్రాంతంలో కూడా మంచిపని చేస్తే మంచిది. ఆ మంచి అన్నిచోట్లకు spread కావాలని చేస్తున్నారేమోతెలియదు. అదికూడా ఆలోచించవలసిన విషయమే. సోదరి అమ్మన్నరాజాగారు మాటలాడుతూ మనరాష్ట్రంలో రోడ్ల విషయంలో చాల మందకొడితనంగా ఉన్నదని చెప్పినారు. ఇదివరకు చెప్పిన సమాధానాలు వారికికూడా చెందుతాయి. కాబట్టి నేను పునశ్చరణ చేసి సభయొక్క కాలాన్ని వృధాపుచ్చదలచుకోలేదు. కేంద్ర ప్రభుత్వము గ్రాంటులను పూర్తిగా వినియోగించుకొనకుండా ఉండుట, ఆలమూరు వంతెన నిర్మాణంలో జాప్యం విషయం కూడా వారు చెప్పారు. ఇదివరలో చెప్పినట్లు ఈ

వంతెనపనిలో అన్నిటికీ ఉక్కు ముఖ్యభాగంగా, అవసరంగా ఉన్న వస్తువు. అది అక్కడ లేనినాడు పనులు మరుకుగా సాగడం లేదని శ్రీ సుబ్బరాజుగారి విమర్శకు చెప్పిన సమాధానం దీనికి వర్తిస్తుంది. అయినప్పటికీ ఉక్కు రావడములో జరుగుతున్న జాప్యానికి కారణాలు ఏమిటో పరిశీలించడానికి నాకు అభ్యంతరం లేదు. వెంటనే దానిగురించి నేను త్వరలోనే ఢిల్లీ ఏదైనా సందర్భంలో వెళ్ళగలిగితే జాప్యం ఎందుకు జరుగుతుందో నని చీఫ్-ఇంజనీరు ఇతర ఇంజనీర్లతో సంప్రదించి దాంట్లో అడ్డంకులు ఉండి చేయగలిగింది ఏమైనా ఉంటే, ఆలస్యం ముందుకు సాగకుండా ఉండడానికి ప్రయత్నము చేస్తాము. రాజమల్లు (ఆదిలాబాదు) వెనుకబడిక ప్రదేశాలలో రోడ్లు సౌకర్యములు ఉన్నచోట్ల వేస్తున్నారని రోడ్లవంతెన పడిపోయినా ఇంకా మరమ్మత్తులు చేయడం లేదని చెప్పారు. ఇప్పుడు తయారవుతున్న 20 సంవత్సరాల ప్రణాళికలో వీటివిషయం సరియైన ఆలోచనచేసి రోడ్లుపనులు తయారు చేస్తున్నాము. వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది గాని, అది ఏమీ తోసివేడము లేదు. వీటివిషయంలో అంచనాలు తయారులో ఉన్నాయి. త్వరలో మరమ్మత్తు చేయడానికి పూనుకుంటాము. ఊటుకూరు - ఆసిఫాబాదు రోడ్ల నిర్మాణంలో జాప్యం గురించి చెప్పారు. లోగడ చేయుచున్న కంట్రాక్టరు ప్రభుత్వానికి సకాలంలో పూర్తిచేయ గలనని హామీ ఇచ్చి పనికూడా ప్రారంభించినట్లుగా తెలుస్తున్నది. శ్రీ కడప కోటిరెడ్డిగారు మాటలాడుతూ, గండిపేట రోడ్లు చాల అధ్వాన్నంగా ఉందని చెప్పినారు. జిల్లాబోర్డు అధీనంలో ఉండుట చేత బాగుచేయించుటకు అయ్యే ఖర్చు వారుకూడా కొంత భరించవలసి ఉంది. ప్రస్తుతం జిల్లాపరిషత్తువారి అంగీకారం నిరీక్షించుచున్నారు. అట్లు వీలుకాని పక్షములో మూడవ ప్రణాళికలో చేర్చడానికి ప్రయత్నము చేస్తారని మనవి చేస్తున్నాను.

కడప - బాలవల్లి రోడ్లులో చెయ్యేరు వంతెన కట్టడము గురించి మాట్లాడినారు. ఆ నిర్మాణము విషయము కేంద్ర రోడ్లు నిధినుంచి జరిపే పనుల జాబితాలో చేర్చబడి వున్నది. అంచనాలు తయారు చేయుటకూడ పూర్తి అయినది. త్వరలో పని ప్రారంభము కాగలదు. దీనికయ్యే ఖర్చు సుమారు 7 లక్షల రూపాయలదాకా వుంటుంది. గ్రామాలకు సరియైన రహదారులు లేవని చెప్పారు. నేను ఇంతకుముందు చెప్పిన సమాధానమే వీరికి అనువర్తిస్తుంది. నేను ఇంతకుముందు చెప్పినట్లు 20 సంవత్సరముల ప్రణాళికలో వేయవలసి వస్తుంది. విశ్వేశ్వరరావుగారు మాట్లాడుతూ రాష్ట్రబడ్జెటులో రహదారులకు సరియైన ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. ఉన్నంతలో అన్ని కార్యక్రమాలు జరుపుకోవలసి యున్నది. క్రమేపీ అన్ని ఏర్పాట్లు

చేసుకొనుటకు ప్రయత్నాలు జరుగుతున్నవి. విశ్వేశ్వరరావుగారు Electricity మీద మాట్లాడుచు దానికి ప్రాధాన్యత ఇవ్వలేదని అప్పుడు చెప్పారు. రోడ్ల విషయము వచ్చినపుడు రోడ్ల విషయములో ప్రాధాన్యత ఇవ్వలేదని చెపుతున్నారు. ఇరిగేషన్ విషయము వచ్చినపుడు దానిం ప్రాధాన్యత ఇవ్వలేదని చెపుతారు. దేనికి ఎంత ప్రాధాన్యత అంటే చెప్పగలనుగాని దేనిక దానికే ప్రాధాన్యత అంటే ఎట్లా ?

శ్రీ జి. ఎలమందారెడ్డి (కనిగిరి) : ప్రాముఖ్యత లేకుండా వున్నవి కొన్ని చెప్పండి.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : Electricity విషయము వచ్చినపుడు దానికి ప్రాధాన్యత ఇవ్వలేదని చెపుతున్నారు. రోడ్ల విషయము వచ్చినపుడు దానికి ప్రాధాన్యత ఇవ్వలేదని చెపుతున్నారు. రేపు ఇరిగేషన్ విషయం వచ్చినపుడు దానిమీద చెప్పబోతున్నారు. దేనికదే చూసుకుంటే లాభములేదు. మొత్తము రాష్ట్రముయొక్క బడ్జెటును, అంచనాలను, రాష్ట్రముయొక్క అభివృద్ధిని, రాష్ట్ర అవసరాలను వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము చేస్తున్నదని మనవి చేస్తున్నాను. సభ్యులు చేసిన నిర్మాణాత్మక సూచనలను పరిశీలించి, అమలుచేయడానికి ప్రయత్నము చేస్తాము. వారు చేసిన నిర్మాణాత్మక సలహాలకు నా కృతజ్ఞత తెలియచేస్తున్నాను. నేను పెట్టిన ఈ డిమాండును ఆమోదిస్తారని, దానికి సంబంధించిన cut motions ను ఉపసంహరించుకొంటారని తమద్వారా వారిని కోరుతున్నాను. సెలవు.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 7,54,71,800 for Civil Works by Rs. 100

(కరీంనగరంనుండి లక్సెట్టిపేట రోడ్డుపైనున్న ఎల్కటూరు వాగుపై వంతెన కట్టటములో జాప్యం చేస్తున్నందుకుగాను చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 7,54,71,800 for Civil Works by Rs. 100

(కరీంనగరము సివిల్ హాస్పిటల్ భవనాలను విస్తృతపరచుటకు స్కీములో చేర్చినప్పటికి ఇంతవరకు పూనుకోనందులకుగాను.)

To reduce the allotment of Rs. 7,54,71,800 for Civil Works by Rs. 100

(కరీంనగరమునుండి హైదరాబాదుకు వచ్చే రోడ్డుపై మోయుదుమ్మద వాగుపై శాశ్వత వంతెన కట్టటంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నందులకు.)

To reduce the allotment of Rs. 7,54,71,800 for Civil Works by Rs. 100

(కరీంనగరం జిల్లాలోని ఎల్కతుర్తినుండి సిద్దిపేటవరకు పక్కా రోడ్లు నిర్మించుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా యింతవరకు పని ప్రారంభము చేయనందులకు.)

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 7,54,71,800 under Demand No. XXVII—Civil Works."

The motion was adopted.

*Mr. Speaker :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 5,44,03,200 under Demand No. XLIV—Capital Outlay on Civil Works."

The motion was adopted.

## *DEMAND No. XXV—Other Miscellaneous Departments - Rs. 1,22,50,900.*

*The Minister for Agriculture (Sri N. Ramachandra Reddy)* : Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I beg to move that the Government be granted a sum not exceeding Rs 1,22,50,900 under Demand No. XXV—Other Miscellaneous Departments.

*Mr. Speaker :* Motion moved.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : అధ్యక్షా, దీనిపైన కొంత confusion వున్నట్లుందండి. ఇవాళ మసూమబేగంగారు Women Welfare రాదను కొన్నారు. Miscellaneous లో ఏ ఎ demands వస్తాయో ఒకసారి చదివేస్తే బాగుంటుందేమో !

*Mr. Speaker :* Demand No. XXV consists of (a) Labour, (b) Factories, (c) Inspector of Steam Boilers, (d) Examinations, (e) Statistics, (f) Administration of Indian Partnership Act of 1932, (g) Preservation and Translation of Ancient Manuscripts, (h) Fire Services, (j) Miscellaneous, (k) Welfare of Scheduled Tribes,

Castes and other Backward Classes, (l) Charges in England, Lumpsum provision for the increased pay and allowances on account of Revision of pay and allowances.

There is a separate Demand again, viz., Demand No. XXVI—Welfare of Scheduled Tribes, Castes, etc, In Demand No. XXV under (k) Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes, there is a provision of Rs. 3,15,97,200. This Demand No. XXV is for other miscellaneous departments, moved by the Hon. Minister for Agriculture. Demand No. XXVI is to be moved by the Hon. Minister in charge of Social Welfare and the amount again is Rs. 3,15,97,200. There is some irregularity I think. This irregularity must be rectified by the Department.

*The Minister for Education (Sri S. B. P. Pattabhi Rama Rao):* Is the amount Rs. 3 crores or Rs. 3 lakhs and odd, Sir?

మిస్టర్ స్పీకర్: మూడు కోట్ల రూపాయలు కేవలము Women Welfare కే కాదు. ఇందులో చెంచులు మొదలైనవా రందరు రావలసినదే. దానిని కాదనము. ఈ దఫాకు కొంచెము confusion వచ్చింది, సర్దుకొందాము.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): దీనిలో, అంటే 3 కోట్ల 50 లక్షలకు సంబంధించిన పద్దులలో హరిజన్స్, బాక్‌వర్డ్ క్లాసెస్ షెడ్యూల్ కాస్ట్‌లకు సంబంధించిన పద్దులు వున్నాయి. ఇవన్నీ మిసలేనియస్ డిపార్టుమెంటు క్రింద వచ్చాయంటే అది డిపార్టుమెంటు యొక్క తప్పుకాదు. అది మంత్రిగారి తప్పు. వున్న డిపార్టుమెంటుల ప్రకారం మంత్రులు పోర్టుఫోలియోలు పంచుకోలేదు. ఒక డిపార్టుమెంటులోని ఒక సబ్జెక్టు, ఇంకో డిపార్టుమెంటులోని ఇంకో సబ్జెక్టు ఇలా ఒకొక్క డిపార్టుమెంటులోని ఒకొక్క భాగాన్ని తీసుకొని ఒక మంత్రికి ఇస్తే ఎలా? దానికొరకే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కొన్ని రూల్స్ పెట్టింది, ఈ డిమాండులు ఈ డిపార్టుమెంటుల క్రింద వుండాలని. వాటిని చూచుకోకుండా చేస్తే ఇలాగే వుంటుంది.

*Mr. Speaker*: What is the inconvenience that the Finance Department has? They are going according to old routine. Now, it has got to be added here.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: ప్రతిపక్ష నాయకులు చెప్పేదానికి జరుగుతున్న దానికి తేడావున్నది. వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు సోషల్

వెల్ ఫేర్ డిపార్టుమెంటులో కలిసేవుంది. The Minister in charge of Social welfare is also in charge of Women Welfare.

మిస్టర్ స్పీకర్ : అదికాదు వారు చెప్పేంది, ఈ డబ్బు మిసిలేనియస్ లో పెట్టి దానిని ఇందులో పెడితే సరిపోదా అని.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : వుమెన్ ను తీసుకువెళ్ళి మిసిలేనియస్ క్రింద పెట్టటం బాగాలేదు. వుమెన్ వెల్ ఫేర్ ను సోషల్ వెల్ ఫేర్ లో వేయటం న్యాయం.

శ్రీ పి. సుందరయ్య : మంత్రిగారికి ఎదో ఒక సమాధానము చెప్పటం అలవాటు అనుకోండి. మిసిలేనియస్ లో స్కీమ్సు అండర్ సెకండ్ ఫైవ్ ఇయర్ ప్లాన్ అని కొన్ని దానిలో ఇచ్చారు. ఇవిగాక Survey of Wakfs and property under Wakfs Act of 1954 అనేది వుంది. ఇది ఏ డిపార్టు మెంటు క్రింద పెడతారు? అలాగే రిలిజియస్ ఎన్ డో మెంట్స్ వుంది. There is a Minister for Religious Endoments. కాని దానిని ఎన్ డో మెంట్స్ డిపార్టుమెంటు క్రిందకు తీసుకురాకుండా మిసిలేనియస్ లోనికి ఎందుకు తీసుకువచ్చారు? అలాగే Andhra Pradesh Life Insurance Department వుంది. వర్క్సుకు సంబంధించినంతవరకు అది అక్కడే వస్తుందనుకోండి. తరువాత Children Protection Establishment యిది మినిస్ట్రీ ఆఫ్ లేబర్ కు సంబంధించినదా? అలాగే Homes for Beggars, Food Administration. Wwhat has Food Administration to do with Labour? Agriculture Department has to take it up. Why should it be put in miscellaneous things?

అందుచేత మెయిన్ ఎకౌంట్స్ లో రానటువంటివాటిని, అప్పుడప్పుడు కొత్తగావచ్చే చిన్నవాటిని మిసిలేనియస్ లో చేర్చవలసింది. లేబర్ అనే దానిని వేరు చేయకపోయేటప్పటికి ఈ చిక్కులు వస్తున్నాయి. లక్షలకు లక్షలు ఖర్చు పెడుతున్న వాటి నన్నింటిని మిసిలేనియస్ క్రింద పెట్టేటప్పటికి ఈ చిక్కులన్నీ రావటం జరిగింది. ఇటువంటివి ప్రతిదానిలోనూ చూపగలను. అందుకే మంత్రి గారు డిమాండు మూవ్ చేస్తూ పేజీ నాలుగులో ఏడుగురు మంత్రులకు సంబంధించినవి ఒకటిగా వేయబడివున్నాయి కనుక ఏడుగురు మంత్రులు దీనిలో భాగంగా ఉండాలని ఒక నోటు ఇచ్చారు. ఆ విధంగా ఏడుగురు మంత్రులు మాట్లాడాలంటే 20 రోజులేకాక ఇంకో 40 రోజులు అదనంగా తీసుకొని ముందు వోట్ ఆఫ్ ఎకౌంట్స్ ను పాస్ చేసి తరువాత పార్లమెంటులో మాదిరిగా రెండు మూడు నెలలు కూర్చుని డిస్కస్ చేస్తే బాగుంటుంది, వుమెన్ డిపార్టు

మెంటు గురించి మాట్లాడితే ఆ మంత్రిగారుకూడ సమాధానము ఇవ్వవలసి వస్తుంది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఇంటర్వెన్ అయికూడా మాట్లాడవచ్చు.

శ్రీ పి. సుందరయ్య : అప్పుడు ఎన్డోమెంట్సు మంత్రిగారు వచ్చి దీనిలో నాకూ సంబంధంవుంది కాబట్టి నేనూ ఇంటర్వీన్ అవుతానంటే మనకు ఎన్నిరోజులు కావలసివస్తాయో ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అయితే నేనే సమాధానం చెబుతాను.

*Mr. Speaker :* No, no. Not necessary.

తక్కినవి మిసలేనియస్ క్రిందవున్నా లేబర్ను స్పెషల్గా ప్రస్తే చేయవచ్చు, That will be all right, but womens' welfare—వుమెన్ వెల్ఫేర్కు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వుంది. దానికి మంత్రిగారు ఉన్నారు. backward class communities and tribes అనేదివుమెన్ వెల్ఫేర్ క్రిందకు వచ్చింది కనుక ఆమే సమాధానం చెప్పాలి. కాని ఎగ్రికల్చరల్ మంత్రిగారు సమాధానం చెప్పటం సరికాదు. వుమెన్ వెల్ఫేర్తోపాటు దీనినికూడ డిస్కషన్కు ఎలౌ చేస్తాను. కనుక I shall allow the hon. Minister for Social Welfare to reply on Women Welfare.

శ్రీ పి. సుందరయ్య : ఎట్లాగైనా మాట్లాడవచ్చు. కాని ఆరు నెలలు తరువాత మంత్రుల పోర్టిఫోలియోలు మారితే అప్పుడు ఈ డిమాండు ఎక్కడకు పోవలసివస్తుంది. ఉదాహరణకు చెబుతాను. ఎడ్యుకేషన్కు, ట్రాన్స్పోర్టుకు ఏమిసంబంధమో నాకు తెలియదు. రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్పొరేషనుకు 5, 6 కోట్లుఖర్చు పెడుతున్నా బడ్జెటులో దానికి సంబంధించి ఒక పద్దుకూడా లేదు. కాని ఆ కార్పొరేషన్లో వర్కర్స్ వున్నారుకనుక మేము మాట్లాడతాము.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు . పోర్ట్ఫోలియోలకు దీనికి సంబంధం ఏమిటి అధ్యక్షా ?

మిస్టర్ స్పీకర్ : మళ్ళా ఆ రిమార్క్ తీసుకురాకండి. అసలు దీనిలో లేబర్ ఎక్కడవుంది ?

శ్రీ పి. సుందరయ్య : పేజీ 440 లో 'డిమాండు 25' లో Other Miscellaneous Departments : (a) Labour—

*Mr. Speaker :* Let us remove Womens' Welfare from this. For discussion, Women Welfare will be here and the Hon. Minister will also reply.

ఇది ఇద్దరుమినిష్టర్లకు సంబంధించింది. డిమాండు మొత్తంగా మూవ్ చేసినా రిప్లయి —

I shall allow the Hon. Minister for Social Welfare to reply about Women Welfare also. That is all.

I was sorry about Mr. Venkataswami. So, I shall give him preference to-day. He is here, I suppose.

ఇవాళ మీకు మాట్లాడటానికి అవకాశం ఇస్తాను.

I can't be unjust to the majority though I shall be a little more liberal to the minority.

అదీ పాలసి, ఇప్పుడు 66 మంది అపొజిషన్ వారున్నారు. 4 వేకెన్సీలు వున్నాయి. I can at the most give one-third to the whole opposition. అంతకంటే ఎక్కువ కావాలంటె సాధ్యంకాదు. అపొజిషన్‌లో 37 మంది కమ్యూనిస్టులు వున్నారు. 18 మంది స్వతంత్రులు వున్నారు. 11 మంది ఇండిపెండెంట్స్ వున్నారు. వీరిలో కమ్యూనిస్టులకు కాస్త వైటేజ్ ఇస్తాను, That is because they are the organised party and really voice forth the opposition. ప్రిన్సిపల్స్, సిద్ధాంతాలపై చెబుతారు కనుక వారికి కొంత వైటేజ్ ఇస్తాకాని వెంకటేశ్వర్లుగారు కోరినట్లు గంటల కొలది టైమ్ ఇవ్వలేను.

I shall give weightage to the Opposition and in that a little weightage to the Communist Party because they are organised with certain ideals, certain principles etc. That is all I have to recognise as the Speaker.

దానినిబట్టి నేను వ్యవహరిస్తాను. Please leave it to me.

### *DEMAND No. XXV—Other Miscellaneous Departments - Rs. 1,22,50,900.*

*Sri Pillalamarri Venkateswarlu:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,22,50,900 for Other Miscellaneous Departments by Rs. 100

(To discuss the failure of the Government to start industrial safety museum despite provision being made during the previous budgets.)

*Mr. Speaker:* Motion moved.

*Sri S. Vemayya :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,22,50,900 for Other Miscellaneous Departments by Rs. 100

(రాష్ట్రములోని మైకా గనులలోని కార్మికులు సిలికాసిస్ జబ్బుచేత, చాలమంది ప్రతి వారము ఒకరో, యిద్దరో చనిపోవుచున్నందున, యీ వ్యాధి సోకిన కార్మికులను పరీక్షచేసి జబ్బును నిర్ణయించుటకుగాను, ఒక మెడికల్ బోర్డును ఏర్పాటు చేయమని ఎన్ని విజ్ఞప్తులు యిచ్చుకొన్నను గవర్నమెంటు యీ విషయములో జాప్యము చేయుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 1,22,50,900 for Other Miscellaneous Departments by Rs. 100

(కార్మిక వివాదములలోను, సమ్మె సమయములలోను పోలీసు జోక్యం లేకుండ ప్రభుత్వము చేయక, పోలీసుబలముతో కార్మికుల న్యాయమైన పోరాటమును అణచివేయు విధానము మానుకొనమని కోరుటకుగాను.)

*Mr. Speaker :* Motions moved.

*Sri B. Dharmabhiksham :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,22,50,900 for Other Miscellaneous Departments by Rs. 100

1. లేబర్ డిపార్టుమెంటు కార్మికుల హక్కుల సంరక్షక సంస్థగ కాకుండా యజమానులకు మరియు కార్మికులకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపు సంస్థగ దిగజారిన పరిస్థితుల చర్చించుటకుగాను.)

2. కార్మికులకు వర్క్‌మెన్స్ కాంపెన్‌సేషన్ ఆక్టుప్రకారం చెందాల్సిన కాంపెన్సేషన్ గురించి సక్రమమైన చర్యలు తీసుకోకపోవటము గురించి, నాగార్జున సాగర్ ప్రాజెక్టు, మూసి ప్రాజెక్టు, హైవేను ఎంప్లాయీస్ కాంపెన్‌సేషన్ సమస్య పరిష్కారం కాకుండా వున్న పరిస్థితుల చర్చించుటకై.)

*Mr. Speaker :* Motion moved.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): మొట్టమొదట ఈ డిమాండుకు **Miscellaneous** అని పేరు పెట్టారు కాని, దీనిని తీసివేయవలెనని కోరుతున్నాను. ఎందుకంటే **Miscellaneous** అనే పేరు పెట్టడమువల్ల దీని యొక్క ప్రాముఖ్యత పోతున్నదనే అనుమానము కలుగుతున్నది. అందువల్ల **Miscellaneous** అని పేరు పెట్టకుండా **Labour and Industries** అని పేర్లు పెట్టినట్లు, దీనికి ప్రత్యేకంగా **Labour Demand** అని పేరు పెట్టడము మంచిది. కనీసము వచ్చే సెషన్‌నుంచి అయినా దీనిని **Miscellaneous**

Demand అనే పేరు మార్చివేసి Labour Demand అని ప్రత్యేకంగా తీసుకురావాలని మంత్రివర్గాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ డిమాండునుగురించి మంత్రిగారు ఇచ్చిన ఉపన్యాసము అంతయు అతిత్వరలో జరిగిపోయింది. వారు ఇచ్చిన ఉపన్యాసము కార్మికులయొక్క జీవిత పరిస్థితులకు సంబంధించి చెప్పలేదు. ఆ సంగతి ఎత్తుకోకుండా, ఏదో ఒక administrative Report రూపములో labour గురించి వ్రాసుకుని వచ్చి మనముందు పెట్టారు. కార్మికులయొక్క జీవితాలను గురించి లోతుకుపోకుండా, వారి జీవితము ఎంత పెరిగింది, వారికి సంబంధించిన తగాదాలు, కార్మికులకు ఎన్ని అనుకూలముగ పరిష్కారము అయినవి, ఇలాంటి విషయములు ఏవి చెప్పకుండా general గా ఒక రిపోర్టు తయారు చేసుకునివచ్చి చదివారు. దీనికి Miscellaneous అని construe చేయడమువల్లనే దీనికి ప్రాముఖ్యత తగ్గిపోయిందని అంటున్నాను. అందువల్ల దీనికి ప్రత్యేకంగా Labour Demand అని పేరుతో తీసుకునిరావాలని అంటున్నాను. ఈ రిపోర్టులో చూసే Department వారు ఏ విధముగ inspect చేశారు, కార్మికులు ఎట్లా పనిచేస్తున్నారు, అనే విషయాలను వివరిస్తూ ఒక Technical angle లో దీనిని తయారుచేయించి తెచ్చారు. ఈ డిమాండునుగురించి నేను కొన్ని ప్రధానమైన విషయాలను మంత్రిగారి దృష్టికి తేదలచుకున్నాను. ముందు ఈ కార్మికులయొక్క ప్రస్తుత పరిస్థితి ఏవిధముగ ఉన్నదిన్నీ ఆలోచించవలసిన అవసరము ఉన్నది, దరిదాపు ఒకలక్ష ఎనభై వేల దాకా కార్మికుల సంఖ్య ఉంటున్నది. ఏరుకాకుండా ఇంకను గనులలో పనిచేవారు కొన్నివేలసంఖ్యలో ఉన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభించి నప్పటినుంచి ఈనాటివరకు చూస్తే కార్మికుల పరిస్థితులు ఏమైన మారినవా, వారి జీవితప్రమాణము పెరిగిందా అనేది review చేసి చూడవలసి యున్నది వారి జీతాలు ఏ విధముగను పెరగలేదని చెప్పడము లేదు. కాని కొంతవరకు పెంచారనుకోండి— ధరల పెరుగుదలతో వారి జీతాలు పెంపుపోల్చి చూడవలసి యున్నది. కొద్దో గొప్పో జీతాలు పెరిగినను ఈనాడు పెరిగిపోయిన విపరీత ధరలతో వారు తట్టుకోలేకుండా ఉన్నారు. ఇప్పుడు ఇస్తున్న జీతాలతో కూడ వారు జీవితములను గడపలేక పోతున్నారు. ఈ కారణము చేతనే వారు సమ్మెలలోనికి దిగడము జరుగుతున్నది. ఇప్పుడు ప్రధానముగ ఆలోచించవలసింది ఏమిటంటే కార్మికుల వేతనములు ఏవిధముగ నున్నవి ? వాటిని బాగుచేయటానికి ప్రభుత్వము తీసుకున్న చర్యలు ఏమిటి ? ఈ విషయములను గురించి పరిశీలించవలసి వస్తుందని అనుకుంటాను. ఫ్యాక్టరీలలో పనిచేసేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నమాట నిజమేనని ఒప్పుకోవాలి. ఈనాడు మన రాష్ట్రములో 4,576 ఫ్యాక్టరీలు ఉన్నవి. ఇది మంత్రిగారు ఇచ్చిన statement ను బట్టే ఋజువు అవుతున్నది. ఇందులో ఒకసారి

Inspection చేయనీయండి. రెండుసార్లు inspections చేయనీయండి, మూడు సార్లు inspections చేయనీయండి, లేకపోతే అసలే inspection చేయలేదను కోండి, మొత్తముమీద ఈ 4576 ఫ్యాక్టరీలను inspect చేసినట్లుగా చూపిస్తున్నారు. దీనివల్ల ఏదీకూడ సక్రమంగా inspect చేయడమే లేదన్నమాట. గత సంవత్సరము రిపోర్టుకాని, ఈ సంవత్సరము రిపోర్టు కాని, చూస్తే తెలుస్తుంది. గతబడ్జటు సమావేశములో ఈ డిపార్టుమెంటును గురించి మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చాము. విజయవాడ, గుంటూరు, నెల్లూరు circles లో ఉన్నట్లు full time Inspectors ను ఇతర చోట్లలోకూడ ఎందువల్ల fill up చేయ లేదు ? దీనికి మంత్రిగారి సమాధానము ఏమిటి ? తిరువాత accidents పూర్వములాగు లేదు. ఇప్పుడు తగ్గిందని అన్నారు. ఇది నిజముకాదు. Accidents ఇంకా ఎక్కువగనే జరుగుతున్నవి. 1958-59 వ సంవత్సరములో నాల్గువేలకు పైగా accidents జరిగినవి. Accidents వల్ల suffer అయిన కార్మికులకు ఇచ్చే సదుపాయములు చాలా తక్కువగనే యున్నవి.

*(Mr. Deputy Speaker in the Chair).*

Accidents జరిగినప్పుడు, వారితోబాటు పనిచేసే స్త్రీలకు maternity benefits, allowances చాల తక్కువగ ఉన్నవి. ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాక్టరీలలో పనిచేసేవారు కాకుండా, గనులలోను, Rice Mills వగైరాలలోను, పుగాకు బ్యారన్సు, curing ఫ్యాక్టరీలోను, స్త్రీలే ఎక్కువగ పనిచేస్తూఉంటారు. ప్రసూతి సౌకర్యాలు యిచ్చేది ఎంతమందికి అంటే 1049 మందికి మాత్రమే ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఇంత తక్కువమందికే ఎందువల్ల ఇచ్చారు ? సంవత్సరములో 240 రోజులు continuous గా పనిచేస్తే, వారికి maternity benefit ఇచ్చేటట్లు Act లోనే provision ఉన్నది. శాసనముద్వారా వారు factories లో పని చేస్తున్నప్పుడు వారు meternity benefits పొందలేకపోతున్నారు. అందువల్ల ఈ చట్టమును సవరించ వలసియున్నది. కార్మికులలో ఆందోళన కూడ బయలుదేరింది. ఒక సంవత్సరమో, రెండు సంవత్సరములో continuous గా పని చేస్తే, వారికి maternity benefit automatic గా రావాలని అడుగుతున్నారు. కాని ఈ విషయమును గురించి మంత్రివర్గం ఆలోచించినట్లు లేదు. నేను కార్మికుల స్త్రీల విషయములో మాట్లాడుతున్నాను. ఈరోజులలో స్త్రీలకు ప్రధానపాత్ర కలుగజేస్తున్నారు. అందువల్ల కార్మికుల స్త్రీల విషయములో వారికి కావలసిన benefits ఇవ్వటానికి సభలో కూర్చున్న స్త్రీ సభ్యురాండ్రు కూడ కార్మిక స్త్రీలను గురించి మాట్లాడవలసిందిగా కూడ కోరుతున్నాను.

తరువాత industrial housing facilities అని చెప్పుతున్నారు, ఇళ్లు అంటే వాన కురిస్తే, లోపల కారినాసరే, ఎండ ఆ ఇళ్ళలోకి రాకుండా ఉండే టటువంటి ఇళ్లైనా అయిఉండాలి. కాని ఇప్పుడు ఇచ్చిన ఈ industrial housing facilities చూచినట్లయితే చాలా హాస్యాస్పదంగా కనిపిస్తుంది. I. L. T. D. కంపెనీవారు అరపర్తిలో industrial housing facilities ఏర్పాటు చేశామన్నారు. అక్కడ 600 మంది పనిచేస్తూ ఉంటె, అందులో కావలాకాచేవాళ్ళిద్దరికి మాత్రం ఇళ్ళ సౌకర్యం కలుగజేసి industrial housing facilities ఏర్పాటు చేశామని చెప్పడం జరుగుతుంది. అదేవిధంగా చీరాలలో కూడా, అక్కడ 800 మంది పని చేస్తూన్నప్పటికీ, కావలాఉండే వాళ్ళకు ఒకరిద్దరికి మాత్రం ఈ housing facilities provide చేయడం జరిగింది. తరువాత హేమలతా టెక్స్టైల్స్ చూచుకొంటె మరీ దారుణంగా ఉన్నది. అక్కడ 128 గదులు కట్టాము, industrial housing facilities ఏర్పాటు చేశామని చెప్పుతున్నారు, కాని అక్కడ వారు చేసింది ఏమిటి, తాటాకుల గుడిసెలు వేశారు. తాటాకుల గుడిసెలు వేసి industrial housing facilities చేశామని చెప్పుకొంటున్నారు. ఆ గుడిసెలలో ఏవిధమైన సౌకర్యాలు లేవు. అదేవిధంగా National Tobacco Company చూచుకొన్నప్పటికీ కూడా. అక్కడ ఆఫీసర్లకుమాత్రం వసతి ఉన్నదిగాని, మిగతావారికి లేదు. Industrial Housing facilities సన్నరచారు అనేటటువంటి వాటన్నిటిలో కూడా ఇటువంటి పరిస్థితి ఉన్నదని స్పష్టంగా బోధపడుతున్నది. అందువల్ల వెంటనే ఈ విధానాన్ని మార్పు చేయడానికి ప్రయత్నం చేయాలి. ఇంకొక విషయం కూడా ఉన్నది. బెజవాడలో కొంతమంది labourers కు industrial housing provide చేశారు. కాని labourers అంతా ఒకమూల ఉంటె ఈ houses తీసుకుపోయి చివర ఒకవైపు కొండఅవతల కట్టారు. కార్మికులన వాటిలో ఉండమంటె, ఉండడానికి వారు సిద్ధంగా లేరు. ఎందువల్లనంటే వాటికి చెల్లించేటటువంటి అద్దెతోపాటు, బస్సుచార్జీలు కూడా పెట్టుకోవాలి. అక్కడ bus route కూడా లేదు. అక్కడనుంచి పనికి రావాలంటె, ప్రతి రోజు late గా రావడంతప్ప మరేమి జరగదు. ఆవిధముగా కార్మికులకు ఏమీ ఉపయోగంలేని స్థలం చూచి కట్టించేపద్ధతికి స్వస్తి చెప్పాలి. కార్మికులు వాటిలో ఉంటారు అనేటటువంటి ఆశమాత్రం నాకులేదు. పోనీ రోడ్డుకు ఇటువైపు కాకుండా, అటు బందరువైపు plan చేసి కట్టుకుందామంటె, ఆ ఆలోచనకూడ లేకుండా ఇది ఈ మూల కట్టారు. దానికి పూర్తిగా opposite direction లో industrial colony కట్టారు. ఆ రకంగా planless గా ప్రభుత్వము యోచనలు చేస్తూ ఉంటుంది అనేది స్పష్టంగా బోధపడుతున్నది. కార్మికుల జీతాల విషయం నేను మొదట్లోనే చెప్పాను. వారి జీతాల పరిస్థితి చాలా

అధ్వాన్నంగా ఉన్నది. ప్రతి పరిశ్రమలోను, మా దగ్గర ఉన్న లెక్కలప్రకారం వారి జీతాలు చాల తక్కువగా ఉన్నాయి. వాళ్ళకు ఇచ్చేటటువంటి నెలసరి జీతాలతో ఏ మానవుడు కూడా జీవించలేడనే విషయం ఎవరూ కాదనలేరు. ఈ విధంగా మేము చెప్పడమేకాదు, అటు ప్రభుత్వపక్షంవారు కూడా చెప్పుచున్నారు. అల్లూరి సత్యనారాయణరాజుగారి ఉపన్యాసము నిజంగా ఉత్సాహాన్ని కలిగించేటటువంటి ఉపన్యాసమే. దానిలో ఎవరికి ఏవిధమైనటువంటి అనుమానమూ లేదు. త్యాగాలు చేయమన్నారు. త్యాగాలు ఒక్క **labourers** మాత్రమేనా చేయవలసింది? ఆ త్యాగము కోటీశ్వరులకు, పెట్టుబడిదార్లకు అక్కరలేదా? 1956 సంవత్సరంతో పోల్చి చూచినట్లైతే, వారికి 2 రెట్లు, 3 రెట్లు అదనంగా లాభాలు వచ్చాయి. దాంట్లో కొంత **percentage** అయినా త్యాగము చేయమని అడగడానికి ప్రభుత్వానికి అవకాశము లేదా? అటువంటి భూస్వాములను, పెట్టుబడిదార్లను, లాభాలు గడించినవారిని త్యాగాలు చేయమని ఎందుకు అడగరు? ఈ వేదికపైన మాకే ఈ ఉపన్యాసాలు ఎందుకు ఇస్తారో నాకేమీ బోధపడడం లేదు. ఈ ఉపన్యాసాలన్నీ తీసుకొని పోయి కోటీశ్వరులవద్ద, లక్షాధికారులవద్ద మిల్లులన్నిటిని **manage** చేసి లాభాలను సంపాదించినటువంటి వారివద్ద కార్మికులను పీల్చి పిప్పిచేసేటటువంటి వారివద్ద ఇవ్వండని చెప్పుతున్నాను. వారినుండి శాసనంద్వారానైనా సరే, నిర్బంధంగా రాబట్టడానికి ప్రయత్నించండని కోరుతున్నాను. అటువంటి శాసనాలు చేయడానికి పూనుకోవలెనని మాత్రము తెలియజేస్తున్నాను. ఇక పరిశ్రమలలో ఇచ్చే జీతాలు విషయం చూచినట్లయితే,

| | | | |
|---|---|---|---|
| **Rice Mills** లో | నెలసరి జీతము | 51-6 | రూపాయలు |
| పంచదార మిల్లులలో | ,, | 62-8 | ,, |
| నూనె మిల్లులలో | ,, | 41-3 | ,, |
| బీడీ ఫ్యాక్టరీలలో | ,, | 43-0 | ,, |
| సిగరెట్సు ఫ్యాక్టరీలలో | ,, | 126-0 | ,, |
| నూలు మిల్లులలో | ,, | 71-5 | ,, |
| జూట్ మిల్లులలో | ,, | 65-4 | ,, |
| సిల్కు మిల్లులలో | ,, | 23-6 | ,, |
| **Printing** లో | ,, | 67-4 | ,, |
| చర్మ పరిశ్రమలలో | ,, | 42-9 | ,, |
| **Chemical industries** లో | ,, | 47-5 | ,, |
| సబ్బు పరిశ్రమలలో | ,, | 41-7 | ,, |
| **Petroleum** లో | ,, | 105-2 | ,, |

| | | | |
|---|---|---|---|
| మైకా గనులలో | ,, | 30-5 | ,, |
| Ship building లో | ,, | 52-3 | ,, |
| Boilers industry లో | ,, | 52-1 | ,, |
| Motor vehicles repairsలో | ,, | 69-4 | ,, |
| Pencils & Pens పరిశ్రమలో | ,, | 49-5 | ,, |

ఈవిధంగా ఇంత తక్కువగా ఇస్తున్నారు. సరే, cost of living ఎంత ఎక్కువగా పెరిగిందో మీకు చెప్పనవసరంలేదు. 1956 సంవత్సరంలో 150 ఉంటే, ఈనాడు, అంటె 1959 సంవత్సరం ఆఖరునాటికి హైదరాబాదు index లో 194 ఉన్నది, వరంగల్లులో 204 ఉన్నది; విశాఖపట్టణంలో 475 ఉన్నది, ఏలూరులో 500 వరకు కూడా పెరిగింది. పోనీ, యజమానులు లాభాలు ఏమైనా తగ్గినాయేమో, ఇవ్వలేరు అనుకొంటె లాభాలు చాల ఎక్కువగా వచ్చినాయి. కావలసిఉంటే "Provisional Estimates of the State Income of Andhra Pradesh" అనేటటువంటి దాంట్లో చదివి నట్లయితే, ఖచ్చితముగా బోధపడుతుంది. దాంట్లో ఒక table ఉన్నది. దాంట్లో ప్రధానమైన పరిశ్రమలలో ఎంతెంత లాభాలు వచ్చాయో తెలుపబడింది. అది మాత్రం మీకు చదివి వినిపిస్తాను. అంతా చదవాలంటే నాకు టైము చాలదు. కాని దానికాపీ మంత్రిగారికి పంపించమంటె పంపిస్తాను. దాంట్లో figures ఈవిధంగా ఉన్నాయి.

లాభాలు

| | 1952–53 లో | | 1958–59 లో | |
|---|---|---|---|---|
| Sugar Mills లో | 159.80 | lakhs | 254.63 | lakhs |
| Cotton Textiles లో | 150.81 | " | 408.63 | " |
| Cement లో | 105.3 | " | 211.25 | " |
| Tobacco products | 281.69 | " | 533.15 | " |
| Transport equipment | 56.99 | " | 132.57 | " |

ఈవిధంగా లాభాలు పెరిగినాయి. మొత్తం అంతా కలుపుకొన్నట్లయితే, ఇతర ఖర్చులు తీసివేసినప్పటికినీ, 1952-53 లో 13,40,17,000 రూపాయలు ఉంటె, ఈనాడు 23,40,78,000 రూపాయలు లాభం వచ్చిందన్నమాట. ఇంతలాభం వచ్చినప్పుడు వారికి కనీసం జీవించడానికి కావలసిన జీతాలనైనా ఇవ్వవలెను కదా. ఆవిధంగా ఇవ్వకపోయినప్పుడు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నది. ఎంతసేపటికి ఈవిధంగా రెచ్చగొట్టే ఉపన్యాసాలు ఇవ్వడంతప్ప మరేమిచేయడం లేదు. ఈరోజున ప్రతివారు plan జయప్రదం కావాలని కోరుతున్నారు. జయ

ప్రదం అంటే ఎంతసేపటికీ కోటీశ్వరులకు, పెట్టుబడిదార్లకు లాభాలు రాడ మేనా జయప్రదం అనేది? దాంట్లో భాగం పెట్టండని అన్నారు. "ప్రభుత్వం బొక్కసములోనుంచి ఇచ్చేటటువంటిదేమీ కాదుకదా, పెట్టుబడిదారుల వాళ్ళ స్వంతపొలాలు అమ్ముకొని తెచ్చుకొన్నటువంటిది కాదుకదా. కార్మికుల కష్టం ద్వారా వచ్చినటువంటి లాభాలలో మాకుకూడా భాగం పెట్టమని ఈరోజున కార్మికులు అడుగుతూఉంటె, దానిని సరియైన సంస్కార మార్గము లేక ప్రభుత్వము ఎందుకు తటపటాయిస్తున్నది? దానికి కారణమేమిటో చెప్పవల సిందిగా నేను కోరుతున్నాను; Private పెట్టుబళ్ళు ఇవన్నీకూడా పెరిగి పోతున్నప్పటికీ కూడా, కార్మికులయొక్క జీవిత పరిస్థితులు మాత్రం అభివృద్ధి చెందడంలేదు అనే విషయం మనకు బోధపడుతున్నది. వారి జీవిత పరిస్థితు లను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకొన్నదో చెప్పవలసిన అవసరం ఉన్నది; అంతేకాకుండా మంత్రిగారు తమ ఉపన్యాసములో, Shops Establishments Act గురించి చెప్పారు. "తెలంగాణాలో ఒక చట్టం ఉన్నది. ఆంధ్రప్రాంతములో ఒక చట్టము ఉన్నది; మద్రాసులో పాస్ అయినటువంటి చట్టమే ఆంధ్రప్రాంతములో ఉన్నదను కొంటున్నాను. ఈ Madras Shops Establishment Act కార్మికులకు చాలా అనుకూలముగాను, progressive గాను ఉన్నటువంటి చట్టములలో ఒకటి. దానిని తప్పకుండా హైదరాబాదు ప్రాంతానికి కూడా వర్తింప జేయవలసిందిగా ఆ ప్రాంతమువారు కూడా అడుగు తున్నారు. కాని ఆంధ్రప్రదేశ్ వచ్చి మూడు సంవత్సరములు దాటిపోయి నప్పటికినీ ఇదివరకు దానికేమీ పూనుకోలేదు. తరువాత minimum wages గురించి మాట్లాడవలసిన అవసరం ఉన్నది. వీటి విషయంలో ప్రభుత్వంయొక్క దృక్పథం ఏమిటి? ప్రభుత్వంయొక్క labour విధానం ఏమిటి? ఎందువల్ల కార్మికుల జీతాలు పెరగడంలేదు? ఈ రోజున కేంద్ర ప్రభు త్వంలో ప్రధానమైన పాత్ర వహిస్తున్నటువంటి Labour శాఖామంత్రి నందా గారి దగ్గరనుంచి ఒక policy తీసుకొనివచ్చారు. ఆ policy ని 15, 16, 17 వ Tripartite Indian Labour Conferences లో ఆమోదించడం జరిగింది. 15 వ Tripartite Labour Conference లో ముఖ్యమంత్రి సంజీవయ్యగారే అందులో భాగస్వామిగా ఉండి చర్చలలో పాల్గొన్నారు. వారి సమక్షము లోనే తీర్మానాలన్నీ ఏకగ్రీవంగా అంగీకరించడం జరిగింది. కాని అక్కడ pass చేసినటువంటి తీర్మానాలను మీరు ఈనాడు ఎంతవరకు అమలు జరుపు తున్నారో? మనస్ఫూర్తిగా Cabinet లో దాన్నిగురించి Decision తీసుకొని "ఇది మా తీర్మానం, ఇది మా Policy" అని ఆ తీర్మానాన్ని అమలు జరపడానికి Departments అన్నింటికి instructions పంపించారా? కాని దానికి ప్రత్యా మ్నాయ మైనటువంటి instructions మంత్రివర్గము అమలు జరుపుతున్నది.

ఇదివరలో labour శాఖ మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇచ్చిన statement ను మీ ముందు చదువుతాను.

ఈ Tripartite Labour Conference లో ఉన్న విషయాలు ఏమిటి? ప్రధాన విషయాలు అందరూ అంగీకరించారు.

"A landmark in the development of labour relations and the evolution of an agreed policy."

కార్మికులు, యజమానులు, ప్రభుత్వం, అందరూ ఏకగ్రీవంగా అంగీకరించిన విషయం. ఇవి అమలు జరిపితే సమ్మెలు, lock-outs లేకుండా, ఉత్పత్తి ఎక్కువ కావడానికి వీలుంటుంది. కార్మికుల జీవన పరిస్థితులు బాగుపడతాయి. కాని ఈ విషయంలో ప్రభుత్వపై ఖరి ఏమిటో స్పష్టపరచాలి. అక్కడనుంచి వచ్చిన కొన్ని తీర్పులు ఉన్నవి. అవి అమలు పరచాలి. ముఖ్యంగా Wage policy of the Government during the Second Five Year Plan గురించి చెప్పారు.

While accepting that the minimum wage was the need base and should ensure the minimum human needs of the industrial worker, the following norms were accepted as a guide to be continued :

In calculating the minimum wage, the standard of working-class family should be taken to comprise three consuming units for one N.R. and the earnings of women, children, etc. being disregarded. Minimum food requirements should be calculated on the basis of the net intake of callories as recommended by Dr. Acharya for an average Indian adult for moderate activity. The clothing requirement should be estimated on the basis of per capita consumption of 18 yards per annum. In respect of housing, the rent corresponding to the minimum area provided for under the Government's Industrial Housing Scheme should be taken into consideration for fixing the minimum wage. Fuel: whatever minimum wage fixed was below the norms recommended above, it would be incumbent on the authorities concerned to justify the circumstances which prevented them from adherence to the aforesaid norms.

కనీసవేతనముల విషయం పరిశీలించుటకు 9, 10 పరిశ్రమలకు ఒక మినిమమ్ వేజెస్ బోర్డ్ వేశారు. దాని విషయం తరువాత తెలియజేస్తాను. పిటన్నింటికి ంకె కోడ్ ఆఫ్ డిసిప్లిన్ గురించి చెప్పారు.

To ensure better discipline in the industry, Management and the Unions agree that no unilateral action should be taken in connection with any industrial matter and that disputes should be settled at appropriate level. That the existing machinery for settlement of disputes should be utilised with the utmost expedience.

అంటే డిలే ఏమీ లేకుండా చేయాలన్నారు. సంవత్సరాల తరబడి కన్సిలియేషన్స్ నడపాలని కాదు.

That there should be no strike or lock-out without notice; that affirming their faith in democratic principles, they bind themselves to settle all future differences, disputes, and grievances by mutual negotiation, conciliation and voluntary arbitration.

(7) That they will promote constructive co-operation between the respresentatives at all levels and amongst workers themselves and abide by the spirit of agreements mutually entered into.

దీని విషయంలోకూడ ప్రభుత్వం సరైన వైఖరి అవలంబించుట లేదని నా అభిప్రాయము. తమయొక్క పరిశీలనలో ఉన్నవాటిలోనైనా అసలు జరుపుటకు అంగీకరించలేదనే విషయం ప్రభుత్వం చేసిన ప్రకటనల ద్వారానే ఋజువు చేయగలుగుతాను.

యడ్జుడికేషన్స్ అవార్డ్స్ విషయంలో జరుగుతున్న పరిస్థితులు చూద్దాం. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఆక్టు ప్రకారం కన్సిలియేషన్‌కు ఎప్పుడు పంపాలి? ఎక్కడైతే తగాదా రాబోతోందో ఆ విషయం తెలుసుకొని దానిని ముందుగానే పరిష్కరించడానికి కన్సిలియేషన్ ఆఫీసర్ పూనుకోవాలి. ఆ విధంగా యజమానులకు కార్మికులకు రాబోతున్న తగాదాలు ముందుగానే తెలుసుకొని పరిశీలించిన ఆఫీసరు ఒక్కరైనా ఉన్నారా అని అడుగుతున్నాను. సమ్మెనోటీసు యిచ్చేవరకు ఎవరూ పట్టించుకోరు. ఆ పరిస్థితికి దారి తీయకముందే పరిష్కారానికి పూనుకునే పద్ధతి ప్రభుత్వం అవలంబించుట లేదు. కన్సిలియేషన్ ఆఫీసరు ప్రయత్నించిన తరువాత, అది విఫలమై ప్రభుత్వం వద్దకు సమ్మె నోటీసువచ్చిన తరువాత యడ్జుడికేషన్‌కు పోవాలి. కాని ప్రభుత్వానికి యిష్టమైతే పంపిస్తోంది, లేకపోతే లేదు. కార్మికులు పంపమన్న కోర్కెలు అన్నీ ఎడ్జుడికేషన్‌కు పంపదు. తాము మంచివి అనుకొన్నవాటిని పంపిస్తుంది. కార్మికులు ఆషామాషీగా కోర్కెలు కోరుతూ సమ్మె చేస్తున్నారా? వారి జీవిత పరిస్థితులు బాగుచేసుకొనుటకు, యీ జీతాలు సరిపోకపోవుట వలన ఎక్కువ కావాలని

కోర్తారు. పారిశ్రామికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వారి కోర్కెలను తీర్చి దేశాన్ని ముందుకు తీసుకుపోయే బదులు వారి కోర్కెలను పురిటిలోనే చంపి వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఎడ్జుడికేషన్‌కు పంపేటప్పుడు కార్మికుల కోర్కెలను అన్నింటిని పంపకుండ అతితేలికగా తోసివేయుటకు వీలున్నవాటిని కార్మికుల యూనియన్ వేటికి ఖచ్చితంగా కావాలని ప్రాముఖ్యత నివ్వదో అటువంటివాటిని పంపిస్తుంది.

మినిమమ్ వేజెస్ నిర్ణయించుటలో, మొదటి ప్రణాళికలో, రెండవ ప్రణాళికలో కేంద్రప్రభుత్వం అవలంబించాలని చెబుతున్న కార్మిక విధానంలో, మన ప్రభుత్వం అందుకు అనుగుణ్యంగా చేసిన మార్పులు ఏమిటి ? మొదటి ప్రణాళికలో need based అనేది ప్రభుత్వ దృష్టిలో లేదు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, తదితర కార్మిక వ్యవస్థలు చెప్పాయేమోగాని ప్రభుత్వ దృష్టిలో లేదు కాని రెండవ ప్రణాళిక వచ్చేటప్పటికి ఈ విషయం స్పష్టంగా అంగీకరించారు. ఈ ఎడ్జుడికేషన్స్‌లో తీర్పులు యిచ్చారు. కాని need based దృష్టిలో పెట్టుకొని నిర్ణయించాలని ప్రభుత్వం పంపించడం జరిగిందా ? ట్రైపార్‌టైట్ సమావేశములో జరిగిన నిర్ణయాలను శిరసావహిస్తున్నారా ? మిగిలిన దావాలకు సివిల్ ప్రొసీజర్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ అని ఏ విధంగా చట్టాలు ఉన్నవో లేబర్‌కు కూడ జస్టిస్ ఏ రూపములో జరగాలో, దేనిని ఆధారంగా చేసుకొని తీర్పులు యివ్వాలో చెప్పారా ? ట్రైపార్‌టైట్ సమావేశము 15, వ 16 వ కాన్ఫరెన్సు నిర్ణయాలు బేసిస్‌గా పెట్టుకొని తీర్పులు యివ్వాలని ప్రభుత్వము ఎందువల్ల ఇన్‌స్ట్రక్షన్స్ పంపలేదు? మన రాష్ట్రములో ట్రిబ్యూనల్స్ అనేక విషయాలలో తీర్పులు యిచ్చినవి. ట్రిబ్యూనల్స్ నిర్ణయాలను ప్రశ్నించడం నా ఉద్దేశంకాదు మనముందు ఉండేది ట్రిబ్యూనల్ నిర్ణయాలు కాదు. వాటిమీద ప్రభుత్వము యిచ్చే ఆర్డర్సు మన ముందు ఉంటాయి. ప్రత్యక్షంగా మనకు ట్రిబ్యూనల్ నిర్ణయాలతో సంబంధం లేదు. వాటిమీద ప్రభుత్వం తీర్మానంచేసి ప్రభుత్వం ఆమోదముతో ఆ నిర్ణయాలు మన ముందుకు వస్తాయి. అవి ప్రభుత్వ నిర్ణయాలుగా వ్యాఖ్యానించుకోవాలని విన్నవించుకొంటున్నాను. అలాంటప్పుడు ఆ నిర్ణయాలు need based దృష్టిలో పెట్టుకొని చేశారా అంటే అది ఎక్కడా కనపడదు. తుంగభద్ర ఇండస్ట్రీస్ ఉన్నవి. అక్కడ ఏమాత్రం కార్మికులకు జీతాలు, కరువుభత్యం పెంచుట లేదు. కన్సీలియేషన్ జరిగి చాలుగణాల వరకు కూలి పెంచడానికి మేనేజ్‌మెంట్ సిద్ధముగా ఉన్నామని అంగీకరించడం జరిగింది. కాని ట్రిబ్యూనల్‌లో కూర్చొన్నవారికి అన్ని విషయాలు తెలియకపోవచ్చును. వారి దృష్టిలోకి వచ్చే అవకాశంకూడ ఉండదు. కన్సీలియేషన్ ఆఫీసర్ ఇచ్చిన

రిపోర్టు బాధ్యతతో చదువుకొని వ్యవహరించవలసిన డిపార్టుమెంట్సు గాని, మంత్రివర్గము గాని, మేనేజ్‌మెంట్ నాలుగణాలు పెంచడానికి అంగీకరించిన సంగతి, ఎడ్జుడికేషన్‌కు పంపేటప్పుడు దానిలో ఎందుకు పొందుపరచుటలేదు? ల్యూమాన్స్ అండ్ కో, వైజాగ్ ఉన్నది షైన్ ఏలిడేస్ విషయం గురించిన నిర్ణయం వారికి వ్యతిరేకముగా వచ్చింది. హైదరాబాదు స్టేటు కో-ఆపరేటివ్ బ్యాంకులో, బల్దియాలో కార్మికులను పనిలోనుంచి తీసివేయడం న్యాయమా, అన్యాయమా అంటే తీసివేయడం న్యాయమేనని యజమానులు ఏదైతే చెబుతున్నారో మన గవర్నమెంటు దానికి ఆమోదముద్ర వేస్తున్నారే గాని వారి గ్రీవెన్సెస్ తగ్గించడానికి ప్రయత్నము చేయుట లేదు. అదేవిధంగా రాజగోపాల్ మిల్స్ హైదరాబాదులో ఉన్న వర్కర్సు గురించి వచ్చిన తగాదాలో కూడ అట్లాంటి నిర్ణయం జరిగింది. ఈ విధంగా ప్రభుత్వం ప్రకటించిన తీర్పులు 30, 40 ఎనలైజ్ చేసి చూస్తే వానిలో 18 వరకైనా కార్మికులు తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం లేక యజమానులతో రాజీ పడ్డారు. మిగిలిన కేసులు 26, 27 వరకు ప్రభుత్వం యిచ్చిన తీర్పులు అన్నీ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయి. ఒక తీర్పులోకూడ యజమానికి ఈ విధంగా జరిగిందని చెప్పుకోటానికి వీలులేకుండ ఉన్నవి.

సరైన లేబరుపాలసీ ఉండిఉంటే యీ విధముగా జరిగేదికాదని నేను అభిప్రాయపడుతున్నాను. మినిష్టర్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్స్ గురించి చెప్పారు. 1958 వ సంవత్సరము వరకు పరిష్కారము కాకుండా మిగిలిఉన్న తగాదాలు 49 ఉన్నవి. 58 వ సంవత్సరంలో వచ్చిన తగాదాలు 78. మొత్తము 127. అందులో పరిష్కారము అయినవి 98 పోతే 29 మిగిలిఉన్నవి. 1959 వ సంవత్సరములో కొత్తగా రిఫర్ చేసిన తగాదాలు 99. మొత్తము ఉన్న తగాదాలు 99 ప్లస్ 29 = 128. దాంట్లో పరిష్కారమైనవి 80. పోతే, 48 దాంట్లో మిగిలిఉన్నవి. ఈ విధంగా తగాదాలు పరిష్కారము కాకుండా మిగిలిఉన్నవి. ఈ తగాదాలు పరిష్కరింపబడటానికి ఎన్నెన్ని సంవత్సరాలు పడుతున్నవో చూడండి. కార్మికుల తగాదాలు త్వరగా పరిష్కారము చేస్తే వానిలో శాంతివచ్చి పరిశ్రమలు బాగా పనిచేయటానికి అవకాశము ఉంటుంది. అంతేగాని, సంవత్సరాల తరబడి వారి తగాదాలను పరిష్కరించకుండా ఉంటే లాభంలేదు. "బెజవాడనుండి హైదరాబాదు రా, హైదరాబాదు నుండి విశాఖపట్నం పో," అని యీ విధముగా కార్మికులను త్రిప్పితే, అది కార్మికులలో శాంతి నెలకొల్పటానికి తోడ్పడదు. అది కేవలము కార్మికులలో అశాంతి ఏర్పడటానికే ఉపయోగపడుతుంది. ఇప్పుడు ఒకే ఒక ఎడ్జుడికేషన్ ట్రిబ్యునల్ ఉన్నది. అదిఒకటి సరిపోదు. ప్రాంతీయవారీగా — విశాఖపట్న

ములో ఒకటి, బెజవాడలో ఒకటి, హైదరాబాదులో ఒకటి చొప్పున మూడు భాగాలుగా చేసి ఎడ్యుకేషన్‌బోర్డ్స్ పెడితే యీ తగాదాలు అతిత్వరగా పరిష్కరించటానికి అవకాశము ఉంటుంది "ఇది ఈ ప్రభుత్వముయొక్క లేబరు పాలసీ. ఇది 15, 16 ట్రయిపార్ టేట్ లేబర్ కాన్ఫరెన్స్‌నిర్ణయాలకు అనుగుణ్యముగా ఉన్నది" అనిచెప్పి, ఒక ఖచ్చితమైన లేబర్ పాలసీని స్పష్టంగా చెప్పవలసిన అవసరము ఉన్నది.

ఇక కార్మికుల జీతాలవిషయం చూస్తే—ట్రయిపార్ టేట్ వేజెస్ బోర్డు స్కిల్ లేబరర్స్ కానటువంటివారికి, ప్రత్యేక నైపుణ్యతకలిగి ఉండనటువంటి కార్మికులకు 94 రు.లు జీతము ఇవ్వవలసిన అవసరమున్నదని నిర్ణయించింది. హనుమంతరావు కమిటీ, వారిజీతము 60 రూ లు ఉండాలని నిర్ణయించింది. హనుమంతరావు కమిటీ పబ్లిక్ యుటిలిటీ సర్వీసులోఉన్న కార్మికులకు 60 రు. మిగిలినవాటిలో ఉన్న కార్మికులకు 65 రూ.లు జీతము నిర్ణయించి, కరువు భత్యమును కాస్ట్ఆఫ్ లివింగ్‌తో జోడించి కాస్ట్ ఆవ్ లివింగ్ పెరుగుతున్నప్పుడు కరువుభత్యం కూడా పెంచాలని చెప్పింది. దానినికూడ యీ ప్రభుత్వము అంగీకరించలేదు. ప్రభుత్వ సెక్టారుకు చెందిన పరిశ్రమలలోని కార్మికులకు 26 రూ. జీతము, 30 రూ.లు కరువు భత్యము మొత్తము 56 రూ. ఇవ్వాలని, ఇతరసెక్టార్స్‌కు చెందిన కార్మికులకు ఇంకో ఐదు రూపాయలు ఎక్కువ జీతము ఇవ్వాలని యీ ప్రభుత్వము నిర్ణయించింది. వే కమిటీ రిపోర్ట్ రెండవభాగం చూడండి. ఆ కమిటీ స్కేవింజర్స్‌కు 20 రూపాయలు జీతము ప్లస్ 30 రూ. కరువుభత్యము మొత్తము 50 రూ. లు కనీసము జీతము ఉండాలని నిర్ణయించింది. ప్రభుత్వము దగ్గరగాని, లేక, కాంట్రాక్టర్లు దగ్గరగాని పనిచేస్తున్న కేజువల్ లేబరర్‌కు రోజుకు 1-4-0 మొదలుకొని 1-8-0 వరకు జీతం ఇవ్వాలని నిర్ణయించింది, ఆ కార్మికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ట్రయ్‌పార్ టేట్ బోర్డు వారికి కనీస జీతం రు. 94 ఉండాలని నిర్ణయించింది. ఆ బోర్డు నిర్ణయించిన రు. 94 జీతం ఎక్కడా? ఈ ప్రభుత్వము నిర్ణయించిన రు. 50 జీతం ఎక్కడ ? ఈ ప్రభుత్వం నియమించిన వే కమిటీ స్కేవింజర్స్‌కు రు. 50 లు ఉండాలని నిర్ణయించిందంటే—అది ఎంత విచారకరమైన విషయమో చూడండి. ఈ రు. 50 ల జీతమైనా అందరికీ అమలుజరుపుతున్నారా అంటే లేదు. ఇష్టమున్న మునిసిపాలిటీలు ఆ జీతం ఇచ్చుకోండి, లేకపోతే లేదు అన్నారు. ఆ కమిటీ ఈ విధంగా నిర్ణయించుట ఏమిటో నాకు అర్థం కావటంలేదు. ఈ విధంగా నిర్ణయించే కమిటీలను ఎందుకు వేస్తున్నారో అర్థం కాకుండా ఉంది. మైకా లేబరర్‌కు జీతం (అన్నీ కలిపి) 1-12-0 ఇవ్వాలని మినిమమ్ వేజ్ కమిటీ నిర్ణయించింది. రైస్‌మిల్సులో

పనిచేస్తున్న వర్కర్స్‌కు, మైకా లేబరర్స్‌కు మినిమమ్ వేజ్ రు. 94 వర్తింప చేయాలనే సూత్రాన్ని అంగీకరించకుండా, మైకా లేబరర్‌కు జీతం 1-12-0 ఇవ్వాలని మినిమమ్‌వేజ్ కమిటీ నిర్ణయించడం జరిగింది. మరీ అధ్వాన్నంగా తక్కువగా వారికి నిర్ణయించినటువంటి ఆ రు. 46 ల, రు. 50 ల జీతాన్ని వెంటనే పెంచడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను.

పోతే—మోటార్ ట్రాన్స్‌పోర్టు విషయం చూడండి. ప్రభుత్వమే అందరికంటే పెద్ద యజమానిగా ఉన్నది. అందరూ ఐడియల్‌గా ఉండాలని ప్రభుత్వము చెప్పేముందు, తాను మొదట ఐడియల్‌గా ప్రతివారికి అగుపడాలి. ముందు తన ఇంటిని తాను సవరించుకొని ఇతరుల లోపాలను సరిదిద్దటానికి ప్రయత్నించాలి. కేంద్ర ప్రభుత్వము, ట్రయిపారటేట్ కాన్ఫరెన్సు చేసిన నిర్ణయాలను తృణీకరించి, అందరికంటే తక్కువ జీతాలను అధ్వాన్నమైన జీతాలను యీ ప్రభుత్వము ట్రాన్స్‌పోర్టు కార్మికులకు ఇస్తున్నది. కేంద్ర ప్రభుత్వము చేసిన నిర్ణయాలను, ట్రయిపార్టేట్ కాన్ఫరెన్స్ చేసిన నిర్ణయాలను తృణీకరించి అమలు జరపకుండా ఉండేది ఎవరూ అంటే—ప్రభుత్వమే మొట్టమొదటి వాడుగా తయారౌతోంది. మోటార్ ట్రాన్స్‌పోర్టు కార్మికులకు సంబంధించిన మినిమమ్ వేజెస్ కమిటీ ఒక రిపోర్టు ఇచ్చింది. ప్రస్తుతం లారీ డ్రయివర్స్‌కు రు. 100 ల నుండి రు. 60 ల వరకు జీతాలు ఉన్నవి. అంతేగాకుండా రోజుకు రెండు రూపాయలు, రెండున్నర రూపాయలు బేటా ఇవ్వటము జరుగుతున్నది. ప్రధానంగా ప్రయివేట్ ఆపరేటర్స్ క్రింద ఉన్నటువంటి బస్సు లన్నింటిలో డ్రయివర్స్‌కు, కండక్టర్సుకు, రోజూ బేటా ఇవ్వటం జరుగుతున్నది; వారికి జీతాలుకూడా ఎక్కువగానే ఉన్నవి. వారికి బేటాలు కూడ ఖచ్చితంగా ఇవ్వటం జరుగుతున్నది. ప్రభుత్వం వేసిన మినిమమ్ వేజ్ కమిటీ మొదటి తరగతి డ్రయివర్‌కు రోజుకు రు. 3 ల నుండి రు. 4 ల వరకు జీతం ఇవ్వాలని నిర్ణయించింది. దాంతోపాటు వారికి అదనంగా రెండు రూపాయలు బేటాఇవ్వాలనికూడ నిర్ణయించింది. దానిని లేబర్ ఎడ్వయిజరిబోర్డుకూడ అంగీకరించింది. కాని దానిని ఈ ప్రభుత్వము మాత్రము అంగీకరించదు ఈ రోజున ఆర్.టి.సి. వారు దాదాపు 3 కోట్ల రూపాయలు కేపిటల్ ఎక్స్‌పెండీచర్ చేశారు. దానికి సంవత్సరానికి (ఎంత దుబారా జరిగినప్పటికీ) 2 కోట్ల 66 లక్షల రూపాయల ఆదాయము వస్తుంది. అందులోనుండి 2 కోట్ల 20 లక్షల రు.లు వర్కింగ్ ఎక్స్‌పెండీచర్ క్రింద పోతాయి. మొత్తంమీద 50 లక్షల రు. ల నెట్ ప్రాఫిట్ కనబడుతున్నది. వర్కింగ్ ఎక్స్‌పెండీచర్‌లో—జీతాలక్రింద 35 పర్సెంట్, 36 పర్సెంట్ పోతుంది. మొత్తం 85 లక్షల కంటె ఎక్కువ ఎస్టాబ్లిష్‌మెంట్ జీతాలక్రింద ఖర్చుకాదు. ఈనాడు కృష్ణాజిల్లాలో దాదాపు ఒక

లక్షా 60 వేల రూపాయలు మాత్రమే అక్కడి ఎస్టాబ్లిష్‌మెంట్ జీతాలక్రింద ఖర్చుపెట్టటం జరుగుతున్నది. మూడుకోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టినపుడు కేవలము 48 లక్షల రూపాయలు మాత్రమే నెట్‌ప్రాఫిట్ రావటం ఏమిటి?- అన్న సమస్య ఒకటి ఉన్నది. దీనికి సంబంధించి విశాలాంధ్ర పత్రికలో కొన్ని వార్తలు పడ్డాయి. ఆ పత్రిక ఎడల ప్రభుత్వమునకు ఎట్టి అభిప్రాయము ఉన్నప్పటికీ, అందులో పడిన వార్తలపై విచారణ చేయండి. అక్కడ టైర్స్ పోతున్నాయి, బస్సులలో హేండ్ బ్రేక్స్ లేకుండాపోతున్నవి. హేండ్ బ్రేక్స్‌లేకుండా డ్రయివర్స్ ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఇంత ఇన్‌ఎఫిషియంట్‌గా ఎడ్మినిస్ట్రేషన్ జరుగుతున్నటువంటి డిపార్ట్‌మెంట్ నాకు మరొకటి ఎక్కడా వినబడటంలేదు. పట్టపగలే అన్నీ దోచుకుపోతూంటే. తెలియకుండా కళ్ళు మూసుకుని కూర్చునే యజమాని యీ ప్రభుత్వముతప్ప, మరొకరెవరూ ఎక్కడా ఉండరు. ఈ ప్రభుత్వముతప్ప, ఇంకా ఎవరూ అలా చూస్తూ ఊరుకోలేరు. "మాకు ఎక్కువ లాభం రావటములేదు" అని అంటున్నారు. దానికి కారణం ఏమిటి ? ఈ ప్రభుత్వమువారు ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలకంటె తక్కువగా పన్నులు వేస్తున్నారా ? బస్సురేట్లు తక్కువగా ఉన్నవా ? లేదు. భారత దేశంలో మరెక్కడా లేనటువంటి పన్నులు మనము మోటారు వెహికిల్స్ టాక్సేషన్‌ద్వారా వసూలు చేస్తున్నాము. అన్ని రాష్ట్రాలలోకంటె మన రాష్ట్రములో బస్సురేట్లు ఎక్కువగా ఉన్నవి. కాని కార్మికుల జీతాల విషయం వచ్చినపుడు మాత్రం, వారికి ఎక్కువ జీతాలు ఇవ్వటానికి తటపటాయిస్తున్నాము. ట్రిబ్యునల్స్ ఇచ్చిన తీర్పులను ప్రభుత్వము అంగీకరించటం లేదు. ఈనాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు టెక్స్‌టయిల్స్‌కు, షుగర్‌కు, సిమెంట్‌కు సంబంధించిన పరిశ్రమలకు చెందిన కార్మికుల జీతాల నిర్ణయానికై ఒక వేజ్ బోర్డ్‌ను వేసింది. ఆ బోర్డు కొన్నితీర్పులు ఇచ్చింది. ఆ బోర్డులో అందరియొక్క ప్రతినిధులు ఉన్నారు. ఆ బోర్డు వారు ఆ తీర్పులను రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిస్తూ వాటిని అమలుజరపమని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలకు యీ తీర్పును పంపుతూ, అమలు జరుపమని తెలుపుతూ వారేమని వ్రాశారో వినండి-

"After careful consideration, the Government has decided to request the employers and workers and State Governments to take immediate steps to implement the unanimous recommendations of the Wage Board. Since the recommendations represent agreed conclusions between the representatives of the employers and workers, Government accept that the parties concerned should show a spirit of accommodation in interpreting the

recommendations and difficulties, if any will be solved by direct discussions between them and if necessary with the assistance of the State Governments concerned."

అని ఖచ్చితంగా చెప్పారు. ఈ ప్రభుత్వంపై అనుమానం వుండే వారు

"The Government should take immediate steps to implement this dicision."

అని చెప్పారు. అమలు జరుపుతున్నారా, లేదా? దీనివలన ఏమెంటు. textile పరిశ్రమలలోని వారికి ఆరురూపాయలు మాత్రం పెరుగుతుంది. ఇంకా చక్కెరకు సంబంధించి నియమించిన బోర్డుయొక్క రిపోర్టులో తెలిపిన విషయములను గురించి ఏమి చేయబోతున్నారు! వాటిని వెంటనే తెలియజేయవలసిందని మీ ద్వారా కోరుతున్నాను.

వాగ్దానాలు అనేకం చేస్తూవుంటూరు ప్రభుత్వం అనేకసార్లు, అనేక వాగ్దానాలు చేసింది. ఆ వాగ్దానాలను ఎంతవరకు నిలబెట్టుకుంటున్నది? త్రైపాక్షిక కమిటీ నిర్ణయాలపై ప్రభుత్వంయొక్క అభిప్రాయం ఏమిటి? దీనినిగురించి ఆలోచించినప్పుడు ఒక విషయం తెలుస్తుంది. ఆనాడు లేబర్ శాఖకు మంత్రిగావున్న శ్రీ సంజీవయ్యగారు శాసనసభలో నెం. 2289 గల ప్రశ్నకు యీ విధంగా సమాధానం యిచ్చారు.

"Some of the major decisions taken by the 16th Session of the Indian Labour Conference relate to the workers' participation in management, code of discipline in industry, industrial housing, wage policy, evaluation and implementation of wages etc., model agreement relating to retrenchment, industrial relations and Employees Insurance Act. Appropriate steps have been taken to implement these decisions as enumerated below. Workers paticipation in management, code of discipline in industry, industrial housing, wage policy, evaluation and implementation of wages, model agreements relating to retrenchment, industrial relations and Employees State Insurance Act అని చెప్పారు. అవి ఏ ఏ నిర్ణయాలు? Workers' participation in management, code of discipline in industry, industrial housing, wage policy, evaluation and implementation of wages etc., model agreement relating to retrenchment, industrial relations and Employees State Insurance Act."

వీటన్నింటిని గురించి సరియైన నిర్ణయాలు చేశారట. ఏమిటయ్యా ఆ సరియైన నిర్ణయాలు!

"Government have tried their best to pursuade the management in the private sector to introduce the principle of workers' participation in management."

శక్తివంచన లేకుండా **Workers' participation in management** కొరకు, ఫ్యాక్టరీల నిర్వహణలో **workers' participation** కొరకు కృషి చేశారట.

"There has not been favourable response. In regard to the public sector, the present time is not propitious to introduce the schemes, but if and when things improve, the question of introducing the scheme will be considered."

పాపం! యజమానులు మాత్రం సరియైన అభిప్రాయాలు వెల్లడించలేదట. తరువాత, ప్రభుత్వంయొక్క దృష్టి ఏమిటో బయటపడుతున్నది. మాకు యింకా సమయం అనుకూలంగా లేదు వీటిని అమలు చేయడానికి, మీరు వీటన్నింటిని అంగీకరించండి అంటారు తాను ప్రభుత్వం; తన చేతిలో వుంది. కేంద్ర ప్రభుత్వమేమో ఒక **policy** నిర్ణయించి, ప్రతిరోజూ ఏటిని అమలు జరుపమని వుత్తరాలపై వుత్తరాలు వ్రాస్తూవుంటారు. మాకుయింకా కాలనిర్ణయం జరగలేదు' అంటుంది యీ ప్రభుత్వం.

ఇవి అమలుజరపడానికి వీరికింకా శుభముహూర్తం కుదరలేదు. మీకు ముహూర్తం కుదరకపోతే, కుదిరిన తరువాతనే మాకుకూడా ముహూర్తం పెట్టుకుంటాము అని వారు సమాధానం చెబుతున్నారు. ప్రభుత్వం ఒక ఐడియల్ ఎంప్లాయెర్‌గా 'నేను అమలుజరుపుతాను' అని ఇంత పెద్ద **concerns** ను, ఇంతపెద్ద రాష్ట్రాన్ని నిర్వహించవలసిన ప్రభుత్వం వీటిని అమలుపరుస్తున్నప్పుడు మూడు కోట్లు, నాలుగు కోట్లు. పది కోట్లు రూపాయలవరకు పెట్టుబడి పెట్టుకునే మీరు ఎందుకు అమలుపరచరు ? అని ప్రైవేట్ సెక్టర్‌లోని పరిశ్రమలపై వత్తిడి తీసుకురావడానికి **moral strength** ఉంటుంది. ప్రభుత్వమే వాటిని అమలు జరుపకుండా, ఇతరులచేత అమలు జరిపిస్తాం అనేది చాల పొరబాటైన విషయమని మనవి చేస్తున్నాను.

ఈరోజున **recognition of the unions** విషయ మొకటి సమస్యగా తయారైనది. ప్రతిదానికి డబ్బు ఎక్కడనుండి వస్తుంది అని ఏవేవో సాకులు చెబుతుంటారు. మరి **recognition of unious** విషయంలో ఏమి అభ్యంతరాలు వస్తున్నవో తెలియదు. ప్రభుత్వంయొక్క ఇప్పటి **out-look** పూర్తిగా మారితేనే తప్ప వారు లేబర్ విధానాలను సరిగా అమలుజరుపలేరని నేను చెబుతున్నాను. కార్మికులు సమ్మెలు చేయవచ్చు. అది మనకు ఇష్టంలేకపోవచ్చు.

జరుగుతున్న పరిస్థితులన్నీ అందరికీ అనుకూలంగా, ఇష్టమయ్యేవిగా ఎప్పుడూ ఉండవు. ఎక్కడో ఒక association సమ్మెచేసిందని, అందరి recognition తీసివేస్తామనే ఈ ప్రభుత్వ విధానం ఏమిటో అర్థం కావడంలేదు. మరి ఇది ఐడిల్ ప్రభుత్వమో, ఐడియల్ ప్రభుత్వమో తెలియదు. ఎక్కడ చూచినా నిర్ణయాలను ఖాతరు చేయకుండా, ఆంధ్రప్రదేశ్‌లో మేము లేబర్‌కు వ్యతిరేకంగా ఉంటాము, మా యిష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తాం అని చెప్పదలచుకున్నట్లుగా కనబడుతున్నది.

ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి. వర్కర్సు యూనియన్ వుంది. అనేక సవంత్సరాల నుండి అది పని చేస్తున్నది. వారు కోరేదల్లా 'మమ్ములను గుర్తించండి' అని గుర్తిస్తే, వారు, యజమానులు కూర్చుని సంప్రదింపులు జరుపుకొనడం, వాస్తవంగా కలిగే చిక్కులను పరిష్కారం చేసుకొనడానికి అవకాశాలను కలుగచేసుకొనడం, యివన్నీ జరుగుతాయి. కాని, దానిని గుర్తించలేదు. హాస్పటల్ ఎంప్లాయీస్ యూనియన్‌ను గుర్తించలేరు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎంప్లాయీస్ యూనియన్‌ను గుర్తించలేదు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ, లోకల్ బాడీస్ ఎంప్లాయిస్ యూనియన్‌ను గుర్తించలేదు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్‌ను గుర్తించలేదు. గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల అసోసియేషన్ రికగ్నిషన్ withdraw చేశారు. చేసినపని అదొక్కటి.

పోటీసంఘాలు (rival unions) పెట్టకూడదని అగ్రిమెంటు వుంటే, పోవడం, వీలైనప్పుడల్లా ఒక్కొక్క పోటీసంఘం పెట్టమనడం జరుగుతున్నది. అక్కడి రాజకీయాలతో ఆ విధంగా చేస్తున్నారని కూడా నేను చెప్పదలచుకోలేదు. అయితే కార్మికబలాన్ని విచ్ఛిత్తి చేయడానికేమో యీ విధంగా పెట్టుబడిదారీ దృష్టితో చూస్తున్నారనే అనుమానం నాకు కలుగుతున్నది. కార్మికుల శ్రేయోభిలాషు లెవరైనా వుంటే, పోటీసంఘాలకు వ్యతిరేకంగా నిలబడి పని చేయాలి. ఒకే సంఘముంటే అక్కడివారు వారిలో ఒకరిని ఎన్నుకుంటారు; వారు నాయకత్వాన్ని వహించి నడుపుతారు. అదేమీ మంత్రిపదవి కాదు. దానికి పోటీపడవలసిన అవసరంలేదు. వారి విశ్వాసాన్ని చూరగొనేవారే అక్కడ నాయకులుగా వుంటారు. ఆ విధంగా వున్నప్పుడు వాటిని ప్రోత్సహించాలిగాని, వాటిని చీల్చవలయుననే ప్రయత్నం చేయడం పొరబాటు.

డిపార్టుమెంట్సులోని grievances పరిష్కరించుటకు ప్రభుత్వం తగు ప్రయత్నం చేయడంలేదు.

Electricity Department కు అనేక వాగ్దానాలు చేశారు. వాటిలోని ఒకటి, రెండుమాత్రం మీకు వినిపించి ముగిస్తాను.

"I am directed to state that the orders were issued some time back allowing increments to members of the provincialised establishments in the operation and construction batches of electricity department but that the orders have not been so far implemented by the Chief Engineer, Electricity for the reason that particulars have not been received from the field staff. The Chief Engineer has reported that suitable action has been taken by the Divisional Engineer in this regard and that increments will be sanctioned early. However, the Chief Engineer, Electricity is being instructed to see that the increments are sanctioned within a fortnight.

1954 లో కర్నూలులో వుంటుండగా ప్రభుత్వము వుత్తర్వు యిస్తే ఆరు సంవత్సరాలు దాటిపోతున్నా యీ వుత్తర్వు యిలాగేవున్నది. దీనిని యీనాటికైనా అమలు జరపవలసిందని కోరుతున్నాను.

అధ్యక్షా, యిప్పుడు ఏ విధముగా ప్రభుత్వము తయారుచేసే ఆక్టులు అమలులో ఎలా విఫలమవుతున్నవో చెబుతాను. ప్రావిడెంటు ఫండు ఆక్టు ఉంది. దీనిని **industrial concerns** అన్నింటికి వర్తింపజేయవలయునని వున్నది. కాని **Electricity Department** కు వర్తింపజేయడం లేదు. ఇంజనీరింగుకు వర్తింపజేయడం లేదు. **Textiles** కు వర్తింపజేయడం లేదు. అధ్యక్షా, ఈ ప్రావిడెంటు ఫండు ఆక్టు చాలా **industries** కు ముఖ్యంగా- **Electricity, Engineering, Textile** కు వర్తింపజేయాలి. విద్యుచ్ఛక్తి శాఖ మన ప్రభుత్వంక్రింద నడచుచున్న వ్యవస్థ. దాదాపు 20 వేలమంది పని చేస్తున్నారు. కాని వారికి యీ సదుపాయాన్ని కలిగించలేదు. ఇంజినీరింగు వర్కు షాప్సు ధవళేశ్వరంలోను, సీతానగరంలోను వున్నవి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద వున్నది. **P. W. D. workshops** బెజవాడలోను, రాజమండ్రీలోను వున్నవి, కాని, అక్కడకూడ దీనిని వర్తింపజేయలేదు.

గుంతకల్లులోని కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ లో కూడ దీనిని వర్తింప జేయవలసివుంది. కాని, అక్కడకూడ దీనిని వర్తింప జేయకుండా ఆలస్యం చేయడం జరుగుతున్నది. ఎందుకు యీవిధంగా జరుగుతున్నదో చూడవలసిన అవసరమున్నదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అంతేగాక, **standing orders** ను కూడా సరిగా అమలు చేయడం లేదు. కొన్ని, కొన్ని రిపోర్టులు చూస్తుంటే తెలుస్తున్నది. **Government concerns** లో **Civil Service Rules apply** అవుతవి.

ఒకొక్కప్పుడు **Civil Service Rules** ను అనువర్తింప చేస్తే ప్రభుత్వోద్యోగులకు ఇచ్చే జీతాలసంగతి వచ్చినప్పుడు అప్పుడు వేరు. ఏదో

casual labour అనో, N. M. R. అనో ఏదో పేరు చెప్పి వేరుచేస్తారు. వారికి Industrial Workers క్రింద రావలసిన హక్కులను గురించి అడిగితే Civil Service Rules అంటారు. ఇప్పటికైనా ప్రభుత్వంవారు ఏదైనా తేల్చుకో గలిగారా ? ఫ్యాక్టరీలలో పని చేసేవారు, పారిశ్రామిక సంస్థలలో పనిచేసే వారు ఇతర రాష్ట్రాలలో Civil Service Rules క్రింద లేకుండా ఉన్న అవకాశాన్ని ఇక్కడవారికి ఎందువల్ల కలుగజేయకుండా ఉంటున్నారో నాకు మాత్రం ఏవిధముగాను బోధపడడంలేదు. అందువల్ల ఈ ప్రభుత్వ వ్యవహారాలు ఇవన్నీ చూస్తుంటే, ఏవిధముగాను సవ్యంగా లేవు అనేది స్పష్టంగా బోధపడు తున్నది. లేబరు విధానంలో ప్రధానమైన మార్పులు రావాలి. 15th and 16th Tripartite Labour Conference లో జరిగిన నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది అనే విషయాన్ని ప్రభుత్వం open గా statement చేస్తే గాని ఈ రోజున కార్మికులకు కనీసం న్యాయం జరగడానికి అవకాశం లేదు. జీతాలను పెంచడంలోనైనా సరే, 15th Tripartite Labour Conference లోని నిర్ణయాలను అమలుజరపడానికి పూనుకుంటారని నేను ఆశిస్తున్నాను. ఒక విషయము చెప్పి ముగిస్తాను. అధ్యక్షా, ఈ రోజున గవర్నమెంటు ప్రెస్‌లో కొన్ని వేలమంది పనిచేస్తున్నారు. వారి పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని అందరికీ తెలుసును. దానికి ప్రభుత్వంపై నిందవేయడమూ అంటే, వేయకుండా సూటిగా వెళ్ళి డైరక్టరును పట్టడానికి అవకాశం లేదు కనుక, ప్రభుత్వానికి కూడా అసహ్యం కలిగించే విధముగా గవర్నమెంటు ప్రెస్సు నడుస్తున్నది. ఏ డిపార్టుమెంటువారు పంపించినా ప్రింటు అయి వస్తుందని నమ్మకం లేదు. మన ప్రశ్నలన్నీ ప్రింటు కాకుండా ఉండే పరిస్థితిలో మనం ఉన్నాం. అనేక రిపోర్టులు ఇతర ప్రెస్సులలో ప్రింటు చేయిస్తూనే ఉన్నాము. Industrial Statistical Information Department నుంచి 1958 లో అచ్చువేయాలని పంపించిన రిపోర్టు ఇప్పటికీ అచ్చువేయలేని పరిస్థితు లున్నాయి. National Employment and Marketing Unit వారు ముఖ్యమైన బోగట్టా అచ్చు వేయవలసినదిగా కోరారు. కొన్ని లక్షల రూపాయలు ఆ డిపార్టుమెంటుమీద ఖర్చుపెడుతున్నాం. అదికూడా అచ్చువేయకుండా ఉన్నారు. గవర్నమెంటు ప్రెస్సుబాగా పనిచేస్తున్నదని ఎవరూచెప్పలేని పరిస్థితిలో ఉంది. ఎందువల్లదానిని వెంటనే సంస్కరించలేకుండా ఉన్నారు ? ఏయే కారణాలవల్ల ఇంత ఆలస్యం జరుగుతున్నది ? అక్కడ కార్మికులను డైరక్టరు పీడించి, అనేకరకాలయిన హింసలకు గురిచేయడం, Over-time wages చెల్లించడంలో అన్యాయము జరుగుతున్నది. Duties వేయడంలో అన్యాయం జరుగుతున్నది. వారి జీతాల విషయంలో చాల అసంతృప్తికరంగా ఉంది. వారికి Wages Grades నిర్ణ యించడంలో అసంతృప్తికరంగా ఉందని వెల్లడిస్తున్నారు. అది వెంటనే పరిష్కా

రము చేయవలసిన అవసర ముందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత **Minimum Wages Board** తొమ్మిది రిపోర్టులను సమర్పించినది. వాటిమీద ప్రభుత్వ వైఖరి ఏమిటి? కొన్ని సమర్పించలేదు. డిసెంబరు ఆఖరులోపల సమర్పించకపోతే కేంద్రప్రభుత్వం పార్లమెంటుద్వారా చట్టాన్ని మారిస్తేనేకాని ఆ రిపోర్టులు చెల్లకుండా పోతాయట. అలాంటప్పుడు ఆ రిపోర్టులను అమలు చేయడములో ప్రభుత్వమువారి ఉద్దేశం ఎమిటి? అమలు చేయబోతున్నారా, లేదా? వీటన్నిటికి మంత్రిగారు సూటిగా సమాధానం చెబుతారనీ, కార్మిక విధానం కార్మికులకు అనుకూలంగా మారుస్తారనీ ఆశిస్తూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

**శ్రీ జి. వెంకటస్వామి (సిరిపూర్ - రిజర్వుడ్):** అధ్యక్షా! కార్మిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన లేబరు డిమాండును నేను ఆహ్వానిస్తూ కార్మికుల సౌకర్యముల గురించి ప్రభుత్వం చేసే ప్రయత్నాలను పరిశీలించడం ముఖ్యం. ప్రభుత్వం ఏ విధముగా చేయాలనో ఆవిధముగా చేయడంలేదని ఇప్పటివరకు మాటలాడిన గౌరవ సభ్యులు చెప్పారు. ఈ అసెంబ్లీలో మేము కూర్చుండి లేబరు డిమాండుపైన మాటలాడాలంటే ప్రత్యేకంగా లేబరు డిమాండే లేకుండాపోయింది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత, మొత్తం దేశంలో ఇతర రాష్ట్రాలలో ప్రత్యేకంగా లేబరు డిమాండు ఉండడంవల్ల కార్మికుల కష్టాలపై చర్చ జరపడానికి అవకాశం అక్కడ ఉంది. ఇక్కడకూడా మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో లేబరు డిమాండుపై చర్చ ఏరోజున వస్తుందోనని కార్మికులు ఆశతో ఉన్నారు. కాని రెండుమూడు సంవత్సరాలనుండి లేబరు డిమాండు మిసిలేనియస్ డిమాండుతో కలిపి ప్రవేశ పెట్టడం జరుగుతున్నది. కాబట్టి కార్మిక మంత్రిగారు వచ్చే సంవత్సరంలో నైనా ప్రత్యేకంగా లేబరు డిమాండు పెట్టవలెనని మనవి చేస్తున్నాను. లేబరు డిమాండుపైన ప్రత్యేకంగా ఒకరోజు చర్చకు కేటాయిస్తే అందరము చర్చలో పాల్గొనగలం. నేను తెలుగులో చెప్పడానికి వీలవడంలేదు. కాబట్టి మంత్రిగారు ఉర్దూలో వినవచ్చు. ఉర్దూలో వినేవాళ్ళుకూడా ఉన్నారు, అందుచేత హిందీలో ప్రయత్నం చేస్తాను.

**శ్రీమతి సి. అమ్మన్నరాజా:** ఇప్పటివరకైనా తెలుగులో చెప్పినందుకు సంతోషము.

**డిప్యూటీ స్పీకరు:** ఎవరో సభ్యులు పేపరు చదువుతున్నారని objection వచ్చింది. సభలో పత్రిక చదవడం మానివేయవలెను.

شری وینکٹ سوامی — مسٹر اسپیکر سر — لیبر منسٹر صاحب نے جو ڈیمانڈ پیش کیا ہے میں اس پر بہت ساری باتیں کہنا چاہتا ہوں - کیونکہ لیبر منسٹر

صاحب ابھی ابھی آئے ھیں۔ بہت سے لیبر پرابلمس تصفیہ طلب ھیں۔ ان لیبر پرابلمس کو سمجھنے کیلئے یہہ صحیح ہے کہ کچھہ وقت لگےگا لیکن انکو ڈپارٹمنٹ سے جو مواد ملنا چاھئے اس کو کلکٹ کر کے صحیح نقشہ سامنے رکھنے سے ڈپارٹمنٹ کوتاھی کرتا ہے۔ مینیجمنٹ اس طرح ورکرس کے ساتھہ وکٹیمائنزیشن کر رھا ہے۔ اسکو روکنے کیلئے گورنمنٹ کی کیا پالیسی ھونی چاھئیے اسکے لئے میں جہاں تک سمجھنے کی کوشش کیا ھوں اور اس کے بعد جس نتیجہ پر پہنچا ھوں وہ یہہ ہے کہ گورنمنٹ کے پاس اس کے لئے کوئی پالیسی نہیں ہے۔

سرپور کے واقعات کے بارے میں ھر ایک کے دماغ میں یہہ بیٹھا ھوا ہے کہ وھاں ورکرس نے غنڈہ پن کیا ہے وھاں جو کچھہ ھوا ہے اسکی ذمہ داری ورکرس پر ہے۔ وھاں ورکرس پر مسلسل ۸ سال سے مار پیٹ ھو رھی ہے۔ انڈسٹری کے مینیجمنٹ کی طرف سے جو زیادتیاں ھوتی رھتی ھیں اس کے لئے گورنمنٹ نے مینیجمنٹ پر کیا ذمہ داری عائد کی ہے۔ ٹرابیونل کے اوارڈ کو تک چھاپنے سے روکا گیا ہے۔ ڈسیشن کو روکا گیا ہے۔ مینیجمنٹ اور لیبر میں جو ڈسپیوٹ ہے اس کے بارے میں لیبر ڈپارٹمنٹ مزدوروں کو سیٹسفائی کرتا ہے اور نہ تو مینیجمنٹ کے غلط طرز عمل کی روک تھام کرتا ہے۔ مسٹر اسپیکر سر— آج اس بات کے کہنے کے لئے مجھے مجبور ھونا پڑتا ہے کیونکہ آج کئی اسیڈنٹ آپ کے سامنے ھیں۔ صنعت نگر میں پروڈکشن میں اضافہ ھوا ہے کاسٹ آپ لیونگ بڑھ رھا ہے۔ لیبر کی طرف سے برابر مطالبہ کیا جا رھا ہے کہ گورنمنٹ کی طرف سے جو اعلان کیا گیا ہے اس کے مطابق ھنمنت راؤ کمیٹی کی سفارشات کو روبعمل لایا جائے لیکن ھنمنت راؤ کمیٹی کے بعد گورنمنٹ نے ایک جو ائینٹ کمیٹی بلائی ہے اسکو عمل میں نہیں لایا گیا ہے اس کے بارے میں لیبر ڈپارٹمنٹ کی طرف سے کیا ایکشن لیا گیا ہے بیالنس شیٹ سے یہہ ثابت ھوتا ہے کہ پروڈکشن میں ففٹی پرسنٹ اضافہ ھوا ہے۔ سنہ ۵۷—۵۸ء میں ۱۵ لاکھہ کا پروڈکشن ھوا تھا اس کے بعد سنہ ۵۸—۵۹ء میں ۲۵ لاکھہ کے پروڈکشن پر ڈیڑھ لاکھہ بونس دیا گیا ہے۔ لیبر اپنے ڈیمانڈس منظور کرانے کے لئے فورس دیرھا ہے۔ جوائینٹ میٹنگ میں بھی مینیجمنٹ آنے سے انکار کرتا ہے۔ مینیجمنٹ کا جب یہہ حال ہے تو مزدوروں کے سنتوش کے لئے لیبر ڈپارٹمنٹ نے کیا اقدام کیا۔ دو یونین لڑ رہے ھیں تو لیبر ڈپارٹمنٹ کے پاس کوئی ایسا قانون نہیں ہے کہ ان دونوں یونینس کا کوئی تصفیہ کرے۔ جب ایک انڈسٹری میں دو یونین آئیں تو الکشن رکھئیے۔ الکشن میں جو بھی آئے اس پر کنسیڈریشن کیجئے۔ اس کے بجائے ایک یونین کی طرفداری کی جاتی ہے۔ ایک یونین کا دو ھزار اسٹرینگتھہ ہے وہ اگر چار سال کیلئے گورنمنٹ

کے پاس ڈیمانڈ کرتی ہے تو آپ کے پاس کوئی قانون نہیں ہے۔ لیبر لیجسلیچر لانے کی ضرورت ہے۔ مینیجمنٹ سے تین چار سال کے لئے اگریمنٹ کر کے مزدوروں کو مجبور کر رہے ہیں اسکی ساری ذمہ داری لیبر ڈپارٹمنٹ پر ہے۔ آنریبل منسٹر صاحب کو آ کر صرف دو مہینے ہوئے ہیں۔ میں یہہ نہیں کہہ رہا ہوں کہ اس عرصہ میں انہوں نے یہہ سب کام کیوں نہیں کر دئے لیکن میرا کہنا یہہ ہے کہ وہ مزدوروں کے سارے مسائل پر غور کریں اور انکو حل کرنے کی کوشش کریں۔ ہم دیکھتے ہیں کہ کنسی لیئیشن آفیسر کنسی لیئیشن کرتے ہیں۔ لیبر آفیسر ٹلیفون کریں تو وہ فوراً آتے ہیں اور اسکا تصفیہ کرتے ہیں ہم نے دیکھا ہے۔ اس طرح کے کنسی لیئیشن چہہ چہہ مہینے چلتے ہیں۔ ان حالات میں کسطرح مزدور لیبر ڈپارٹمنٹ کا سہارا لیکر بیٹھا رہیگا۔

رکشا لیبررس کا بھی کوئی تصفیہ نہیں ہو رہا ہے۔ میں پندرہ سال سے کام کر رہا ہوں۔ سب سے بڑا فالٹ لیبر ڈپارٹمنٹ میں ہے۔ وہ اپنے طرز عمل سے مزدوروں میں بےچینی پیدا کر رہا ہے میں یہہ کہنے پر مجبور ہوں کہ وہ افیشینٹ نہیں ہے۔ وہاں اخبار والوں کو بھی کچھہ کہنے کا موقع نہیں ملتا ہے۔ کہا جاتا ہے کہ مزدوروں میں غنڈہ ایزم آ رہا ہے۔ ہم کہتے ہیں کہ آپ مسائل کو صحیح طور پر ڈیل نہیں کر رہے ہیں۔ ایک وہ زمانہ تھا کہ لیبر ڈپارٹمنٹ کے آفیسر مینیجمنٹ سے چائے پینے سے تک انکار کرتے تھے۔ لیکن آج اس کے خلاف عمل ہے۔ یہہ میرا کوئی غلط وچار نہیں ہے بلکہ آنکھوں دیکھا ہوا حال ہے۔

یہہ بات ہم اپنے دل و دماغ میں رکھکر بیٹھے تھے کہ مزدوروں کی طرف سے جو الکٹ ہوکر آئیںگے وہ مزدوروں کی ذمہداری لیںگے یہہ ایک فیکٹ ہے جسکو میں منسٹر صاحب کی توجہہ میں لانا چاہتا ہوں۔ غور کیجئے کہ سنہ ۱۹۵۵ء تک کتنے ڈسپیوٹ آئے تھے اور سنہ ۱۹۵٦ء کے بعد سے کتنے ڈسپوٹ آئے ہیں۔ یہہ چیز منسٹر صاحب دیکھیں۔ اوس وقت کنسی لیئیشن فیل ہو تو غور ہوتا تھا لیکن آج نہیں ہو رہا ہے۔ (گھنٹی بجائی گئی)۔

مسٹر اسپیکر سر — یہہ ساری باتیں میں لیبر ڈپارٹمنٹ کے تعلق سے منسٹر صاحب کے علم میں لانا چاہتا ہوں۔ اس کے بعد گورنمنٹ انڈسٹریز کی طرف آؤنگا (گھنٹی بجائی گئی)

*Mr. Dy. Speaker:* I have given you 10 minutes more.

شری وینکٹ سوامی — مسٹر اسپیکر سر — لیبر ورکس پابندی کیلئے بنائے گئے ہیں لیکن دیکھا یہہ جا رہا ہے کہ مینیجمنٹ اور گورنمنٹ انڈسٹریز میں کوئی پارٹیسیپیشن نہیں ہے۔ گورنمنٹ کی طرف سے ایسا کوئی قدم اٹھانا چاہئے جس سے ورکرس اور مینیجمنٹ میں پارٹیسیپیشن پیدا ہو۔

ناگارجونا ساگر میں ورکرس مصیبت کی زندگی گذار رہے ہیں۔ کہا جاتا ہے کہ وہاں کے ورکرس غنڈے ہیں وہ غنڈا ایزم کر رہے ہیں۔ میں صاف طور پر گورنمنٹ سے یہہ کہنا چاہتا ہوں کہ لیبر ڈپارٹمنٹ کی طرف سے کسی لیبر آفیسر کو وہاں بھیجکر حالات معلوم کئے جائیں کہ ورکرس کی ذمہ‌داری ہے یا مینیجمنٹ کی۔ دیکھا جائے کہ وہاں ایکسی‌ڈنٹ کتنے ہو رہے ہیں۔ ایکسیڈنٹ کے بعد کمپنزیشن لینے کے لئے انکو چھہ چھہ مہینے پھرنا پڑتا ہے۔ ان حالات کو دور کرنا ضروری ہے۔ میں منسٹر صاحب سے خواہش کرونگا کہ ان حالات کی چھان بین کر کے جلد ان لوگوں کو کمنزیشن دلائے جائیں۔ یہی حال ناراثن گوڑہ گورنمنٹ انڈسٹری کا ہے۔ وہاں کے ویجز بہت کم ہیں۔ بونس دینے کے تعلق سے بھی ابتک گورنمنٹ نے کوئی توجہہ نہیں کی۔ ان کے ویجس اور بونس کے مطالبہ پر جلد غور کیا جانا چاہئے۔ اسی طرح اگریکلچرل لیبر کے ڈیمانڈ بھی ٦ سال سے پنڈنگ میں ہیں۔ چھہ روپیہ کے اضافہ کا وعدہ کیا گیا تھا لیکن اب تک یہہ وعدہ بھی پورا نہیں کیا گیا ہے۔ منسٹر صاحب اس طرف بھی توجہہ کریں (گھنٹی بجائی گئی) اور جلد از جلد مزدوروں کے مسائل کو حل کرنے کی کوشش کریں۔

آلوین فیکٹری کی یونین اور ورکرس وغیرہ پر الزامات لگائے جاتے ہیں۔ کہا جاتا ہے کہ آئی۔ ین۔ ٹی۔ یو۔ سی کے لوگ نہایت غنڈہ گردی کرتے ہیں ایسے الزامات لگائے جاتے ہیں۔ میں منسٹر صاحب کی توجہہ آلوین میٹل ورکس، اسبسٹاس، کوہ نور گلاس فیکٹری، بروک بانڈ ٹی، گھٹکیسر کی طرف لیجانا چاہتا ہوں۔ سرپور میں تھوڑی بہت گڑبڑ ہوئی اس کے بعد جتنے یونین آئی۔ ین۔ ٹی۔ یو۔ سی۔ کے ہیں ان پر الزامات لگانے والوں سے پوچھنا چاہتا ہوں کہ اس نے کیا کیا ہے۔ گورنمنٹ وہاں کے حالات پر کیا ایکشن لے رہی ہے۔ سرپور میں آئی۔ ین۔ ٹی۔ یو۔ سی۔ کے پریسیڈنٹ کو ارسٹ کئے ہیں۔ اسیطرح آلوین میں بھی گڑبڑ ہوئی لیکن وہاں کے مینیجمنٹ کو ارسٹ نہیں کیا گیا ہے۔ میں منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ جہاں کہیں بھی وہیالنس کیا جائے جو بھی کریں انکو ارسٹ کرنا چاہئے۔ وہاں کے ورکرس کو ارسٹ کیا جاتا ہے تو مینیجمنٹ جاکر چھڑاتا ہے اسلئے کہ مینیجمنٹ پر اسکی ذمہ داری ہے وہ منسٹر صاحب کے پاس آکر ریپریزنٹیشن کرتا ہے۔ ہر جگہہ یکساں عمل ہونا چاہئے اس طرف میں منسٹر صاحب کی توجہہ مبذول کرانا چاہتا ہوں۔ آخر میں اتنا کہتے ہوئے ختم کرونگا کہ آلوین اور اسبسٹاس میں پروویڈنٹ فنڈ کی رقومات غبن کیگئی ہیں وہاں کے مینیجمنٹ کو پراسکیوٹ کرنا چاہئے لیکن اس پر ایکشن نہیں لیا گیا ہے۔ اس لئے کہ وہ سرمایہ‌دار ہیں وہ زندہ رہنے کا حق رکھتے ہیں۔ اگر ورکرس ایسا کریں تو انکو جیل پہنچنا

پڑتا تھا۔ مگر مینیجمنٹ کے ساتھہ ایسا سلوک نہیں کیا جاتا۔ آج گورنمنٹ کی طرف سے نوٹس دینے کے باوجود مینیجمنٹ یہہ سمجھتا ہے کہ گورنمنٹ کچھہ نہیں ہے وہ کچھہ نہیں کر سکتی۔ جو کچھہ ہیں ہم ہیں۔ ہمارے پاس پیسہ ہے۔ اسی واسطے ورکرس کو نقصان ہو رہا ہے۔ منسٹر صاحب چونکہ حال حال میں آئے ہیں اس لئے انکے سامنے یہہ مسائل رکھنا چاہتا ہوں۔ مین یہہ چاہتا ہوں کہ لیبر ڈپارٹمنٹ کی ملوں میں جو مسائل ہیں وہ آپکے سامنے آجائیں۔ کوڈ آف ڈسپلن کی باتیں کرتے ہیں مین آنریبل منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں کہ چار ورکرس کو نکال کر آٹھہ مہینے ہو گئے ہیں وہ لوگ بھوک ہڑتال بھی ختم کر دئے ہیں اس کے باوجود مینیجمنٹ نے کیا کیا اور آپ نے اس کے خلاف کیا ایکشن لیا ہے۔ مینیجمنٹ کوڈ آف ڈسپلن کا لحاظ نہ رکھے تو اس کو پوچھنے والا کوئی نہیں ہے۔ لیبر ڈپارٹمنٹ کا اگر یہہ رویہ رہے تو مجھے یقین ہے کہ آندھرا پردیش کے مزدوروں کو زندہ رہنے اور یونین کو آگے بڑھنے کے کوئی مواقع حاصل نہ ہونگے۔ مزدوروں کو آئے دن مختلف تکالیف ہو رہی ہیں وہ ان تکالیف کو کب تک برداشت کریں مین اس فلور سے پوچھنا چاہتا ہوں کہ گورنمنٹ اس پر کب غور کریگی تاکہ ان ورکرس کا دکھہ درد دور ہو اور کوئی مناسب نتیجہ نکلے۔

آخر میں رکشاؤں کا مسئلہ آپ کے آگے رکھنا چاہتا ہوں۔ یہاں ۲۰ هزار رکشا ہیں۔ ایسے رولس یہاں چلائے جاتے ہیں جو پورے هندوستان میں کہیں نہیں ہیں باضابطہ طریقے سے رشوت لی جاتی ہے۔ مین هندوستان میں تقریباً سب جگہہ گیا ہوں دلی، ناگپور وغیرہ کہیں ایسے رولس نہیں ہیں۔ یہاں کے رکشا ڈرائور چوری سے لائیسنس لے رہے ہیں۔ کئی مرتبہ مطالبہ کیا گیا کہ ان محنت کش مزدوروں کیلئے ولفیر سنٹر قائم کئے جائیں لیکن توجہہ نہیں کیگئی۔ یہاں پانچ هزار اونر ہین اور تقریباً ایک لاکھہ لوگوں کی زندگی کا آدھار رکشا پر ہے وہ رکشا کی آمدنی سے اپنی زندگی بسر کرتے ہین۔ وہ اسی آمدنی پر زندہ ہیں۔ رکشا ڈرائیورس کا یہہ حال ہے کہ وہ رکشا چلاتے چلاتے بیہوش ہو جاتے ہیں لیکن انکا پوچھنے والا کوئی نہیں ہوتا۔ اس لئے انہیں هلتهہ اسکیم کے ذریعہ سہولتیں پہنچانا چاہئے ان کے لئے ولفیر سنٹر قائم کئے جانے چاہئیں۔ (گھنٹی بجائی گئی) مجھے جو وقت دیا گیا اس میں مین جسقدر مسائل پیش کر سکتا تھا کیا اور بہت سے مسائل ہیں مگر چونکہ مین کافی وقت لے چکا ہوں اس لئے مجھے جو وقت دیا گیا ہے اس کے لئے اسپیکر صاحب کا شکریہ ادا کرتے ہوئے اور منسٹر صاحب سے یہہ آشا رکھتے ہوئے کہ جو باتیں مین نے آپ کے سامنے رکھی ہیں ان پر غور کریں اور ان مشکلات کو حل کرنے کی کوشش کریں کیونکہ مین نے جو باتیں

آپ کے سامنے رکھی ہیں ان میں سچائی ہے - مجھے امید ہے کہ مسٹر صاحب ان مسائل پر غور کرینگے اور ان کو حل کرنے کی کوشش کرینگے - اتنا کہتے ہوئے میں اپنی تقریر ختم کرتا ہوں -

*శ్రీ బి. జి. ఎం. ఎ. నరసింగరావు (కణితి) : అధ్యక్షా, వ్యవసాయశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ చిల్లరమల్లర డిమాండ్లలో పెద్దపద్దుకు సంబంధించి కార్మికుల డిమాండును నేను బలపరుస్తున్నాను. అయితే కార్మికమంత్రిగారికి సుహృద్భావంతో కొన్ని సూచనలు ఇవ్వాలని అనుకుంటున్నాను. వాటిని తిరిగి వారు కూడ సుహృద్భావంతోనే ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. అధ్యక్షా, పారిశ్రామికయుగంలో తృతీయ పంచవర్ష ప్రణాళికకొరకు లెక్కలు తయారు చేస్తున్నారు. మొదటి ప్రణాళిక జరిగిపోయింది. అట్లాగే రెండవది కూడ ఇంకొక సంవత్సరములో పూర్తి అవుతుంది. ప్రతి ప్రణాళికలోను plan periods అని పెట్టుకుంటున్నారు. అయితే production సంవత్సరమునకు ఎంత ఉండాలి ? పంచదార ఎంత ఉండాలి ? వస్త్రాలు ఎంత ఉండాలి ? ఇతర ఉత్పత్తులు, బొగ్గు వగైరాలు ప్రజలకు అవసరమైనవి ఎంతెంత ఉండాలి ? ఉక్కు ఎంత ఉండాలి? ఈ విధముగ ప్రతి ఒక్క దానికి ఒక్క period అంటూ ఉన్నది. Plan period లో production హెచ్చు చేయుటకు plan లో కేటాయింపు చేశారు. ప్రతి ఒక plan programme కోసమున్నూ ఒక phased advancement అంటూ ఉన్నది. అయితే ఉత్పత్తి మాత్రము అధికము చేయమని అన్నారు. పనులు చేయాలి. ఉత్పత్తి అధికము కావాలి. దీనిని నిలబెట్టాలి. దీని పురోగమనానికి తోడ్పడాలి. ఇవి అన్నీ జరపాలని నినాదాలు బాగానే ఉన్నవి. అయితే కార్మికులకు ఏ విధముగ plan ఉన్నది ? ఈ విషయములో కార్మికులకు ప్రభుత్వము చేసేది ఏమిటి ? వాటిని అభివృద్ధికి తీసుకుని రావటానికి plan లో ఏమి ఉన్నది? plan లో దీనిని గురించి clear గా ఏదైనా ఉన్నదా? దీనికి policy అంటూ ఏమైనా ఉన్నదా ? వేతనాలు వృద్ధిచేయటానికి ఏదైనా ఒక standard policy అంటూ ఉన్నదా ? వారి జీవిత ప్రమాణము వృద్ధి చేయటానికి ఏమేమి ఏర్పాట్లు చేస్తున్నారు ? ఇవి అన్ని తీవ్రమైన సమస్యలు. వీటిని ప్రభుత్వము పరిష్కరించవలసి ఉన్నది. వీటిని గురించి ఆలోచించటానికి ఏదైనా పథకమును ప్రభుత్వము నిర్ణయించినట్లు కన్పించదు. జీవనవ్యయం చూస్తే రోజు రోజుకు పెరిగిపోతున్నది. జీవితప్రమాణము అభివృద్ధి చెందడము దేవుడే ఎరుగును. ఖర్చులు చూస్తే అంతులేకుండా పెరిగిపోతున్నవి కరువు ఎంత వేగముగ పెరిగిపోతున్నదో, అంత proportion లో కార్మికుల కరువు భత్యము కూడ పెంచుతున్నారా ? అంటే లేదే! పూర్వకాలములో జీవిత ప్రమాణను నూటికి నూరు అంటే, ఈనాడు నూటికి 75 మాత్రమే అవుతుంది.

కసుపు ఎంత పెరిగిందో అంతవరకైనా తగినంత కరువుభత్యం అధికము చేయ లేదుగదా! ఇది ఒక policy క్రింద ఎందువల్ల చేయకూడదు? అన్నింటిని అధికము చేయటానికి ప్రభుత్వానికి డబ్బు ఉన్నప్పుడు, పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మించటానికి డబ్బు చేకూర్చుకోగలిగినప్పుడు, పరిశ్రమలలో పనులు చేసే ప్రజలకోసమైన కొంత డబ్బు కేటాయించటానికి అవకాశము లేకపోతే posterity సంగతి ఏమిటి? రాబోయే generation కోసము కోట్లకొలది డబ్బు ఖర్చు చేస్తున్నామని అంటున్నారు. అయితే ఉన్నవారి సంగతి ఏమిటి? ఎప్పుడో ఏదో ఫలితము వస్తుందని ఖర్చు చేస్తూపోతే, ఇప్పుడు ఉండేవారు అందాకా suffer అవుతూ ఉండవలసిందేనా? Policies అన్నీ జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయించవలసి ఉంటుంది. ప్రభుత్వము ఏదో ఒక policy ని follow అవుతున్నప్పుడు ఏమి చెబుతున్నాము? దేశాన్ని అభివృద్ధి చేస్తున్నా మంటున్నారు. రాబోయే కాలములో దేశములోని ప్రజలు సుఖముగ జీవించటానికి అభివృద్ధి కార్యక్రమములు చేస్తున్నామని అంటున్నారు. అయితే ప్రస్తుతము ఉన్న generation విషయము "produce and perish" అంటే ఉత్పత్తి చేయండి, చావండి అన్నమాటేనా? దీనినిబట్టి ప్రభుత్వము ఏవిధముగ ఉత్పత్తిని అధికము చేయగలదు? ఏరిచేత పనులు చేయించుకుంటూ వారి భాగ్యోదయమును గురించి గమనించకుండా ఉండడము సాంఘికన్యాయమేనా? కాబట్టి ఈ ప్రశ్నలు అన్నీ వస్తున్నవి గనుక, వీటినిగురించి ప్రభుత్వము తీవ్రంగా ఆలోచించవలసి ఉన్నది ఇది చాలా పెద్ద సమస్య. ప్రభుత్వము వీటినిచూచి భయపడుతున్నారు ఈ సమస్యలను చూచి భయపడితే, ఇతర సమస్యలు ఏవిధముగ ఎదుర్కొగలరు? వీటిని ఎప్పటికైనా పరిష్కారము చేయవలసిందే, తప్పేదిలేదు. ఈరోజున కాకపోతే రేపటికైనా పరిష్కారము చేయవలసి ఉంటుంది. ఈ సమస్యలు ప్రభుత్వమును వెంటాడుతునే వస్తాయి. జన బాహుళ్యములో కార్మికులు ఎంతమందిఉన్నారు? ప్రభుత్వము తయారుచేసే ప్లానులు దేశములో కొద్దిమందికేనా? పనులుచేసే కార్మికులకు కూడానా? కార్మికుల సమస్యకూడ plan లో ఒక భాగము అవునా కాదా? దేశములో majority section కార్మికులే. ఈ సంగతి ప్రభుత్వం మరచిపోకూడదు. వీరికికూడ కావలసినటువంటి అవసరములు ఎన్నో ఉన్నవి. ఇవి basic factors. వారుచేసే పనికి తగినట్లుగా వేతనాలు కావాలి. కరువుతో జీవితము గడపడము కష్టం. వీరికికూడ ఇతరులతోబాటు గృహవసతి కావాలి. కట్టటానికి గుడ్డకావాలి. విద్య, వైద్య సౌకర్యాలు కావాలి. ఇతరులు వేరు, వీరు వేరు అనే భావము ఉండరాదు. పనిచేసి, పనిచేసి చిట్టచివరకు పనిలోనుంచి విడిచిపోయేటప్పుడు social security అనేది కొంత కలుగ

జేయాలి. ఇవి అన్నీ basic factors. ప్రభుత్వము వీటిని అన్నింటిని ఏవిధము చేయగలదు ? ఏ ఏ రంగములలో ఏవేవి ఎంతవరకు చేస్తే ఈ లాభము కనబడుతున్నవి అనేది ఆలోచిస్తున్నప్పుడు వీరిని గురించి కూడ ఆలోచించవల ఉంటుంది.అయితే, ఇది ఒక Plan ప్రకారం అంటూ జరుగుతున్నట్లు కనిపించుట లేదు. దీనికి ఒక radical approach, scientific approach కావాలి Labour demand, ఇదేదో చిల్లరమల్లర డిమాండు అనే పద్ధతిలో కాకుండ ఈ కార్మికులే మనకు పునాది నిర్మాణం చేసేవారు. దేశసౌభాగ్యానికి తోడ్ప వారు, industrial worker అంటె జీవనాడి అని ప్రభుత్వము ఏనాడై గుర్తిస్తుందో ఆనాడు పరిస్థితులన్నీ బాగుంటాయి. Socialistic సమాజవ నిర్మాణం చేస్తామన్నారు. మరి అది ఈ working class కు కాకపోతే, మరెవ కోసము చేస్తున్నారు. ఎక్కడ ఉంది ఈ socialistic సమాజము ? ముఖ్యంగ private రంగములలో కన్నా ప్రభుత్వ రంగాలలో నురీ conservative r ఉంది. మనం న్యాయస్థానాలు, industrial tribunals పెట్టాము. Privat రంగాలలో పారిశ్రామిక వివాదాలు వస్తే ప్రభుత్వం ఆ tribunal కు ఆ కేస లన్నీ refer చేస్తున్నది. Tribunal ఏవో awards ఇస్తున్నది. ఆ awards లో ఫలానా పనివారికి ఇంత కరువుభత్యం, ఇంత వేతనం ఇవ్వాలని చెప్పుతున్నార ఆ రకంగా పనివారికి ప్రభుత్వరంగాలలో మనము ఇవ్వాలా, లేదా ? మనమ పెట్టిన న్యాయస్థానం, tribunal ఒకతీర్పు ఇచ్చినప్పుడు, ఆ తీర్పు ప్రకారమ మనంమట్టుకు మన పనివాళ్ళకు ఎందుకు ఇవ్వము ? ఆ విధంగా ఇవ్వరే. ప్రభ త్వము అంటె ఒక ideal employer గా మిగతా అందరి యజమానులక ఆదర్శప్రాయంగా ఉంటున్నామని అంటున్నారు కాని అమలులో చూస్తే ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న కార్మికుడు, 10 ఏళ్లు నుంచి పనిచేస్తున్నప్పటికినీ N M.R. అనడమో, workcharged అనడమో లేక temporary అనడమో ఈ విధంగా చెప్పుతున్నారు. Increments అసలే లేవు; temporary, worl charged అనడంవల్ల వాళ్ళకు provident fund గాని ఇతర సౌకర్యాలుగాని లేకపోతున్నాయి. వీళ్ళను temporary గా అనేక సంవత్సరాలు ఉంచడము వల్ల, అతనికి ఎంత నష్టం వస్తున్నదో, భావి ఏ విధంగా దెబ్బతింటుందో ప్రభుత్వం గమనించడములేదు. మనకు కావలసిన పని చేస్తున్నాడు, నిర్మాణాత్మకంగా పనులు చేస్తున్నాడు; దేశ నిర్మాణానికి తోడ్పడుతున్నాడు, గనుక ఇతని కష్ట సుఖములు మనం చూడవలసిన అవసరం వున్నది. మనకొక moral responsi- buility వున్నది. ఆ విధంగా వారికి social security ని create చేసేటటు వంటి aspect ను మనము మరచిపోతున్నాము; అందుచేత ఒక సంవత్సరము పనిచేసిన కార్మికుని, అది construction work కానివ్వండి మరేదైనా కాని

వ్వండి, సంవత్సరము పనిచేసిన తరువాత **permanent** చేయండి. ఆ ప్రాజెక్టు పని అయిపోతుంది అంటారా, అక్కడనుంచి అతనిని **transfer** చేయండి, లేదు అక్కరలేదనుకొంటారా, తీసివేయండి. కాని పనిచేస్తున్నంతకాలమూ,10 ఏళ్లు, 7 ఏళ్లు, 8 ఏళ్లు, పనిచేసినాగాని, ఇంకా **temporary** అనడము, **work charged** అనడం వారికి ఏ విధమైన **increment** లేకపోవడం అంటే చాలా శోచనీయమైన విషయం. మంత్రివర్గం దీనిని జాగ్రత్తగా ఆలోచించి తమ కాలములో నయిసానరే విప్లవాత్మకమైన మార్పులు ప్రభుత్వ రంగములో తీసుకు ఎచ్చినట్లయితే, మనము చాలా ఎక్కువ కృషి చేసినవారము అవుతాము. ముఖ్యంగా భారతదేశం మొత్తానికి, **central level** లో **tripartite conferences** జరుగుతున్నాయి, దాంట్లో యజమానులు, కార్మికులు, ప్రభుత్వం, ఈ ముగ్గురు కూర్చొని కొన్ని నిర్ణయాలు చేస్తున్నారు. వాటిలో కార్మిక వర్గాన్నంతటిని ముందుకు తీసుకుపోయే ఉద్దేశంతో ఏదోఒక **skeleton policy** తయారు చేస్తున్నారు. పోనీ, ఆ **policy** పూర్తిగా చేయకపోయినా కనీసం ఒక **rudimentary sketch** అనా ఇస్తున్నారా? అక్కడ జరిగిన నిర్ణయాలైనానరే మన ప్రభుత్వం ఎంతమట్టుకు అమలు జరిపింది, నిర్ణయాలు చేయగానే చాలదు కదా, వాటిని అమలు చేయాలికదా, మరి అవి అమలుచేయడానికి ఏమిచర్యలు తీసుకొన్నారు? ఇక్కడ **State level** లో **Labour Advisory Board** అనేది పెట్టారు. అందులో ఎక్కువమంది ప్రభుత్వసభ్యులే ఉన్నారు. దాంట్లో కూడా కొన్ని నిర్ణయాలు చేశారు. ఆ నిర్ణయాలను ఏమిచేశారు? ప్రభుత్వము వీటిని **active** గా **pursue** చేస్తేనేగాని, లేకపోతే నిర్ణయాలు నిర్ణయాలుగానే ఉండిపోతాయి. ఇంతవరకు ఆ నిర్ణయాలు మాత్రం అమలు జరగడంలేదు. అందువల్ల ప్రభుత్వం ఈ విషయంలో కార్మికవర్గంపట్ల, **sincere** గా లేదేమో ననే ఒక ప్రబలమైన అభిప్రాయం కార్మికవర్గములో ఏర్పడింది. మనము ఈ అభిప్రాయాన్ని తొలగించవలసిన బాధ్యత ఉన్నది.

ఇక 'participation of workers in management' అని అన్నారు. ఉత్పత్తి అధికం చేయడానికి కృషిచేస్తున్న కార్మికునికి, అతని శ్రమకు తగిన ఫలితం రావడంలేదు. ఆశ్రమ ఫలితమంతా యజమానులే దోచుకొంటున్నారు. ఎంతలాభము వస్తున్నదో తెలియడంలేదు. అందుచేత మేము ఎందుకు పని చేయవలెననే విధంగా కార్మికవర్గము అభిప్రాయ పడుతున్నది. అటువంటి అభిప్రాయాన్ని తొలగించవలసిన అవసరం ఉన్నది. పారిశ్రామికం తాలూకు ఆర్థిక విధానాన్ని **economics of the trade** అవన్నీ పూర్తిగా అవగాహన చేసుకొని ఆ పరిశ్రమలో ఎంతలాభం వస్తున్నదో అది కార్మికునికి తెలియచేయవలసి యుంటుంది. **'Participation of workers in the managements'** అని

ప్రభుత్వము ఒక నిర్ణయంచేశారు. కాని అది అమలు జరగడంలేదు. ఇతర దేశాలు, చాలా progressive nations అవన్నీ అమలు జరిపారు. అక్కడ యజమానులు, ఆ పరిశ్రమలో పని చేస్తున్నటువంటి ship stewards foreman లాంటి కార్మికుల యూనియన్ తాలూకు సభ్యులతో సలహా సంప్రతింపులు జరిపి, పరిశ్రమలో production ఏ విధంగా అభివృద్ధి చేయాలి, ఎంత లాభము పంచుకోవలసినది, ఎంత లాభము మళ్ళీ పరిశ్రమలో మదుపు పెట్టాలి, to be ploughed back into the industry ఈ విషయాలన్నీ కార్మికులలో సంప్రతించి, వారి సలహా సహాయంతో పరిశ్రమలు అక్కడ ఎంతో అభివృద్ధి చెంది ఉన్నాయి. జర్మనీలో పోయిచూస్తే వారు ఏవిధముగా చేస్తున్నది, ఎంత అభివృద్ధి పంథాలో నడుస్తున్నది తెలుస్తుంది. ఈ విషయం గురించి చాల ముఖ్యమైన విషయాలు చెప్పవలసిన అవసరమున్నది. కనుక అధ్యక్షులు దీని చర్చకు అనుమతి ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇతర దేశాలు ఆవిధంగా ఉంటే మనం ఏమో ఆ సిద్ధాంతాలను సూత్రప్రాయంగా అంగీకరించినాము కాని వాటిని అమలు పరవడంలేదు. ప్రభుత్వరంగములో మనకు పరిశ్రమలు ఉన్నప్పటికిని, ప్రభుత్వము ఆమోదించిన తీర్మానాలనే ప్రభుత్వ రంగములోనే అమలు జరపడంలేదు. ఆ సిద్ధాంతాలను ఆమోదించింది కాని వాటిని అమలులో పెట్టటానికి ప్రభుత్వము ఏమి చర్య తీసుకొన్నది? ఇవి detailed గా చూస్తే ప్రభుత్వమే default చేస్తోందా అనే అనుమానము ప్రతివానికి కలుగుతోంది. ఎవరినో అని లాభంలేదు. మనము చేసిన నిర్ణయాలు చిత్తశుద్ధితో మనమే అమలు చేయడానికి చర్యలు తీసుకోకపోతే మిగతా వారికి ఏవిధముగా సలహా యివ్వగలము? విమర్శలకు ఏవిధముగా తాళగలము? ఇది మనము గమనించవలసిన విషయం. Code of discipline అంటే behaviour విషయం ఒక నిర్ణయం తీసుకొన్నారు. పరిశ్రమల యజమానులు ఏ విధముగా నడుచుకోవలెనో కార్మికులు ఏవిధముగా నడచుకోనవలెనో, ఉత్పత్తి ఎక్కువ చేసేందుకు ఏప చర్యలు తీసుకొనవలెనో ఆలోచించి Code of discipline తయారు చేశారు. యజమానులకు కొన్ని 'Do's' కొన్ని 'Donts' కార్మికులకు కొన్ని 'Do's,' 'Donts' ఇది చేయాలి, ఇవి చేయకూడదు అనే సూత్రాలు నిర్ణయించారు. ఇవి ప్రభుత్వముకూడ Potential major Employer కాబట్టి వారికికూడ వర్తిస్తాయి. కాని ప్రైవేట్ రంగంలో అమలుచేయుట గురించి ప్రభుత్వం ఏవిధంగా ప్రయత్నిస్తోందో అదేవిధంగా ప్రభుత్వ రంగంలో ప్రభుత్వం ఏమిచర్య తీసుకొంటోంది అంటే ఏమి తీసుకొనుట లేదు. ప్రభుత్వ రంగంలోతగాదాలు పరిష్కరించడానికి మెషినరీలేదు. గవర్నమెంటు Employer అవడంవల్ల Industrial Disputes Act క్రింద తగాదాలను Industrial Tribunal కు పంపే అవకాశం లేదు. ప్రభుత్వ

రంగంలో ఉండే తగాదాలకు Industrial Disputes Act వర్తించదు. ఆ తగూలు తేల్చడానికి, అది సామాన్యమైన తగూ అయినాసరే, న్యాయంగా కార్మిక పక్షం జరగవలసినది అయినాసరే ప్రభుత్వంలోని Departmental Heads తాముపట్టిన కుందేలుకు మూడేకాళ్లు అనే విధంగా ప్రవర్తించుట జరుగుతోంది. కార్మికుల డిమాండ్సులో న్యాయంఉన్నా, grievance ఉన్నా, Victimisation కేసులు ఉన్నా, ప్రభుత్వం ఏమీ చర్య తీసుకొనుటలేదు. వారికి దయ పుట్టితే చర్యలు తీసుకొంటారు, లేకపోతే లేదు. ఈ ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలలో fear, favour, లేకుండ ఎవరికి అన్యాయం జరిగితే వారికి న్యాయం కలిగించడానికి, వారి తాలూకు కష్టాలు తీర్చడానికి ఒక మెషినరీ లేదు. Conciliation Officer ను పేస్తారు వారు వచ్చి చూస్తారు, మాట్లాడుతారు, వెళ్ళిపోతారు, action ఉండదు. Your demand is justifiable, మీరు చెప్పిన దానిలో న్యాయం ఉన్నది, dismiss చేయడం గాని, పనిష్ చేయడంగాని అన్యాయం అని చెప్పినా action తీసుకోవడం ఉండదు. వీరు యిచ్చిన రిపోర్టును lodge చేస్తారు. Electricity Department లో ఎన్నో కేసులు ఈ విధంగా జరిగాయి. ఏమీ చర్య తీసుకోరు. దాని మీద కార్మికులు సమ్మెనోటీసు యివ్వడం, ఆందోళన ప్రారంభించడం చేస్తారు. ఒక ప్రక్క పారిశ్రామిక రంగంలో శాంతి కావాలని చెబుతారు, సూత్రాలు తయారుచేస్తారు. కాని ప్రభుత్వ అధికారులు వాటిని భగ్నపరస్తూంటే ఎట్లా?

డెప్యూటీ స్పీకర్ : ఇప్పుడు చాల టైము అయిపోయినది. తిరిగి నాలుగు గంటలకు సమావేశం అవుదాము. అప్పుడు continue చేయండి.

*The House then adjourned to meet again at Four of the Clock.*

*The House re-assembled at Four of the Clock.*
*(Mr. Speaker in the Chair)*

శ్రీ బి జి. ఎమ్. ఆర్. ఎ. నరసింగరావు : అధ్యక్షా, తమ అనుమతితో లేబర్ డిమాండ్ మీద నా ఉపన్యాసమును కొనసాగిస్తున్నాను. త్రయిపాక్షిక సమావేశములో పాస్ చేసిన తీర్మానాలు ప్రభుత్వము ఇంతవరకు అమలుజరి పేందు [illegible] ఏమీ చర్యలు తీసుకోలేదని చెబుతూ ఉదయము నా ఉపన్యాసమును ఆపివే[illegible]ను. ఈ కోడ్ ఆఫ్ డిసిప్లిన్ అన్నది పారిశ్రామిక శాంతికి చాలా ముఖ్య[illegible]నది అనేది నిర్వివాదాంశమైన విషయము. అయితే మన ప్రభుత్వ అధి[illegible]ను ప్రయివేటు రంగాలలోని పరిశ్రమల యెడల చూపుతున్న శ్రద్ధ తమ [illegible]ర్యము క్రింద ఉన్న పరిశ్రమల ఎడల ఏమాత్రము చూపటము లేదు. ఇం[illegible] మేజర్ సెక్టర్ అయిన పబ్లిక్ సెక్టార్ కు సంబంధించిన పరిశ్రమలలో

పనిచేస్తున్న అనేక లక్షలమంది పనివారికి యీ కోడ్ ఆఫ్ డిసిప్లిన్ తాలూకు సత్ఫలితాలు అమలుజరగకుండా పోతున్నవి. కాబట్టి ప్రభుత్వము ఒక మిషినరీ వేసి, ప్రయివేటు రంగానికి, ప్రభుత్వరంగానికి మధ్య ఏమీ తేడా లేకుండా, లేబర్ పాలసీ విషయములో పాక్షికమైన దృష్టిలేకుండా, ప్రయివేటు రంగంలో ఏ విధంగా అయితే యజమానుల మీద చర్యలు తీసుకొంటారో, అదేవిధంగా డిఫాల్టింగ్స్ జరిపిన హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్‌మీద, ప్రభుత్వంలో ఉండే రికేలిసిట్రెంట్ ఎలిమెంట్స్‌మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంటుంది ఇది నిర్భయంగా జరిగితే తప్ప పారిశ్రామిక శాంతి అన్నది ఉండటం కష్టము. ఇది చాలా ముఖ్యమైన విషయము. మనము ఒకవైపున పరిశ్రమలు అభివృద్ధి కావాలి, ఉత్పత్తి అధికము కావాలి అని పెద్ద పెద్ద నినాదాలు ఇస్తూ, రెండవ వైపున మనమే పొరపాట్లుచేస్తూ, మన రంగంలో ఉన్న (ప్రభుత్వరంగంలో ఉన్న) పారిశ్రామిక అశాంతికి గల కారణాలను తొలగించకుండా ఉండటము పెద్ద లోపముగా కనుపిస్తున్నది. అది ముఖ్యముగా గమనించవలసిన విషయము. దీనిపైన ప్రభుత్వము తక్షణమే చర్యలు తీసుకొని, యీ కోడ్ ఆఫ్ డిసిప్లిన్‌ను అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు సమానంగా వర్తింపచేయాలని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను. మనకు కష్టము కలిగించే చిన్నచిన్న విషయాలు ప్రభుత్వ ఆధ్వర్యము క్రింద ఉన్న పరిశ్రమలలో జరుగుతూ ఉంటాయి. నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతాను కె. ఇ. ఎమ్ హాస్పటల్‌లో ఒక వార్డ్ బాయి ఉన్నాడు. అక్కడి పనివారంతా తమ కోర్కెల దినం జరుపుకొని ఒక ప్రొసెషన్ తీశారు. "నీవు మార్చి 15వ తేదీన ప్రొసెషన్‌లో ఉన్నావు; నిన్ను ఎందుకు డిస్‌మిస్ చేయకూడదు ?" అని అక్కడి సూపరింటిండెంట్ ఆ వార్డ్ బాయికి డిస్‌మిసల్ మెమో ఇచ్చారు. ఇది ఏ స్టాండింగ్ ఆర్డరు క్రిందకూ రాదు. ఇటువంటి చర్యలకు అక్కడ అంతులంటూ ఉండదు. ఇటువంటి అన్యాయాలు జరుగుతూంటే వీటిని గురించి అడిగేవారు ఉండరు. కన్‌సీలియేషన్ ఆఫీసర్ చెప్పింది కూడ పెడచెవిని పెడుతున్నారు. ఇటువంటివి అనేక ఉదాహరణలు ఉన్నవి. ఇప్పుడు నేను ఒక చిన్న ఉదాహరణ మాత్రమే చెప్పాను. ఇటువంటివి జరగకుండా చూడాలి. ప్రయివేట్ రంగంలో, పబ్లిక్ రంగంలో ఉన్న కార్మికు లందరికీ సమానంగా రక్షణ కల్పించాలి. వారికి సంబంధించిన శాసనాల తాలూకు సౌకర్యాలు కార్మికులందరికీ ఒకేవిధంగా అమలుజరిగేటట్లు చూడ వలసిన బాధ్యత యీ ప్రభుత్వానికి ఉన్నది అని మనవిచేస్తున్నాను. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ గురించి యీ ప్రభుత్వము ఎంతో ఉత్సాహంతో అందరికీ చెబుతుంది. అందరికీ సలహాలిస్తుంది. అనేక మీటింగ్స్‌లో చెప్పటం జరుగుతుంది. కాని, ఏవైతే మనము చెబుతున్నామో, అవి అమలుజరగటములేదు. పారిశ్రామిక శాంతికి ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్ట్ చాలా పునాది వంటిది. పారిశ్రామిక

శాంతి కలిగేందుకు, పారిశ్రామిక తగాదాలు రాకుండా చూసేందుకు ఒక శాసనం తయారు చేశారు. దాంట్లో "సమ్మె కార్మికులు చేయకూడదు , వారు ఏమైనా కోర్కెలు కోరితే, వారు కోరిన కోర్కెలు సమంజసమైనవా, కావా అన్నది పరిశీలన చేసి, వారికి న్యాయం కలిగేటట్లు చూడవలసిన బాధ్యత యీ ప్రభుత్వము పైన ఉన్నది" అని ఉన్నది. ఆ విధంగా ప్రభుత్వము వారికి న్యాయం కలుగచేయవలసిన అవసరము ఉన్నది.

ఉత్పత్తి కుంటువడకుండా, పారిశ్రామిక అశాంతి లేకుండా చేయాలంటే, కార్మికులు లేవదీసే అలజడులను పరిష్కరించుటకు గాను ఒక ట్రిబ్యునల్ ను గాని లేక ఒక మధ్యవర్తి పరిష్కారానికి గాని పంపించాలని ప్రభుత్వ శాసనంలో ఉద్దేశించబడింది అయితే ఈ విధంగా పంపించేందుకు ప్రభుత్వం పరిశీలించి, అవసర మున్నదని తోచేపక్షములో దానిని ట్రిబ్యునల్ కు పంపుతారు లేకపోతే లేదు. ఇలా గాకుండా compulsary arbitration చేస్తాం అంటున్నారు గాబట్టి, తగాదాలు వచ్చిన వెంటనే conciliation గనుక fail ఐతే, వెంటనే వీటిని ట్రిబ్యునల్ కు పంపించే పక్షంలో కార్మికులకు తప్పక న్యాయం కలుగుతుంది అలాగాక, discretion అంటూ ఉపయోగించి కొన్ని తగాదాలు పంపుతాం, కొన్ని తగాదాలు పంపించం, మాకు పంపించవలసిన అవసరంలేదు అనేది పాలసీకి విరుద్ధమైన విషయం. ఈ విషయంలో నిష్పాక్షికంగా ఉండి, "అబ్బాయి నీవు సమ్మె చేయవద్దు, మీ కోర్కెలు సమంజసమా, కావా ? అనే పరిశీలనకొరకు న్యాయస్థానానికి పంపుతున్నాం. వారు చెప్పే తీర్పుకు కట్టుబడి ఉండండి" అని ఒక policy ని ఏర్పాటు చేసుకుంటే-కార్మికులుకూడా మన కోర్కెలన్నీ న్యాయస్థానానికి పోతాయి. న్యాయపరిశీలన జరుగుతుంది. కనుక న్యాయం కలుగుతుంది అనే దృఢవిశ్వాసంతో వారుకూడా ఈ policy కి అనుగుణంగా మెలగడానికి అవకాశం కలుగుతుంది. ఈ విధంగా ప్రభుత్వం తన చేతిలో అధికారాన్ని పెట్టుకొని, ఇష్టంవచ్చినవాటిని పంపిస్తాం, లేనివాటిని పంపించము అనే దృక్పథముతో తన అధికారాన్ని చలాయించే పక్షములో conciliation fail అయిన తరువాత ఆ కేసు adjudication కు పోకపోతే, ఆ కార్మికుల గతి ఏమికావాలి అధ్యక్షా ? అందువలన ఇటువంటి అధికారము మనచేతిలో పెట్టుకోకుండా న్యాయపరిశీలనకు, కార్మికుల తగాదాలన్నీ పంపించవలసిన అవసరము ఉన్నదని మనవిచేస్తున్నాను. Adjudication లో ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంతవరకు ఒక ట్రిబ్యునల్ ఉండేది. హైదరాబాద లో వేరొక Industrial Tribunal ఉండేది. కాని యిప్పుడు ఆంధ్రప్రదేశ్ యావత్తుకు ఒకే ఒక ట్రిబ్యునల్ ఉంది. ఎన్నోవేల తగాదాలు ఆ ట్రిబ్యునల్ ముందుకు పోవడం, వారికి సమయం లేకపోవడంవలన వాట పరిష్కారము

నకు సంవత్సరాలు పట్టడము అనేది ఈ సభలో సభ్యులు వేస్తున్న ప్రశ్నలు, వాటికి వస్తున్న జవాబులను బట్టి తెలుస్తుంది. తగవులున్న వెనువెంటనే పరిష్కార మవుతుంటేనే పారిశ్రామికశాంతి ఏర్పడుతుంది. అలాగాక ఒక తగవు పూర్తిగా పరిష్కారం అయ్యేప్పటికి సంవత్సరాలు పట్టడం, ఈలోగా ఆ తగవుకు అనేక తగాదాలు ఉత్పన్నం కావడం జరుగుతున్నది. తత్ఫలితంగా పారిశ్రామిక అశాంతి పెరిగిపోతున్నది. ఇదంతా న్యాయనిర్ణయంలో జరుగుతున్న కాలయాపన కారణంగా జరుగుతున్నది, అందువల్ల ఈ కాలయాపనను తగ్గించుటకు గాను, ఆంధ్రప్రాంతానికి ఇంకొక ట్రిబ్యునల్‌ను వేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

ట్రిబ్యునల్ అవార్డులని పిలుస్తున్నారు. ఆ అవార్డులు కార్మికులకు లాభసాటిగా ఉంటే, యజమానులు (ఎలాగూ డబ్బుగలవారై ఉంటారు కాబట్టి) తిన్నగా సుప్రీంకోర్టుకు పోతున్నారు. ఇదివరకు అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉండేది దానిని తీసివేశారు కాబట్టి, వీరు తిన్నగా సుప్రీంకోర్టుకు పోతున్నారు. ప్రతి దానికి, కానిదానికి, అయినదానికి హైకోర్టుకుగాని-సుప్రీంకోర్టుకుగాని పోవడం రిట్ వేయడము జరుగుతున్నది. తత్ఫలితముగా కార్మికులకు యింతకుముందు యిచ్చిన నిర్ణయము అమలు జరగకపోవడము, పైగా వీరు డబ్బులేక హైకోర్టులకు, సుప్రీంకోర్టులకు పోలేకపోతున్నారు. క్రింద ట్రిబ్యునల్‌లో వారికి న్యాయము జరిగినా తరువాత కోర్టులకు పోలేకపోవడము చేత ఎన్నో కేసులు పోతున్నవి. అందువలన కార్మికుల పక్షంగా అవార్డు ఎచ్చినట్లయితే, ఆ యజమానులు అప్పీలుచేస్తే, ప్రభుత్వమే కార్మికుల పక్షాన (హైకోర్టు అయితే హైకోర్టు, లేక సుప్రీంకోర్టు అయితే సుప్రీంకోర్టు) ఆ తగాదాలన్నీ ప్రభుత్వమే తీసుకుని వారికి సహాయం చేసినట్లయితే చాలా సౌకర్యంగా వుంటుందని తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇది ముఖ్యమైన సూచన. ఈ సూచనను ప్రభుత్వం తప్పక గమనించవలెనని కోరుతున్నాను.

అధ్యక్షా, మినిమమ్ వేజెస్ ఆక్టు వుంది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముగియనున్న సమయమిది. అప్పటినుండి యిప్పటివరకు మనమింకా మినిమమ్ వేజెస్ స్టేజిలోనే వున్నాం. ఇంక **fair wages** ఎప్పుడు వస్తాయి. **Fair wages** కొరకు ఒక కమిటీని వేశారు. ఈ మినిమమ్ వేజెస్ ఎంతవరకు అమలులో నున్నదో పరిశీలించాలి. **Fair Wages** యింతవరకు రాకపోవడానికి కారణము ఏమిటి? ఎప్పుడు వస్తాయి? పోనీ యీ మినిమమ్ వేజెస్ అయినా అన్ని రంగాలలో నుండే కార్మికులకు వర్తింపజేస్తున్నారా? అంటే సమాధానం లేదు. మొన్న 7 సంవత్సరాల తరువాత, మొట్టమొదటిసారిగా రివిజన్ చేశారు. అంటే 7 సంవత్సరాల వరకు రివిజన్‌యే లేదన్నమాట,

మొట్టమొదట **publish** అయినతరువాత 7 సంవత్సరాల తరువాత రివిజన్ అంటూ మినిమమ్ వేజెస్ కమిటీలను పెట్టారు. కొన్ని కమిటీలు అప్పుడే నిర్ణయాలు చేసినవి. అందులో కొన్ని కమిటీల నిర్ణయాలతో ప్రభుత్వం అంగీకరించింది. ఇంకా కొన్ని కమిటీల తాలూకు నిర్ణయాలు ప్రభుత్వ పరిశీలనలో నున్నవి. 7 సంవత్సరాలు అయినప్పటికి యింకా మినిమమ్ వేజెస్‌లోనే వున్నాం. ఇంకా **fair wages** ఎప్పుడు వస్తాయి ? ఈ మినిమమ్ వేజెస్ కూడా అన్ని రంగాలలో అమలు జరగడంలేదని యింతకుముందే చెప్పాను. వీటిని అమలు జరిపే అధికారం ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటు చేతిలోవుంది. ఇవి ఫ్యాక్టరీస్‌కు పోయేముందు ఫ్యాక్టరీ ఇనస్పెక్టరు వద్దకు నలుగురు కార్మికులను తీసుకువస్తారు. తీసుకువచ్చి, 'ఏమిరా నీకు రు. 1-8-0 లు యిస్తున్నారా ?' అని అడుగుతారు. 'ఇస్తున్నారు బాబూ' అంటారు వాళ్ళు. 'చూశారా మేము **implement** చేశాము' అని వారు చెప్పడం వీరు చూసుకుని పోవడం జరుగుతున్నది. ఈమధ్య మినిమమ్ వేజెస్ కమిటీలో పనిచేస్తూ నేను స్వంతంగా కొంత ఎంక్వయిరీ జరిపాను. నేనుపోయి ఎంక్వయిరీచేసిన చోట్ల **Government publish** చేసిన రేట్లకంటే తక్కువ ఇస్తున్నట్లుగా ఋజువు చేశాను. రీజియనల్ ఫ్యాక్టరీస్ ఇనస్పెక్టరు వున్నారు, **Chairman of the Committee** వున్నారు. వారిముందరే ప్రభుత్వం నిర్ణయించిన మినిమమ్ వేజెస్ వారికి ముట్టడం లేదని ఋజువుచేశాను చర్యమాత్రం తీసుకొనలేదు. అధ్యక్షా ! ఏమైనా అంటే, అమలు జరగడము చాలాకష్టము, వీళ్ళు సరిగా **statements** ఇవ్వరు, అని **evasive** గా జవాబులు చెప్పడం తప్ప, గట్టిగా మూసైనాసరే వీటిని అమలు జరుపాలనే పట్టుదలతో యీ డిపార్టుమెంటు పనిచేయడం లేదు ఇది చాలా ముఖ్యమైన విషయం.

ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటు యొక్క ముఖ్యమైనపని ఫ్యాక్టరీలలో కార్మికులకు భద్రతకలుగ చేయడం. ఫ్యాక్టరీ సరిగా నడుస్తున్నదా, లేదా అనేది చూడడం, జాయింట్సు, బెల్టుస్ సక్రమంగా వున్నదీ, లేనిదీ తనిఖీ చేయడం, అలాగే ఫెన్సింగ్, లీవర్సు సక్రమంగానున్నదీ, లేనిదీ చూడడం, కార్మికులకు కావలసిన సౌకర్యాలు కలుగజేస్తున్నారా, లేదా అనేవి.

ఈమధ్య ఫ్యాక్టరీలలో జరుగుతున్న ప్రమాదాలు గమనిస్తే యివన్నీ సక్రమంగా చూడటం లేదని తెలుస్తుంది. బెల్టులు సక్రమంగా లేక, సకాలంలో మార్చక, యీ మొదలైన వాటివలన ఈ ప్రమాదాలు తటస్థిస్తున్నవి. అంటే ఇనస్పెక్షన్సు సరిగా లేవన్నమాట. కార్మికులకు అదనంగా పనులు అప్పగించడం జరుగుతున్నది. నేను యీ సందర్భంలో ఒక చిన్న సలహా యిస్తాను. అన్ని రాష్ట్రాలలోను లేబర్ డిపార్టుమెంటుయే వీటన్నిటిని డైరెక్టుగా అమలుచేస్తుంది.

మద్రాసు తప్ప, బొంబాయి, మైసూరు, కలకత్తా, బెంగాల్ అన్ని రాష్ట్రాలు కూడా Implementation of Minimum Wages Act లేబర్ డిపార్టుమెంట్ నిర్వహిస్తుంది. ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటు చూడరు. పైగా అక్కడ అన్ని డిపార్టుమెంట్సు కలిసివున్నవి. ఇక్కడ మాత్రం ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటుకు దీనిని అప్పజెప్పారు. దీనివలన - దురదృష్టవంతుడైన ఫ్యాక్టరీ యజమాని ఎవరయినా వీరికి దొరికితే - 'Show cause, why action should not be taken ?' అని లాంఛనంగా ఒక నోటీసు యిస్తారు.

అంతేకాని conciliate చేసి "తప్పక implement చేయాలి" అని చెప్పే conciliation ఏమీలేదు. నోటీసు ఇవ్వడం ఒక లాయిరును పెట్టడం జరుగుతుంది. ఏదో technical flaw తెస్తారు. అది నాగదు. కార్మికులకు జరగవలసిన న్యాయం జరగడంలేదు. కేసు పోయింది తప్ప కార్మికులకు సక్రమంగా న్యాయం జరగడంలేదు. లేబరు డిపార్టుమెంటుకు అప్పచెబితే dispute raise చేసి usual procedure లో conciliation జరిగి రాజీకివచ్చే సూచన లుండేవి. అదికూడా లేకుండా పోయేది Implementatiou అనేది statutory provision క్రింద show cause notice ఇచ్చి ప్రాసిక్యూషను చేసేద్దాం అనే ధోరణితో కాకుండా stage of conciliation లో implementation చేసే బాధ్యత యజమానులపై ఉండవే విధముగా చేస్తే బాగుంటుంది, ఇతరత్రా కూడా అమలుచేసి చేయదగ్గ చర్యలు తీసుకోడానికి అవకాశం ఉంటుంది. ఈ సూచనను గమనించవలసిన అవసరముంది. Cost of living పెరిగిపోతున్నది. Standard of life ను అభివృద్ధి చేయటానికి పథకాలు వేశారు. Real income పెంచుతామన్నారు. ఎక్కడ real income ను పెంచారు. Cost of living పెరిగిపోతే real incomeను అభివృద్ధిచేయడం ఎక్కడ కుదురుతుంది? Cost of living లోని పెరుగుదలవల్ల వచ్చిన imbalance ను balance చేయడముతోనే సరిపోతుంది. Cost of living పెరిగినట్లు కరువుభత్యము పెరగడము జరిగితే balance అయిఉండేది. ఆ imbalance కి తట్టుకోలేక పోతున్నాము. Real wage ని ముట్టుకోలేక పోతున్నాము. దీనికి ఒక bold policy కావాలి, bold policy తీసుకుని ఏమైనాసరే ప్లానులో చెప్పినట్లు 25% real income ను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఆ విధంగా చేయడానికి concrete measures, fool-proof measures ఏమి తీసుకున్నారు. Jugglery of statistics తీసుకునివచ్చి చూపించి రియల్ ఇన్‌కంను పెంచామని చెప్పడం కాకుండా, 25% రియల్ ఇన్‌కంను పెంచడానికి ఏమైనా పథకం తయారు చేసి ప్రభుత్వం చూపిస్తే సంతోషించి ఉండేవాడను. ఇండస్ట్రీవారిగా వేజ్‌బోర్డులను వేసి 60 నుంచి 65 వరకు ప్లాను పీరియడలో ఫేజ్డ్ ప్రొగ్రాములో ఫలానా

ఇంతింత, రూపాయో అర్థరూపాయో చొప్పున వేజ్ స్ట్రక్చరు పెరుగుతుందని పథకంవేస్తే దానిమీద ప్రొసీడుకావడానికి అవకాశం ఉంటుంది. ఒక ప్లాను లేకుండా అల్లరిచేసి స్ట్రయికులు చేసి అశాంతిని లేవదీసి ప్రొసెషన్లు తిరిగిన తరువాత ప్రభుత్వం 'an act of grace' క్రింద కరువుభత్యం అయిదు రూ.లు ఇవ్వవచ్చునని చెబితే ఏమి బాగుంటుంది, అధ్యక్షా, సైంటిఫిక్ గా ప్లానుప్రకారం "మీరు ఉత్పత్తి చేస్తున్నారు మిమ్మల్ని మరచిపోలేదు. మీరు ముందుకు వెళ్లండి, పనిచేయండి, మీకు సౌకర్యములు కలుగజేయడానికి బాధ్యత తీసుకున్నాం" అని కార్మికునికి హామీ, ఆత్మవిశ్వాసముకలిగేటట్లుప్రభుత్వపాలసీఏర్పాటుచేస్తే వుయ్ కెన్ వర్క్ వండర్స్, ప్రొడక్షను డబుల్ అప్ అవుతుంది. అవకాశవాదులు, వదితరవాదులు మనలను వేలుపెట్టి చూపించడానికి అవకాశము ఉండదు. ఇది మాత్రము చాలముఖ్యమైన విషయిము. వేజ్ స్ట్రక్చరును రివైజ్ చేయడానికి ఏమీ ప్లానులేదు. అల్లరిచేస్తే అడ్జూడికేషనుకు పోవడము అడ్జూడికేటరు తీర్పు చేసే దానిని అమలు చేయడం, దానివల్ల ఒక ఇండస్ట్రీకి ఒకలాగ ఉంటుంది. ఇంకో ఇండస్ట్రీకి ఇంకోలాగ ఉంటుంది. ఒక ప్లానూ పొత్తూ లేకుండా అడ్డదిడ్డంగా ఉంటుంది. ఈ విధముగా ఉంటే మనము ప్రోగ్రెస్ సాధించలేము. నిర్మాణాత్మకమైన దృక్పథం ఏర్పరచుకోవాలి. "ఈ అయిదు సంవత్సరాలు యీ విధముగా చేస్తాము. ఈ ఈ పరిశ్రమలలో ఉండేవారికి ఇండ్లు కడతాము లేక యజమానులచేత కట్టించుతాము; ఈ విధముగా ప్రావిడెంటు ఫండు అమలు చేస్తాము. గ్రాట్యూటీ బోనస్ స్ట్రిక్చరు యీ విధముగా ఉంటుంది, ఫేజ్డ్ ప్రోగ్రాము ప్రకారము బేసిక్ వేజ్ 100 రూపాయలు ఉంటుంది; ఇన్ని ఇండ్లు కట్టించి ఇస్తాం" అని ఒకప్లాను వేస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇక ఇండస్ట్రియల్ హౌసింగ్ గురించి చెప్పాలి. స్టేటు హౌసింగ్ కడుతున్నారు. ఎక్కడ కార్మికులు ఉండరో అక్కడ కడుతున్నారు. అందుచేత అవి ఖాళీగా ఉంటున్నాయి. బెజవాడలో ఒక కాలనీ కట్టారు. కార్మికులకు దగ్గరగా లేక పోవడంవల్ల కార్మికు లెవరూ దిగడంలేదు. కార్మికులు కానివారికి ఉపయోగ పడుతున్నాయి. అదేవిధముగా విశాఖపట్టణంలో ఇండస్ట్రియల్ హౌసింగ్ కాలనీ కట్టబోతున్నారు. ఎక్కడ కడుతున్నారు? ఊరవతల మలకాపురం అవతల కడుతున్నారు. అక్కడ షిప్ యార్డు కాల్టెక్సు, ఆ రెండు యూనిట్లకు సొంత హౌసింగ్ స్కీములున్నాయి. ఊరిలో ఉండే అనేకవేలమంది కార్మికులకు ఇండ్లులేక స్లమ్సులో నివశిస్తున్నారు. ఊరిలో ఇండస్ట్రియల్ హౌసింగ్ స్కీము ఏర్పాటు చేసిఉంటే సదుపాయముగా ఉండేది. జాగా దొరికిందికదా అని జాగా దొరకడమే ప్రధానంగా కడితే ఎవరికి అనుగుణంగా ఉండదు, సంతృప్తి ఉండదు, సదుపాయం కలుగదని చెబుతున్నాను. అందుచేత ప్రభుత్వం దీని విషయంకూడా గమనించాలని మనవి చేస్తున్నాను.

*శ్రీ ఎన్. రాములు (బ్రాహ్మణతర్ల) అధ్యక్షా, మనం ఈనాడు 'అదీ-ఇదీ' అనే పద్దుగురించి చర్చిస్తున్నాం ఈనాడు దేశం అభివృద్ధి కావాలంటే పరిశ్రమలను ఎక్కువగా నెలకొల్పుకొని వ్యవసాయ పరిశ్రమనుకూడా అభివృద్ధి చేసుకుంటే గాని మనం ముందుకు పోలేమని అంటున్నాము. అయితే పరిశ్రమలను నెలకొల్పడానికి మనకు capital అవసరం. విదేశ మారక ద్రవ్యం లభించకుండా ఉందని చెబుతున్నాము. పరిశ్రమలకు కేపటల్ ఎంత అవసరమో లేబరు కూడా అంత అవసరమని చెప్పక తప్పదు. అట్టి లేబరుకు తగు రీతిగా ప్రోత్సాహం ఇచ్చి ముందుకు పోతే ఇప్పుడున్న పరిశ్రమలను ఇంకా అభివృద్ధి పరచడానికి ఎన్నో అవకాశాలున్నాయి. కాని ఆ విధముగా యీనాడు ప్రభుత్వము తగుశ్రద్ధ తీసుకోలేదనే విషయము ఇప్పుడు ప్రభుత్వము తరఫున మాటలాడిన వారివల్లనే తెలుస్తున్నది. అందుచేత ప్రభుత్వమువారు కార్మికులకు అన్నివిధాలా సహాయం చేయడానికి ముందుకు రావాలని నేను కోరుతున్నాను. శ్రీకాకుళంజిల్లాలో పలాసాలో జీడిమామిడి గింజల ఫ్యాక్టరీ ఉంది. జీడిపప్పు వల్ల విదేశద్రవ్యం కూడా లభించే అవకాశాలు ఉన్నా మంత్రిగారు ఈనాడు ఇచ్చిన నోట్‌లో జీడిమామిడి గింజల గురించి ఎక్కడా చెప్పలేదు. జీడిమామిడ గింజల ఫ్యాక్టరిలో రెండువేలమంది సంవత్సరానికి తొమ్మిది నెలలు పని చేస్తున్నారు. వారి స్థితిచూస్తే చాల అధ్వాన్నంగా ఉంటుంది. జీడిమామిడి గింజలను కాల్చిన వాటిని పగలగొట్టడం వలన వారి శరీరం, చేతులు, కాళ్ళు జీడై అందవికారముగ, అనారోగ్యకరముగ తయారవుతున్నారు.

జీడిమామిడిగింజల ఫ్యాక్టరీ మన రాష్ట్రములో వున్నదా లేదా అనే ఉద్దేశముకూడ ప్రభుత్వానికి తట్టినట్లులేదు. ఇప్పుడయినా ప్రభుత్వమువారు తగుచర్యలు తీసుకొని, జీడిమామిడిగింజల ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టంఅయినా అమలు జరిపేటటువంటి ఏర్పాటు చేయవలెను. Meternity benefits కూడ వారికి లభించేటట్లు అమలు చేయాలని కోరుతున్నాను. మాజిల్లాలో సాల్టు ఫ్యాక్టరీలు వున్నవి. ఆసాల్టు ఫ్యాక్టరీలలో పని చేసే కార్మికులకుకూడ ఎటువంటి సౌకర్యాలు ప్రభుత్వమువల్ల పొందే అవకాశము లేకుండావుంది. కాబట్టి వారికికూడ తగు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. అన్నివిధాల మాజిల్లా వెనుకబడివుంది. అక్కడప్రజలు పూరి గుడిసెలలో నివాసము చేస్తున్నారు. ప్రతిసంవత్సరము ఎన్నోవేల ఇండ్లు దగ్ధమైపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అక్కడ ఫైరు స్టేషనులను ఎక్కువగా పెట్టించి, పేద ప్రజానీకానికి ఈ అగ్నిప్రమాదాలవలన భయములేకుండా చేయాలని ప్రభుత్వాన్ని అనేకసార్లు కోరాము. ప్రభుత్వము ఇంతవరకు మా జిల్లాయందు ఎటువంటిశ్రద్ధ తీసుకొనలేదని చెప్పడానికి విచారిస్తున్నాను

6 ఫైరు స్టేషన్లను open చేస్తున్నట్లుగా మంత్రిగారు చెప్పారు. ఈ ఆరింటికీ 4 లక్షల రూపాయలు ఖర్చు కాబడతాయి. ఇప్పటికి మన రాష్ట్రములో 37 స్టేషన్లు వున్నాయి. ఈ 6 స్టేషన్లను కొన్ని తెలంగాణాలోను, కొన్ని రాయల సీమలోను, కొన్ని సర్కారు జిల్లాలోను పెడుతున్నారు. సర్కారు జిల్లాలలో చూస్తే పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెంలో ఒక కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రానికి చివరగాయున్న మా శ్రీకాకుళం జిల్లాలో పెట్టడానికి ప్రభుత్వము ఏమాత్రము ముందుకు రాకపోవడము శోచనీయముగా వుంది. ఫైర్ స్టేషన్ల క్రింద ఖర్చు పెట్టడానికి రు. 30,67,200 లు ఈ సంవత్సరము డిమాండులో కోరియున్నారు. మొత్తములో చూస్తే ఇది చాల స్వల్పము. ఈ సంవత్సరము జైళ్ళక్రింద రు 61,04,000 లు ఖర్చుపెట్టడానికి ఉద్దేశించారు. గృహదహనాలవల్ల ఇళ్లులేక అలోలక్ష్మణా అని రోదనచేసే ప్రజానీకానికి ఖర్చు పెట్టడానికి రు 30,00,000 కోరడం చాల శోచనీయముగా వున్నది. వచ్చే సంవత్సరమయినా దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి మా శ్రీకాకుళం జిల్లాలో డివిజనుకు ఒక ఫైరు స్టేషను అయినా ఏర్పాటుచేస్తే ఈ అగ్ని ప్రమాదాల నుంచి రక్షించుకొనడానికి అవకాశాలుంటాయి. గత నెలలో ఈ అగ్ని ప్రమాదమువలన మందశాల గ్రామములో 1000 ఇండ్లు దగ్ధమైపోయాయి. దాని వలన రు 10,00,000 ల నష్టము అక్కడి ప్రజలకు కలిగింది. ఈ సమయము లోనే వర్షాలు పడ్డమువలన వున్నగోడలు కూలిపోయి తల దాచుకోడానికి స్థలముకూడ లేకపోయింది. దీనివలన 5 వేలప్రజలు ఇబ్బందులకు గురికాబడ్డారు. ఇండ్లు లేనివారికి ఇండ్లు కట్టించే ఏర్పాటుచేస్తా మని ప్రభుత్వమువారు చెపు తున్నారు. అది మంచిదే. అగ్ని ప్రమాదంవలన ఇండ్లు పోయినవారికి రు 30 లు సహాయము చేస్తున్నారు. ఈ రు. 30 లు ఎందుకు పనికిరాదు. మామూలు వెదురు కొనుక్కోడానికి కూడ చాలదు. ఎక్కువ సహాయం చేయకపోయినా వారికి కావలసిన డబ్బును అప్పుగా అయినా ఇచ్చి 20 వాయిదాలలో తీసు కొనే ఏర్పాటుచేస్తే బాగుంటుంది మందశాల గ్రామములోవున్న ఆ 1000 ఇండ్లు వారికి ఒక్కొక్కరికి కనీసము రు 300 ల చొ॥న అప్పుగా ఇచ్చి 20 సంవత్సర వాయిదాలలో తీసుకొంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. లేకపోయినట్లయితే 6 మాసాలవరకు కూడ గృహ నిర్మాణం చేసుకొనే స్తోమత వారికి కలిగే అవకాశముండదని భావిస్తున్నాను. **Women Welfare Demand** లో రు 3,78,000 లు కోరబడింది. ఇందులో **homes for beggars** కూడ వుంది. మొత్తములో రు 20,000 మాత్రమే ఆహారముక్రింద ఖర్చు పెడుతోంది. తక్కినది **staff** క్రింద ఖర్చుపెడుతున్నాము. ఆ మొత్తం సరిపోదు. ఈ **beggar homes** ను వెనుకబడిన ప్రదేశాలలో ఇంకా ఎక్కువగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ అవకాశ మిచ్చినందులకు అధ్యక్షులవారికి ధన్యవాదా లర్పిస్తూ విరమిస్తున్నాను.

شری ٹی۔ انجیا ۔ جناب صدر ۔ آج لیبر کے ڈیمانڈس پر بات چیت ہو رہی ہے۔ اس ڈیمانڈ کو مسیلینیئس آئٹم (Miscelleneous Item) کے تحت رکھا گیا ہے۔ اس پر کافی ممبرس نے پروٹسٹ کیا۔ لیبر کو آج ساری دنیا میں نہایت اہمیت دیجاتی ہے۔ لیکن ہماری حکومت نے اسکو کوئی اہمیت نہ دیتے ہوئے مسیلینیئس آئٹم کے تحت رکھہ دیا ہے۔ یہہ کوئی اچھی بات نہیں ہے۔ انڈسٹریز کے سلسلہ میں ہم کافی بیك ورڈ ہیں۔ سنٹرل گورنمنٹ بھی انڈسٹریز کے سلسلہ میں ہمارے اسٹیٹ کو مسیلینیئس آئٹم کے تحت رکھتی ہے۔ لیبر کے جو منسٹر صاحب ہیں وہ نئے ہیں۔ وہ دل کے تو بہت اچھے آدمی ہیں لیکن لیبر کے کیا کیا مسائل ہیں وہ غالباً اچھی طرح واقف نہیں ہیں۔ لیبر کے سلسلہ میں ہمارے سامنے دو اہم مسائل ہیں ایك تو پرائیویٹ سکٹر کا مسئلہ دوسرے پبلك سکٹر کا مسئلہ۔ پبلك سکٹر میں جو مزدور ہیں اون پر کافی ظلم ہوتا ہے۔ میں سرمایہ‌داروں کی سپورٹ نہیں کر رہا ہوں لیکن یہہ ضرور کہونگا کہ حکومت کے جو ملازمین ہیں اون پر کافی مصیبت آتی ہے۔ مین نے حال ہی میں ایك نوٹس دیکھی جو کے۔ای۔ یم۔ ہاسپٹل کے ورکرس کو دیگئی ہے۔ وہاں کے ورکرس پروسیشن نکالنا چاہتے تھے تو وہاں کے سپرنٹنڈنٹ صاحب نے کہا کہ اگر وہ پروسیشن نکالینگے تو ڈس مس کر دئے جائینگے جب گورنمنٹ میں کام کرنے والوں کے ساتھہ یہہ برتاؤ ہوتا ہے تو پھر سرمایہ‌داروں کی جانب سے جو مزدوروں کا خون چوستے ہیں اور بھی زیادہ ظلم مزدوروں پر ہو سکتا ہے۔ آندھرا پردیش میں اور خصوصاً تلنگانہ میں مزدوروں کا جو مومنٹ ہے وہ ذرا مضبوط ہے۔ لیکن اس مومنٹ کو توڑنے کے لئے سرمایہ دار طبقہ خصوصاً برلا انڈسٹریز والے کافی گڑبڑ کرتے ہیں۔ آپ جانتے ہیں کہ بعض انڈسٹریز میں دو دو یونینس ہیں۔ منسٹرس صاحب کی یہہ کوشش ہونی چاہئے کہ ایك صنعت میں ایك ہی یونین ہو۔ اگر ایك صنعت میں دو یونینس ہوں تو مزدوروں کے مسائل کے تصفیہ میں دقت ہوتی ہے۔ اسلئے ایك ہی یونین ہونی چاہئے۔ چاہے وہ انٹك ہو۔ چاہے مزدور سنگھہ ہو یا چاہے کوئی اور یونین ہو۔ اسکے متعلق منسٹر صاحب کی یہہ کوشش ہونی چاہئے کہ سب مزدوروں کی ایك ہی یونین ہو۔ دوسری بات یہہ ہے کہ مزدوروں کیلئے یہہ ضروری ہے کہ انڈسٹریز میں امن قائم رہے۔ مگر آپ جانتے ہیں کہ امپلائرس بہت اڈامنٹ ہوتے ہیں۔ مزدوروں کے سامنے ہمیشہ یہہ سوال رہتا ہے کہ آنے والے تیسرے پلان میں پراڈکشن کو بڑھانے کی ذمہ‌داری مزدوروں پر ہی عائد ہوتی ہے۔ اسٹیل کا پراڈکشن بڑھانا ہو۔ سمنٹ کا پراڈکشن بڑھانا ہو۔ یا ٹکسٹائل ملز میں پراڈکشن بڑھانا ہو غرض کسی بھی انڈسٹری میں پراڈکشن بڑھانا ہو تو اسکی ذمہ‌داری مزدوروں پر ہوتی۔ مزدور یہہ سمجھتے ہیں کہ وہ اگر زیادہ محنت کریں تو پراڈکشن بڑھیگا اور ملك سے غربت دور ہو سکیگی۔ لیکن

مجھے افسوس ہے کہ محنت زیادہ کرنے کے باوجود مزدور کو زیادہ فائدہ نہیں ملتا۔ اس کے برعکس مینیجمنٹ لاکھوں روپیہ کا منافع حاصل کر لیتے ہیں۔ شوگر فیاکٹری میں مینیجمنٹ کو اتنا کمیشن ملتا ہے کہ اون کی سات پشت بیٹھہ کر کھا سکتے ہیں۔ لیکن مزدوروں کو جو کچھہ دیا جاتا ہے وہ سال بھر میں دو یا تین بونس دئے جاتے ہیں۔ آپ غور کر سکتے ہیں کہ اتنی آمدنی میں ایک مزدور اپنا اور بیوی بچوں کا پیٹ کیسے بھر سکتا ہے۔ اس لئے میں یہہ کہونگا کہ مزدوروں کو بھی پرافٹ میں حصہ ملنا چاہئے۔ لیکن افسوس ہے کہ اس سلسلہ میں گورنمنٹ کی کوئی واضع پالیسی نہیں ہے۔ یہہ ضروری ہے کہ انڈسٹری کے منافع میں کم از کم (۲۵) فیصد منافع مزدوروں کو ملنا چاہئے۔ اس سلسلہ میں کئی مرتبہ ڈیمانڈ کیا گیا کہ مزدوروں کو (۲۵) فیصد بونس دیا جائے لیکن گورنمنٹ نے کوئی نوٹس نہیں لیا۔

لیبر ڈپارٹمنٹ کے تعلق سے مین یہہ کہونگا کہ سارے آفیسرس خراب ہیں ایسا تو نہیں کہہ سکتے۔ لیکن اس ڈپارٹمنٹ کی جانب سے جو کام ہوتا ہے وہ نہایت سست طریقہ پر ہوتا ہے۔ جہاں جلد سے جلد قانون لانے کی ضرورت ہوتی ہے وہاں تاخیر کیجاتی ہے۔ ہم دیکھتے ہیں کہ ہر جگہہ آئی-اے-ایس-آفیسرس کو لاکر بٹھایا جاتا ہے۔ چاہے لیبر کمشنر کا پوسٹ ہو چاہے سکریٹری کا پوسٹ ہو۔ مین یہہ نہیں کہتا کہ جو آفیسرس آتے ہیں وہ خراب ہوتے ہیں۔ بلکہ میرا خیال یہہ ہے کہ وہ مسائل کو نہیں جانتے۔ جب کوئی کمشنر لیبر سے متعلق مسائل کو نہیں جانتا تو اس کا نتیجہ یہہ ہوتا ہے کہ ڈپارٹمنٹ سے جو بھی تجویز ہوتی ہے اوس پر ہی وہ فیصلہ کرتے ہیں۔ کبھی کبھی ایسا ہوتا ہے کہ جب اس ڈپارٹمنٹ کی ان افیشنسی بڑہ جاتی ہے تو مزدوروں کو قدم اٹھانا پڑتا ہے۔ بعض لوگ یہہ سمجھتے ہیں کہ مزدور خواہ مخواہ گڑبڑ پیدا کرتے ہیں۔ حالانکہ ایسا نہیں ہے۔ مزدور ہمیشہ یہہ چاہتے ہیں کہ امن اور شانتی سے اون کے ڈیمانڈ پورے ہوں۔ لیکن انڈسٹریز کے مالك ایسا نہیں ہونے دیتے۔ لہذا اسکی ذمہداری مالکوں پر عائد ہوتی ہے۔ ہم اکثر انڈسٹریز کے سلسلہ میں دیکھتے ہیں کہ مالك وہاں کے مزدوروں میں پھوٹ ڈالتے ہیں اور گروپس بنا کر اون میں جھگڑے پیدا کرتے ہیں۔ ایك گروپ کو گرانے کیلئے دوسرے گروپ کو پیسہ دیتے ہیں۔ مزدور طبقہ کی آج حالت یہہ ہے کہ اوس پر چار قسم کے مالك مسلط ہیں۔ ایك تو ہوم منسٹری۔ دوسرے انڈسٹریز منسٹری۔ تیسرے لیبر ڈپارٹمنٹ اور چھوٹے سرمایہ دار۔ اتنے لوگ مزدوروں پر حکومت کرتے ہیں۔ وہ یہہ سوچتا ہے کہ اتنی محنت کرنے کے باوجود۔ اپنا خون پسینہ ایك کرنے کے باوجود مجھے پولس سے ڈرنا پڑتا ہے۔ حکومت سے ڈرنا پڑتا ہے۔ مالك سے ڈرنا پڑتا ہے۔ پھر ایسی صورت میں ہم کیسے اوس سے یہہ امید کر سکتے ہیں کہ وہ پراڈکشن بڑھائیگا۔

اوس میں یہہ وشواس پیدا کرنا چاھئیے کہ وہ اس کارخانہ کا مالک ھے۔ وہ اگر پراڈکشن بڑھائیےگا ملک کو بھی فائدہ پہونچیےگا اور اوس کو بھی فائدہ ھوگا جب تك اوس میں یہہ احساس پیدا نہیں ھوتا تب تك اوس سے یہہ اُمید کرنا کہ وہ پراڈکشن بڑھائیےگا فضول ھے میںیمم ویجس کمیٹی کے تعلق سے مین یہہ عرض کرونگا کہ اس میں خصوصاً اگریکلچرل لیبر کے بارے میں کوئی ذکر نہیں کیا گیا۔ مین منسٹر صاحب سے عرض کرونگا کہ اگریکلچرل مینیمم ویجس کمیٹی کی رپورٹ کو پبلش کرنا چاھئیے۔ بلڈنگ ورکرس کے سلسلہ میں نہ تو اون کے کام کرنے کیلیے گھنٹوں کا تعین ھے اور نہ اون کے ویجس کا تعین ھے۔ مجھے افسوس ھوتا ھے جب مین یہہ دیکھتا ھوں کہ ناگرجونا ساگر اور بعض دوسرے مقامات پر (۴۰) (۴۰) دن کام کرنے کے بعد بھی اون کو تنخواہ نہیں دیگئی۔ اسکے ذمہدار دراصل گتہدار ھیں۔ آج جب ھم سوشلزم کے راستے پر جانے والے ھیں تو پھر یہہ گتہ داری کا سسٹم ختم کردینا چاھئیے۔ جس انڈسٹری میں گورنمنٹ کے (۵۱) پرسنٹ شیرس ھیں وھاں کوآپریٹیو سوسائیٹی بناکر مزدوروں کو مینیجمنٹ میں حصہ دینا چاھئیے۔ اگر گورنمنٹ اس پر عمل نہیں کرتی تو مین سمجھتا ھوں کہ گورنمنٹ کے وعدے صرف باتوں کی حد تك ھی ھیں۔ آندھرا پردیش ایك نئی ریاست ھے۔ مین یہہ کہونگا کہ یہہ نئی ریاست مزدوروں کے معاملے میں دوسری ریاستوں کیلئیے ایك اگزامپل قائم کرے۔ تاکہ دوسرے اسٹیٹ کے مزدور بھی فائدہ اٹھا سکیں۔ اس کے بعد مین یہہ کہونگا کہ مزدوروں مین جو بیچینی ھے اوس کو دور کرنا ضروری ھے۔ لیکن محض انڈسٹریل کورٹس کو کیسس رفر کرنے سے کاروبار نہیں چل سکتے۔ یہہ سمجھنا غلط ھوگا کہ کورٹ میں بھیجنے سے مسائل حل ھو جاتے ھیں۔ جب مزدور محنت کرتا ھے اور محنت کرنے کے باوجود ایك سال تك بھی اوسکی تنخواہ میں اضافہ نہیں ھوتا بلکہ کورٹ میں معاملہ زیر تصفیہ رھتا ھے تو وہ یہہ سمجھتا ھے کہ جب تك کورٹ سے اوارڈ نہیں آتا مین زیادہ کام کیوں کروں۔ لہذا مین یہہ کہونگا کہ ڈپارٹمنٹ کی مشنری ایسی ھونی چاھئیے کہ وہ اس بات پر غور کرے کہ کتنا منافع مزدوروں کو ملنا چاھئیے۔ مزدور یہہ چاھتے ھیں کہ وہ جتنی محنت کرتے ھیں اوتنا ھی منافع اونکو ملے۔

اسکے بعد مین آخر میں ایك بات عرض کرونگا۔ رپورٹ میں یہہ کہا گیا ھے کہ جرنلسٹ ایکٹ کا امپلیمنٹیشن کیا گیا ھے۔ ھمارے سامنے تو کوئی چیز نہیں ھے۔ مین یہہ کہونگا کہ اس کا امپلیمنٹیشن کہیں نہیں ھوا۔ کیونکہ اس کو امپلیمنٹ کرنے کےلئے ڈپارٹمنٹ میں کوئی مشنری نہیں ھے۔ خواہ شپاپس اینڈ اسٹابلشیمنٹ ایکٹ ھو یا کوئی دوسرا ایکٹ ھو اسکو امپلیمنٹ کرنے کیلئے ڈپارٹمنٹ کی جو مشنری ھے وہ ناکافی ھے۔ اگر مزدور درخواستیں دیکر تین تین سال تك پیروی کرتے رھیں تو مشکل ھوگی۔ حکومت کا کام یہہ ھے کہ وہ اس سلسلہ

میں ایک کمیٹی بلائے جس میں مینیجمنٹ اور مزدوروں کے نمائندے ہوں جو اس سلسلے میں فیصلہ کرے۔ کوڈ آف ڈسپلن کے متعلق بہت کچھہ کہا گیا۔ مگر آج تک لیبر ڈپارٹمنٹ کی جانب سے اس سلسلہ میں کوئی میٹنگ نہیں ہوئی۔ پرسوں مین نے سنا تھا کہ ایک میٹنگ بلانے والے ہیں۔ جب تک اس قسم کی کوئی میٹنگ نہ بلائی جائے مین سمجھتا ہوں کہ آل انڈیا قانون جو پاس ہوتے ہیں اون کو آندھرا میں لاگو نہیں کیا جا سکتا۔ اس میں شك نہین کہ ٹریڈ یونین کلاسس کنڈکٹ کر رہی ہے لیکن اسمیں ڈپارٹمنٹ کے لوگ کوآپریٹ نہیں کر رہے ہیں۔ بعض مقامات پر تو حکومت اور ڈپارٹمنٹ کے امپلائز شریك ہی نہیں ہوتے۔ کیونکہ اون کو رخصت وغیرہ نہیں ملتی۔ جب آپ قانون بناتے ہیں تو اوس کا امپلیمنٹیشن پبلک سکٹر میں فوراً ہونا چاہئیے ورنہ پرایویٹ سکٹر والے اس کا ناجائز فائدہ اٹھاتے ہیں۔ مین منسٹر صاحب سے آخر میں ایك بات عرض کرونگا کہ مزدوروں کی شکایتوں کو حل کرنے کیلئے مزدوروں کے لیڈروں کی ایك میٹنگ پندرہ دن میں یا ایك مہینے میں ایك دفعہ بلایا کریں۔ اگر اس طرح کی میٹنگس بلایا کریں اور وہاں ڈسکشن ہوا کریں تو میں سمجھتا ہوں کہ ہمیں اسمبلی میں اتنی باتیں کہنے کی ضرورت نہیں رہتی۔ ہمارے جو نئے منسٹر صاحب ہیں اون سے امید ہے کہ وہ اس قسم کی میٹنگس بلا کر تصفیہ کرنے کی کوشش کرینگے۔ آخر میں مین اون سے یہہ کہونگا کہ وہ ہنمنت راؤ کمیٹی کی رپورٹ کو بھی امپلیمنٹ کرنے کی کوشش کریں تو ٹھیك ہوگا۔

*శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి): అధ్యక్షా! ఈ దినమున మంత్రిగారు ఒక కలగూరగంప డిమాండును ఒకదానిని తీసుకునివచ్చి ప్రవేశపెట్టారు. అందులో మన **Social Welfare Minister** గారు న్యాయముగ చేయవలసినది ఏమిటంటే **Tribal Welfare, Women's Welfare Demand** ను వేరే తెచ్చి **Social Welfare Demand** వేరే ప్రత్యేకంగా ఈదినమున పెట్టుకున్నట్లయితే **confusion** కాకుండా ఉండేది. దీనిని ఈ విధముగ తయారుచేయడమంటే ఏటికి సంబంధించిన ఆఫీసర్లకు కన్ఫ్యూషనే మంత్రులకు కన్ఫ్యూషనే, ఇక్కడ ఉన్న మెంబర్లకు కన్ఫ్యూషనే. ఇందులోనే **Tribal Welfare** విషయముకూడ కన్పిస్తున్నట్లుగా ఉన్నది. కాదు, అది 26 th నో, 24 th నో వస్తుందని అంటున్నారు. అందువల్ల ఇది సరిగాలేదు. ఈవిధముగ చేసేదానికి బదులు **comprehensive** గా ఒక్కొక్క డిమాండును తీసుకొని దానిమీద తన **speech** ఇవ్వటానికి, ఒక **note** సభ్యులకు అందజేస్తే **discuss** చేయటానికి సభ్యులకు సులువే, మంత్రిగారు జవాబు చెప్పటానికికూడ సులువుగా ఉండేది కాబట్టి ఈ డిమాండులో అన్నిచేర్చి కలగూరగంప డిమాండుగా ప్రవేశపెట్టడము నాకేమీ సంతృప్తికరముగలేదు. ముఖ్యంగా **Women's Welfare Demand**ను గురించి సభ్యులు చాలామంది విమర్శించేవారు ఉన్నారు. చాలామంది **suggestions** ఇచ్చేవారుకూడ కలరు. ఇప్పుడు ఏదో ఒక డిమాండు అని మనము పెట్టుకున్నాము గనుక. అవి ఇవి, అన్నీ చేర్చికలగూరగంపగా ఒక

Miscellaneous లో పడవేసి, Social Welfare ను unimportant గా నిర్లక్ష్యముగాచేసే దానికంటే, దీనిని సక్రమమైన పద్ధతిలో తీసుకువచ్చి ఉంటే బాగా ఉండేది. Note ను గురించికూడ నేను Department వారిని అడిగాను. సాధారణముగా note కూడ మంత్రిగారే తయారుచేసి ఇస్తారు ఇందులో ఏవైనా schemes గాని, policies గాని క్రొత్త proposals ఏవైనాగాని ఉన్నవా అని చూస్తే అవేమీలేవు. ఏదో కొంత vague గా ఒక item mention చేస్తారు. ఉదాహరణ చెప్పాలంటే, Beggar Homes విషయము తీసుకోండి. అవి ఎక్కడ పెట్టుతారు? ఇప్పటికి ఎన్ని ఉన్నవి? ఏ పద్ధతిలో పెట్టుతారు? Workshops క్రింద ఉంటాయా? ఈ Beggars ను Cities లో పూర్తిగా లేకుండా చేస్తారా? వీటి అన్నింటికి వివరాలు ఇవ్వవలసి ఉన్నది, ఇవి అన్నీ మంత్రిగారి reply లో చెబుతారా అంటే తెలియదు. ముందుగానైనా చెబితే దానిమీద discuss చేస్తే, జవాబు తక్కువే చెప్పవలసి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ : Beggar Homes అనేవి Women's Welfare క్రిందకు వస్తాయా? లేక Men's Welfare క్రిందకు వస్తాయా?

శ్రీమతి సి. అమ్మన్నరాజా : 'Women's Welfare' క్రిందనే ఉన్నవి.

మిస్టర్ స్పీకర్ : ఎందువల్ల ?

శ్రీమతి సి. అమ్మన్నరాజా : వెనుకబడినవారి నందరినీ women's welfare క్రింద పడవేశారు. స్త్రీలు, handicapped children, beggars, వీరినందరు కూడ women's welfare క్రిందకు వస్తారు. అందువల్ల ఏ ఒక్క idea కూడ లేకుండా ఒక చిన్న note ను తయారుచేశారు. ఇందుకుగాను policies ఏమిటో, proposals ఏమిటో కనీసము note ఏవిధముగ ఉన్నప్పటికినీ, ఇవి మేము చేస్తున్నాము, పోయిన సంవత్సరము పని ఈ విధముగ జరిగింది. ఈ సంవత్సరము ఈవిధముగ చేయబోతున్నాము ఇవి మా proposals అని చెప్పినట్లైతే, దానిని base చేసుకుని discuss చేయటానికి వీలు అవుతుంది. కాబట్టి ఇకముందునుంచి అయినా మంత్రిగారు కొంతవరకు జాగ్రత్తగా ఆలోచించి, Department వారిని ఈ విషయాలను గురించి study చేసి, ఈ విధముగ note వ్రాయండి అని చెప్పి, note ను తయారుచేయించి తెస్తే, ఇంతకంటె ఎక్కువ ఉపయోగకరముగ ఉండేదని అనుకుంటాను.

మిస్టర్ స్పీకర్ : ఇవి అన్నీ Administration Report లో publish చేస్తే చాలా తేలికగా ఉంటుంది. మంత్రిగారు ఆ విధముగ చేస్తే మంచిది. ప్రతి డిపార్టుమెంటు ఏమేమి చేసిందన్నీ అందులో publish చేస్తే, సభ్యులకు కూడ సహాయకరముగా ఉంటుంది.

**శ్రీమతి సి. అమ్మన్నరాజా :** ముందు Women's Welfare సంగతి చెబుతాను. 1959-60 సంవత్సరములో రూ. 3 లక్షల 47 వేల పైచిల్లర ఖర్చు చేశారు. 1960-61 సంవత్సరములో రూ. 6 లక్షల 87 వేలకు పైగా ఖర్చు చేయాలని బడ్జెటు అంచనా. ఎందుకంటే తెలంగాణాలో కూడ ఈ స్కీమును విస్తరింపచేయాలనే ఉద్దేశముతో ఇంతవరకు కేటాయించారు. దీనికిముందు నేను ఇంకొక విషయమును గురించి చెప్పాను. **Women's Welfare Department** కు **Director of Women's Welfare** అని ఒక ఆమె పనిచేస్తూ వచ్చింది. ఆమె **contract basis** మీద పనిచేస్తూ ఉండేవారు. ఆమెయొక్క **term** అయిపోయిందని **sudden** గా ఆమెను తీసివేశారు. ఆమె స్థానములో ఇంకొక డిపార్టుమెంటునుంచి ఇంకొక ఆమెను తీసుకొనివచ్చి వేశారు. అట్టు తరువాత రెండు నెలలకో, మూడు నెలలకో **Public Servic Commission** వారు ఆ **post** కు **direct** గా **recruit** చేయాలని ప్రభుత్వము ఒక **policy** ని పెట్టుకున్నారు. **Public Service Commission** ఎందువల్ల వేయవలసి వచ్చిందో అర్థము కాలేదు. ఇప్పుడు ఈ **Social Welfare Department** ను **permanent** చేశారు. ఈ డిపార్టుమెంటు 12 సంవత్సరములుగా ఉంటున్నది. ఈ డిపార్టుమెంటు మరెక్కడను లేదు. మద్రాసులో ఉన్నది. **U. P.** లో ఉన్నది. ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది. ఇంకా ఎక్కడా పెట్టలేదు. అలాంటప్పుడు ఈ డిపార్టుమెంటు మంచిపని చేస్తున్నట్లే. దీనిక్రింద ప్రభుత్వము ఎంతో డబ్బు ఖర్చుచేస్తున్నది. అన్ని డిపార్టుమెంట్సులో **promotion** ఆయా డిపార్టుమెంట్లలోని వారికి ఏ విధముగనైతే ఇస్తున్నారో, ఈ డిపార్టుమెంటు విషయములో కూడ అదేమాదిరి **policy** ఉండాలి. కాని ఈ **promotion** అనేది ఆ **department** లోని వారికి ఇవ్వకుండా ఇంకొకరిని తెచ్చివేశారు. దీనివల్ల ఆ డిపార్టుమెంటులో పనిచేసే వారికి నిరాశ, నిరుత్సాహము కలిగించి నట్లు అయింది. ఇది చాలా అన్యాయమని అనుకుంటాను. ఈ విషయాన్ని గురించి నేను అడిగితే, ఆ **post** కు **M. A.** ప్యాసు అయినవారు కావాలని అన్నారు. ఇంతవరకు **contract basis** మీద పనిచేస్తూన్న ఆమె **B. A. pass** కాలేదు. ఆమె కొంతవరకు ఈ డిపార్టుమెంటులో బాగా పని చేశారు. చేయలేదు అనేమాట అటు ఉంచండి. ఆమె పనిచేయలేదన్న ఉద్దేశ్యముతో ఆమెను తీసివేశారు. నిజానికి ఆమెది **regular appointment** కాదు. సరే కాని, ఏ **warning** గాని, **memo** గాని లేకుండా ఒక్కసారిగా, **sudden** గా ఆమెను చాలించివేయడము, మరొకరిని ఎవరినో తీసుకునివచ్చి పెట్టడము, పైగా **Public Service Commission** వారు **direct** గా **recruit** చేస్తారు అని చెప్పడము; ఇది అంతా అన్యాయముగ ఉన్నదనుకుంటాను.

మిస్టర్ స్పీకర్ : ఆమె ఏ ఊరులో ఉండేది ?

శ్రీమతి సి. అమ్మన్నరాజా : ఆమె ఇక్కడనే ఉన్నది

మిస్టర్ స్పీకర్ : మద్రాసులో ఉండే ఆమె ఎవరు ?

**శ్రీమతి సి. అమ్మన్నరాజా :** మద్రాసులోఉండే ఆమెకాదండి. ఆమెవేరు. ఈమెను కర్నూలులో ఉండగానే appoint చేశారు. అయితే ఈమెకూడ మద్రాసు ఆమే ! మీరు అనుకునేది Mrs. A. C. Krishna rao. She is the Chairman of the Welfare Advisory Board. Now I am talking of the Women's Welfare. Her Name is Jamuna Bai.

*Mr. Speaker:* She is not the lady I am referring to.

*Srimathi C. Ammanna Raja*: I don't want to mention the name of the lady, because it is not neecssary here now.

ఏమైనప్పటికినీ, ఈ డిపార్టుమెంటులో పనిచేస్తున్నవారు 12 సంవత్సరములనుంచి ఉన్నారు. పోనీ, కనీసము temporary గా నైనా ఆ డిపార్టుమెంటులో నున్నవారినే promote చేసేఉంటే బాగాఉండేది. ఆ temporary period వాళ్ళు సరిగా పనిచేస్తారు, చేయరు అటు ఉంచండి. కనీసము service Commission recruit చేసేటంతవరకైనా అందులోని వారికే యిచ్చి ఉంటే బాగాఉండేది. ఇప్పుడు P. W. D వారిని Highways లోనికి, Highways వారిని P. W. D లోనికి తెచ్చి Promotions ఇవ్వడము లేదా అదే మాదిరి ఇందులోను వారికే ఆయా డిపార్టుమెంటల్ ప్రమోషను యివ్వడము మంచిది. ఆ విధముగ చేస్తే, పనిచేసే వారికి ఒక security confidence ఏర్పడుతుంది. ఇంకా ఎక్కువ ఉత్సాహాముతో పనిచేస్తారు. కాబట్టి ఆ విధముగ చేయడము న్యాయమనుకుంటాను. కనీసము Public Service Commission వారు Recruit చేసే దాకానైనా అందులోనివారికి ఇవ్వండి. ఒకవేళ ఈ temporary period లో వారు పని చేయలేకపోతే, వారిని condemn చేయండి, అందుకు ఎవరు కాదంటారు. అది న్యాయమనిపించుకుంటుంది. కాని ఇప్పుడు చెసినది మాత్రము అన్యాయమైన విషయమేనని నా అభిప్రాయము.

తెలంగాణాలో Child Protection Act కు సంబంధించి ఒక విషయం చెప్పవలసి ఉన్నది. ఇక్కడ పద్ధతి చాలా ఆశ్చర్యంగా ఉంది. ఈ విధంగా ప్రపంచములో ఎక్కడా లేదేమో అనుకొంటాను. పెద్ద పెద్ద జాగీర్దార్లు చిన్న ఆడపిల్లలను తీసుకొనిపోయి వాళ్ళదగ్గరే పనివాళ్ళుగా జీవిత పర్యంతము

పెట్టుకొంటారు. ఇది చాలా అన్యాయము, ఇది చాలా విపరీతంగా ఉన్నది ఇక్కడ సీక్రెటుగా వాళ్ళకు కట్టుబడి ఉండిపోతున్నారు మనం ఏదో reforms చేస్తున్నామని చెప్పుకొంటున్నాము కాని ఇది తెలిసికూడా, ఇక్కడ ఆ పిల్లలకు protection ఏమీ ఇవ్వడం జరగడంలేదు ఇంతవరకు, అంటె ప్రభుత్వము కావలసిన శ్రద్ధ తీసుకోవడంలేదు అన్నమాట. ప్రతిసారి ఏదో దీనికి ఆ staff ఉన్నారు, ఈ statistics అన్నీ ఉన్నాయి అని చెప్పుతున్నారు గాని ఈ విషయంలో ఈ పద్ధతిని prevent చెయడానికి ఏమీ చేయడంలేదు. ఈ girls యొక్క జీవితాలు అక్కడ వారిదగ్గర ఏ విధంగా జరుగుతున్నాయో వాళ్ల morality ఏమిటో, ఏ విధంగా treat చేయబడుతున్నారో అదంతా భగవంతునికే తెలుసు.

తరువాత Social Welfare Board కూడా బహుశః next demand లో వస్తుంది అనుకొంటాను. అప్పుడు నాకు మాట్లాడడానికి అవకాశమిస్తారో లేదో ఏమైనప్పటికి దానిని గురించి కొంత చెప్పదలచు కొన్నాను.

మిస్టర్ స్పీకర్ దానిలో కూడా అవకాశమిస్తాను దాంట్లో అవకాశం ఉంటుందనుకొని, ఇప్పుడు చెప్పవలసినది మాత్రము చెప్పండి.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : ఈ Social welfare Board ప్రత్యేకంగా ఒక Advisory Board క్రింద వాళ్ళకు S E. Os. లాగానే, C. P. Os. ఉంటారు. S. E. Os Planning క్రింద ఉన్నారు C P. Os. అనేవారు Social Welfare Board క్రింద వస్తారు ఈ S. E. Os. విషయంలో చిన్న చిన్న పిల్లవాళ్ళనుకూడా recruit చేస్తూ ఉంటాము. వాళ్ళను గ్రామాలలోకి పంపుతూ ఉంటాము కాని, వాళ్ళకు ఒక రక్షణ అంటూ లేదు. వారు గ్రామాలలో ఈ Developmental Programmes గురించి, contributions గురించి అన్ని విషయాలను గురించి అందరికీ బోధచేసి పనిచేస్తూ ఉండాలి. కాని వాళ్లు గ్రామాలకు పోవడానికి transport facility ఏమీ లేదు B. D. Os. కైతే జీప్స్ ఉంటాయనుకోండి. S. E. Os. కు కూడా జీప్స్ ఇవ్వమని అడిగినా రావు. నేను అడగదలచుకోలేదు. మగవాళ్ళయితే ఏదో సైకిల్సుమీద వెళ్ళుతారు. కాని ఆడవాళ్ళకు అటువంటి అవకాశాలు లేవు. వారు పని చేయక పోతే మాత్రం విమర్శించడానికి చాలామంది ఉంటారు. కాని వాళ్ళ కష్టసుఖాలు విచారించేవారు లేరు. కనుక S. E. Os. అందరికి కనీసం సైకిల్ రిక్షా లైన ఇచ్చినట్లయితే బాగుంటుంది. రోడ్లు ఉన్న గ్రామాలకైనా వెళ్ళడానికి అనుకూలంగా ఉంటుంది. చాలా గ్రామాలకు సైకిల్ రిక్షాలు వెళ్ళడానికి అనుకూలముగా ఉంటుంది. కనుక ఆ సహాయమైన వారికి చేయవలసిందని కోరుతున్నాను. తరువాత గ్రామసేవకులు ఉన్నారు. వీరు ఒక్కొక్కరు

10 గ్రామాలలో ఎన్నో చూడాలి. ఈ విషయంలో నేను ఒక సూచన చేస్తున్నాను. ఇద్దరిద్దరి గ్రామసేవకులను కలిపి, వారికి కొన్ని గ్రామాలని ఇచ్చి, వారికి ఒక సైకల్ రిక్షా కూడా ఇచ్చినట్లయితే వారు ఇద్దరిద్దరుగా కలిసి వెళ్ళడానికి, పనిచేయడానికి ధైర్యంగా ఉంటుంది. ఏదో సొసైటీలో అనేక రకాలవాళ్ళు ఉంటారు. కనుక ఆ విధంగా చేస్తే, వాళ్ళకు కొంత safety కూడా ఉంటుంది.

**ఒక గౌరవ సభ్యుడు :** సైకిల్ రిక్షాలకు బదులు టాంగాలు provide చేస్తే బాగుంటుందేమో.

**శ్రీమతి సి. అమ్మన్నరాజా :** టాంగాలు చాల costly things. ఎద్దు బండికూడా costly గ ఉంటుంది. Cycle rikshaws మాత్రమే comparative గా cheap అని చెప్పవచ్చును.

**శ్రీ ఎ. వెంకటరామరాజు (రాజోల్-జనరల్) :** వారికి ఆరు మాసాలు Training ఉంటుంది గనుక అందులో cycle నేర్చుకోవడం కూడా పెట్టితే బాగుంటుం దనుకొంటాను.

**శ్రీమతి సి. అమ్మన్నరాజా :** తరువాత Employment Exchange అని ఒకటి ఉన్నది. అనేక రకాలవాళ్లు దానిలో register చేసుకొంటూ వుంటారు. కాని కొంతమందికి ఎన్నాళ్ళకు ఉద్యోగాలు రావు.

**మిస్టర్ స్పీకర్ :** కొంతమందికి ఏమిటి? చాలమందికి రావు.

**శ్రీ సి. అమ్మన్నరాజా :** చాలామందికి రావంటే ఉద్యోగాలు లేవు కాబట్టి రావు. కాని కొంతమంది ఎన్ని సంవత్సరాలనుంచో ప్రతి సంవత్సరం వారిపేరు renew చేస్తూ ఉంటారు. పాపము, వారికి ఉద్యోగాలు రావు. దాంట్లో సరియైన supervision ఉన్నట్లు లేదనుకొంటాను. ఏమైనప్పటికిని బీదవారికి కొంత consideration చూపించడం న్యాయంగా తోస్తుంది. Constitution ప్రకారం గొప్ప, బీద అని మనం ఎంచుకోడానికి వీలులేక పోయినప్పటికినీ, కొంతవరకు Public Service Commission కు కూడా instructions ఇచ్చి, ఈ applicants యొక్క family circumstances కూడా దృష్టిలో పెట్టుకొమ్మని చెప్పితే బాగుంటుంది. ఇప్పుడు బాగా ఉన్న వాళ్లకు, గొప్పవాళ్లకు కూడా ఉద్యోగాలు ఇస్తున్నారు, అట్లు కాకుండా, కొన్ని విషయాలలో family అంతా వాళ్ళమీద ఆధారపడినటువంటి సందర్భాలలో, అటువంటివారికి preference ఇస్తే ఎంతో సహాయం చేసినవారం అవుతాము. ఇంకొక సూచనకూడా ఉన్నది. కొన్ని ఉద్యోగాలకు 25 సంవత్సరాలు, కొన్నిటికి 28 సంవత్సరాలు, కొన్నిటికి 30 సంవత్సరాలు maximum age limit పెట్టారు, ఉద్యోగాలు ఖాళీలనందువల్ల, కొంతమంది అవి

దొరికేలోపుగానే age bar అయిపోతున్నారు. ఆ విధంగా కాకుంటే, వారు register చేసుకొనేటప్పటికి within the age ఉన్నట్లయితే, అటువంటివారికి ఉద్యోగాలకు ఉండేలాగు చేసినట్లయితే బాగుంటుంది. చాలమందికి న్యాయం జరుగుతుందేమో అనుకొంటాను, స్త్రీల విషయంలో వారిబాధలు నాకు కొన్ని personal గా తెలుసు కాబట్టి చెప్పుతున్నాను. ఆయాస్‌గా గాని, నర్సెస్‌గా గాని, midwives గా గాని ఉద్యోగాలు చేసుకొందామనే ఉద్దేశంతో applications పెట్టుకొంటూవుంటారు. అటువంటివారికి ఇవ్వకుండా, ఎవరెవరికో ఇస్తూ ఉంటారు. అంతేకాకుండా ఆడవాళ్ళు చేయవలసిన ఉద్యోగాలు కూడా మగవాళ్ళకే ఇస్తూ ఉంటారు. అలాగు కాకుండా, ఎక్కడెక్కడైతే ఆడ వాళ్ళు చేయడానికి వీలవుతుందో, వాళ్ళకే ఆ ఉద్యోగాలు ఇచ్చినట్లయితే కొంత బీదతనం తక్కువవుతుందని నేను అనుకొంటాను. ఎందుకంటె ఎంతో మంది భర్తలు విడిచిపెట్టినటువంటివారు, భర్తలు త్రాగుతూ వేరేయిళ్ళలో ఉంటూ ఉండేటటువంటి దుర్గతికి పాలైపోయి బిడ్డలను పోషించుకోలేక సగం పూట పస్తుఉంటూ, ఆ విధంగా బాధపడేటటువంటి వారు ఉన్నారు. కాబట్టి ఇటువంటి పెద్దపెద్ద ఆఫీసులలో sweepers ఉద్యోగాలుగాని, schools లో ఆయాస్ ఉద్యోగాలు గాని, ఇటువంటివి ప్రత్యేకంగా వాళ్ళకు earmark చేసినట్లయితే బాగుంటుంది. Women Welfare Board ఉందనుకోండి. కాని వారు కొంత age limit పెట్టుకొన్నారు Service Homes కు గాని, training కు గాని, కస్తూర్బా ట్రెయినింగుకు గాని ఒక age limit కొంత చదువుకూడా కావాలని అన్నారు. కాని చదువు రాకుండా, 30, 40 పళ్ళ వాళ్లు ఉంటారు. వాళ్ళకు ఆయాల మాదిరిగా ఉద్యోగాలు ఏవైనా కల్పించినట్లయితే, స్త్రీలలో దుర్గతి చాలా తగ్గుతుంది. మగవారు అయితే బాధ్యత లేకుండా ఇష్టంవచ్చినట్లు పోవచ్చుగాని పిల్లలను కన్న తరువాత తల్లిబిడ్డలను చూచుకోకుండా ఉండలేదు. బిడ్డలను పోషించాలి, తన్నుతాను పోషించుకోవాలి, ఒక గౌరవమైన జీవితం గడపాలి, తనబొట్టనూ పోషించు కోవాలి. కనుక తాను ఏదో ఒక ఉపాధి కల్పించుకోవలసి వుంటుంది చాలామంది ఉపాధి కల్పించుకోవలసినవారు అమ్మా నాకేమీ ఉద్యోగము దొరక లేదమ్మా అని నాతో చెప్పుతూ ఉంటారు. కనుక ఈవిధంగా Social Welfare Board, Women's Welfare Department అనేది ఉన్నది. అక్కడికి direct గా వెళ్ళి అడగండి. దానిలో వీలైతే సర్దుతారు. అని అందరికి తెలిసేలాగున చేయండి. Applications మరేమీగాని లేకుండా తిన్నగా అక్కడికివచ్చి అడిగితే, అటువంటి వారిని ఏదోవిధంగా సర్దుబాటు చేయ డానికి ఆ Women's Welfare Department కు సంబంధించి, ఒక Employment Exchange Officer ను పెట్టినట్లయితే కొంత వరకు

వారిని ఆ పరిస్థితులలో నుంచి తొలగించిన వారమవుతాము. Women's Social Welfare Office లో staff చాలమంది పురుషులు ఉన్నారు. సాధ్యమైనంతవరకు staff లో స్త్రీలనే తీసుకోవాలని కోరుతున్నాను.

S. S. L. C. Examinations నడపటం యూనివర్శిటీస్ నుంచి గవర్నమెంటు తీసుకొన్నారు. కాబట్టి యూనివర్శిటీస్‌కు కంపెన్సేషన్ యివ్వాలి. వెనుకటి రోజుల్లో యూనివర్శిటీస్‌కు ఈ పరీక్షలవల్ల 15 వేలు వస్తూంటే, ఈరోజున గవర్నమెంటుకు 60 వేలు వస్తోంది. యూనివర్శిటీస్ ఎన్నిసార్లో అడగగా ఇప్పుడు 15 వేలు యిస్తామని గవర్నమెంటువారు ఒక నిర్ణయం తీసుకొన్నారు. న్యాయంగా యూనివర్శిటీకి ఎక్కువగా వచ్చేటటువంటి యీ ఆదాయం పోయిందికాబట్టి వారికి యిచ్చే కంపెన్సేషన్ యింకా ఎక్కువచేసే విషయం ఆలోచించాలని కోరుతున్నాను.

చాలమంది Fire Service Stations విషయం చెప్పారు. ఇదివరకు పోస్టల్ సర్వీస్‌లో runners అని ఉండేవారు. అదేవిధంగా Fire Service విషయంలో కూడ కొందరిని నియమించాలి. ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు దగ్గరఉన్న టెలిఫోన్ స్టేషన్‌కు వెళ్ళి Fire Station కు తెలియజేయడానికి అటువంటి service కొరకు గ్రామాలలో కొందరిని appoint చేసే విషయం ఆలోచించాలి. పట్టణాలలో సౌకర్యాలు ఎక్కువ. గ్రామాలలో పూరిగుడిసెలు ఒకదానిమీద ఒకటి ఉండి ఏదైనా అగ్నిప్రమాదం సంభవిస్తే ప్రజలు చాల నష్టపడుతున్నారు. అందువలన అటువంటి ఏర్పాటు ఏదైనా చేయవలెనని కోరుతున్నాను.

లెప్పర్స్ విషయం మొదట చూచాయగా చెప్పాను. మద్రాసు కార్పొరేషన్‌లో అనుభవం నాకుతెలుసు. వాళ్ళను తీసుకుపోయి లెప్పర్స్ హోమ్‌లో పెట్టడం, అక్కడనుంచి వారు తప్పించుకు పోవడం జరుగుతూవుండేది. వారికి ఏవయినా work shops పెట్టి, బయటకుపోతే జైలుకు పంపేవిధంగా, ఏదైనా ఏర్పాటుచేస్తే బాగుంటుందని అనుకొంటున్నాను. వీళ్ళు ఎక్కువగా రైళ్ళవద్ద, బస్సులవద్ద, కాన్‌టీన్స్‌వద్దకూడా beggars గా తిరుగుతుండటం చూస్తే చాల కష్టముగా ఉంటోంది. ఆ విధంగా వారిని తిరగనివ్వడము తప్పు పద్ధతిని encourage చేస్తున్నామని అనుకొంటున్నాను. అది false sense of sympathy అని నాకు అనిపిస్తోంది. వారికి ప్రత్యేకంగా హోమ్స్ ఏర్పాటు చేస్తున్నారు. కాబట్టి, అక్కడ, వారిచేత పనులు చేసేశక్తి ఉన్నవారిచేత పనులు చేయించి స్వతంత్రంగా జీవించేట్లు చేసి, ఏ పనీ చేయలేనివారికి సహాయముచేసి, ఉపాధి కల్పించాలని కోరుతున్నాము. వారు ప్రజలలో కలిసి తిరగకుండ పోలీసువారుకూడ కనిపెట్టి ఉండేటట్లు ఏర్పాట్లుచేస్తే బాగుంటుంది.

Tribal people ఉపయోగార్థం Financial Corporation ఒకటి ఉన్నది. వారికి స్కూల్సు పెట్టారు. ఇంకా వారి అభ్యున్నతికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ కార్పొరేషన్ సరిగా ఉపయోగపడుతోందో లేదో తెలుసు కొనుటకు కొంతకాలం పడుతుంది. మన forest produce లో చాలా విలువైన products ఉన్నాయి. కంట్రాక్టర్సు వెళ్ళి లారీస్ మీద తెస్తారు. వారికి ఉప్పు, కిరసనాయిల్ మొదలయినవి యిచ్చి, వారి వస్తువులకు చాలా తక్కువ ధరలు యిచ్చి తెస్తుంటారు. ప్రభుత్వం పెట్టిన కార్పొరేషన్ ద్వారా వారి సరుకులు కొని అందుకు సరయిన ధర వారికి యిచ్చి, ఈ ప్రైవేటు కంట్రాక్టర్సును eliminate చేయాలి. ప్రైవేటు వర్తకులు ఈ వ్యాపారములో ఎక్కువ లాభాలు తీస్తున్నారు. కాని ఈ కార్పొరేషన్ కొనేసరుకును సరిగా dispose of చేయుటలేదు. Godowns లో నింపిపెడతారు. ఆ వస్తువులకు బయట మార్కెట్సులో చాల ధర ఉన్నది. ఎప్పళ్ళు, చింతపండు, కుంకుళ్ళు మొదలయిన వాటికి ఈ రోజులలో ఎక్కువ ధర ఉన్నవి. చింతపండు వీసె రెండు మూడు రూపాయలకు కొనుక్కొంటున్నాము. ఈ లాభం ప్రైవేటు వర్తకులకు పోకుండా చూడాలని, Tribal people కు ఈ Corporation ఎక్కువ ప్రయోజనకరంగా ఉండేట్లు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

*

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అధ్యక్షా ! ఈ లేబరు డిపార్టుమెంటు గురించి మంత్రిగారు 37 పేజీల నోట్ ఒకటి ఇచ్చారు. ఇచ్చినంతవరకు సంతోషమే, చిన్నచిన్న లెక్కలు ఉన్నవి. మేము కొన్ని లెక్కలు ఆఫీసులకువెళ్ళి తెచ్చుకొన్నాము. ప్రావిడెంట్ ఫండ్ కు సంబంధించిన రిపోర్ట్సు మేము తెచ్చుకొనలేక పోయాము. ఆఫీసులకు వెళ్ళి మా ప్రతిపక్షం తరఫున material అడగగానే యిస్తున్నారు. మంత్రిగారినుంచి ఆర్డర్సు రావాలనేది లేకుండ, ఆ రిపోర్ట్సు అచ్చు అయినా, కాకపోయినా, వారివద్ద ఉన్న material M. L. As. అడిగితే డిపార్టుమెంట్స్ లో యిస్తున్నారు. అయితే మంత్రిగారి నోట్ చదివితే అసలు ఈ లేబర్ డిపార్టుమెంట్ చేయవలసిన పనులు, చేస్తున్నదో లేదో-లోతుగా పరిశీలించిచూస్తే చేయలేదనేది స్పష్టంగా తెలుస్తోంది. మంత్రివర్గంలో కార్మికమంత్రి ప్రధాన బాధ్యత ఏమిటి ? ఇతర డిపార్టుమెంట్సువారు గవర్నమెంటు సెక్టర్ కు సంబంధించి అక్కడ పనిచేసే కార్మికులు కానివ్వండి, గుమాస్తాలు కానివ్వండి, చిన్నచిన్న ఉద్యోగస్థులు కానివ్వండి వారిద్వారా కార్మిక విధానాలు సక్రమంగా అమలు జరుగుతున్నవా ? లేవా, లేకపోతే ఖచ్చితంగా అమలు జరిపే బాధ్యత కార్మికమంత్రి తీసుకోవాలి. మొత్తంగా ఈనోటు చూస్తే తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం, ఆల్ ఇండియా పారిశ్రామిక అధిపతులు వివిధ కార్మిక శాఖలు, ట్రేడ్ యూనియన్సు, కలిసి Tripartite Con-

**ference** జరిపినప్పుడు వారు తీసుకొన్న నిర్ణయాలు మన ఆంధ్రరాష్ట్ర ప్రత్యేక డిపార్టుమెంటులో ఎంతవరకు అసలు జరిపారనేది తెలుసుకోవాలంటే మేము చెప్పేమాటలు నమ్మకపోయినా, మా యూనియన్స్‌లో ఎప్పుడూ దెబ్బలాడే వెంకటస్వామిగారు, నరసింగరావుగారు చెప్పిన విషయాలు గమనిస్తే తెలుస్తుంది. వారు చెబుతూ ఈ మంత్రివర్గమునకు ఒక లేబర్ విధానం ఉన్నదా, లేదా అని అడిగారు; నరసింగరావుగారు ఇంకొక అడుగు ముందుకు వెళ్ళి "కార్మికులు ఎక్కువ కష్టపడి, ఎక్కువ ఉత్పత్తిచేసి త్వరగా చావండి" అనే విధంగా ఈ గవర్నమెంటుయొక్క కార్మిక విధానంగా ఉన్నట్లు ఉన్నదని చెప్పారు. దానినిబట్టి కాంగ్రెసులో ఉన్న కార్మిక నాయకులు ఏరీతిగా ప్రభుత్వ విధానాల గురించి బాధపడుతున్నారో మంత్రిగారు తెలుసుకొని ఇక ముందైనా తగిన చర్యలు తీసుకొంటారని భావిస్తున్నాను.

హైవేస్ కార్మికుల విషయం ఉన్నది. ఈ శాసనసభలో దాదాపు 1958 లో కర్నూలులో ఆరంభించి, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాతకూడ ప్రతి సంవత్సరం, ప్రతి సెషనులోను **Question Hour** లో ఆ కార్మికుల గురించి ప్రశ్నలు వస్తూనే ఉన్నాయి. ప్రభుత్వం ఏదో చేస్తాము అని చెబుతూ ఆఖరుకు ఏమీ చేయలేదు. హైవేస్ డిపార్టుమెంటు వర్కర్సు గతి ఏమిటి ? టెంపరరీ సర్వీసు అనేది తీసివేసి వారి ఉద్యోగాలను పెర్మనెంట్ చేయండని, మిగతా డిపార్టుమెంట్స్‌లో యిచ్చే కనీస వేతనాలు వారికికూడ యివ్వమని, కరువు భత్యం ప్రావిడెంట్‌ఫండ్, ఇతర డిపార్టుమెంట్సులో యిచ్చే విధంగా యివ్వాలని అడిగారు. దానికి ప్రభుత్వం తెలంగాణాలో కొంతమందికే యిస్తామంటారు. కోస్తా జిల్లాలలో కొన్నిచోట్ల ఇస్తామంటారు. ఒకసారి రు. 6 లు యిచ్చామంటారు, మళ్ళీ తగ్గించామంటారు. హనుమంతరావు కమిటీ వారికి అప్లయి కాదుకాబట్టి **Pay Committee** లో చేరుస్తామని, రెండవ పే కమిటీలో తీసుకొంటామని అన్నారు. అదేవిధంగా **P. W. D. Workshops** గురించి; **Electricy Workers** హనుమంతరావు కమిటీ క్రిందకు వచ్చినా, మొత్తంగా రెండూ సమన్వయంచేసి చూస్తామనీ చెప్పారు, కాని దురదృష్టవశాత్తూ రెండవ **Pay Committee Report** లో వీరందరిని గురించి మాట్లాడకుండ వదిలి వేయుట జరిగింది.

కాని గవర్నమెంటు చేసే వాగ్దానాలు మాత్రం అసలుజరపబడకుండా అట్లాగే ఉంటున్నవి. గవర్నమెంట్ ఆధ్వర్యమున నడుస్తున్నటువంటి కొన్ని పారిశ్రామిక సంస్థలలోని కార్మికులకు మాత్రమే హనుమంతరావు కమిటీ సిఫార్సులను అమలు జరుపుతామన్నారు. పరిపాలనా యంత్రాంగానికి సంబంధించి కాకుండా, ప్రభుత్వానికి కొంత లాభం సంపాదించిపెట్టే పరిశ్రమలకు

చెందిన కార్మికులకు ఆ కమిటీ సిఫార్సులు వర్తింపచేస్తామన్నారు. ప్రొడక్షన్ అధికము చేయుటకొరకు ఉన్నటువంటి పరిశ్రమలకు సంబంధించిన కార్మికులకు ఆ సిఫార్సులు అమలు చేస్తామన్నారు. కొన్ని వర్క్‌షాప్స్ కార్మికులకు అమలు చేస్తామన్నారు. కొన్ని వర్క్‌షాప్స్ కార్మికులకు అమలు చేయము అని అన్నారు. **P.W.D.** లో ఒక భాగానికి సంబంధించిన కార్మికులకు ఆకమిటీ సిఫార్సుల వర్తింప చేస్తామన్నారు, ఇంకో భాగానికి సంబంధించిన కార్మికులకు వర్తింపజేయటానికి వీలులేదు అన్నారు. 1958 ఆగస్టు నెలలో అప్పుడు కార్మికమంత్రిగా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవయ్యగారు, ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు కలిసి "హనుమంతరావు కమిటీ సూచించిన కనీస వేతనం 26-1-30, 34 రూపాయలు కరువుభత్యంను కార్మికులందరికీ ఇచ్చేటట్లుగా మేము చూస్తాము" అని అన్నారు. ప్రత్యేక నైపుణ్యము కలిగి, నిపుణులుగా ఉన్న కార్మికులను కేటగిరైజ్ చేసి, వారి వేతనాలను నిర్ణయించుటకుగాను ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి, అతడు ఇచ్చే రిపోర్టును వెంటనే అమలుజరపటానికి పూనుకొంటామన్నారు. ఆ విధంగా వారు 1-8-58న చెప్పారు. వారు ఆ విధంగా చెప్పి ఇవాళిటికి పద్దెనిమిది నెలలు అయినా, వారిచ్చిన వాగ్దానాలను అమలుజరపటానికి పూనుకోవటంలేదు. ఆ స్పెషల్ ఆఫసర్ ఇదివరకే ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చినట్లు ఉన్నది. దానిమీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొన్నదో తెలియదు. ప్రభుత్వం చేసే వాగ్దానాలు అమలులోకి రాకుండా పోతున్నవి. మస్టర్‌రోల్‌మీద ఉన్న కార్మికులని, వర్క్‌చార్జిడ్ మీద ఉన్న కార్మికులని, టెంపరరిగా ఉన్న కార్మికులని ఈ రకంగా కార్మికులలో తరగతులను నిర్ణయించటము సక్రమమైన పద్ధతికాదని మంత్రులందరూ చెబుతూనే ఉన్నారు. మన ఆర్థికమంత్రిగారు చెప్పారు. మన ముఖ్యమంత్రి సంజీవయ్యగారు చెప్పారు. అందరూ చెబుతూనే ఉన్నారు. ఈ టెంపరరీ పేరుతో కార్మికులచేత సంవత్సరాల తరబడి పని చేయించుకొనే పద్ధతి పోవాలి. వర్క్‌చార్జ్‌డ్ అనే పేరుతో అనేక సంవత్సరాలు పనిచేయించుకొంటున్నారు. ఆ కార్మికులు 15 సంవత్సరాలు, 20 సంవత్సరాలు పనిచేస్తున్నప్పటికీ, వారిని వర్క్‌చార్జ్‌డ్ కార్మికుల క్రింద భావించటం సరైనది కాదు. ఇప్పుడు నాగార్జునసాగర్‌లో పనిచేస్తున్న కార్మికులు వర్క్‌చార్జ్‌డ్ కార్మికులు, ఆ ప్రాజెక్టు 1975 వ సంవత్సరానికిగాని పూర్తికాదు. 1955 లో ప్రారంభించి, 1975 వరకు నిర్మాణము కొనసాగించబడే యీ ప్రాజెక్టు వర్క్‌కు వర్క్‌చార్జ్‌డ్ పేరుతో కార్మికులను నియమిస్తున్నారు. కాలువల మేస్త్రీలను, ఓవర్‌సీర్స్‌ను, కార్పెంటర్స్‌ను, స్టోన్‌బ్రేకర్స్‌ను వీరందరిని వర్క్‌చార్జ్‌డ్ పేరుతో నియమించి, వారికి కలుగజేయవలసిన సౌకర్యములను కలుగజేయకుండా ఉన్నారు. వారు దాదాపు 20 ఏళ్ళు అక్కడ ఉండి పని చేయువలసివుండి నప్పటికీ, వారిని ఏరోజు కారోజు పనిచేసే కార్మికులుగా

భావించే పద్ధతి అనుసరిస్తే ఎట్లా? ఒక్క నాగార్జున సాగర్ ప్రాజెక్టు లోనే కాదు, ఏ ఇరిగేషన్ ప్రాజెక్టులో చూసినా, ఏ ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టులో చూసినా ఇదే సమస్య వస్తున్నది. "ప్రభుత్వం నిర్వహిస్తున్న పనులు మూడు, నాలుగేళ్ళలో అయిపోతాయి. అటువంటప్పుడు కార్మికులను పర్మినెంట్ బేసిస్ మీద తీసుకొంటే ఎట్లా? వారిని ఎట్లా పర్మినెంట్ బేసిస్ మీద తీసుకొంటాము?" అని ఒకవైపున ప్రభుత్వ వాదన. రెండవవైపున ప్రభుత్వం "ఈ పంచవర్ష ప్రణాళిక తరువాత మరో పంచవర్ష ప్రణాళిక అమలు జరుపుతాము. మొదటి పంచవర్ష ప్రణాళికలో అమలుజరిపిన స్కీములకన్నా రెండవ పంచవర్ష ప్రణాళికలో ఇంకా ఎక్కువ స్కీములు అమలుజరుపుతాము. ఆ ప్రణాళిక పూర్తి కాగానే మూడవ పంచవర్ష ప్రణాళికలో ఇంకా అధికంగా స్కీములు అమలుజరుపుతాము" అని వాదిస్తుంది. ఈ పంచవర్ష ప్రణాళికా కాలం పూర్తి కాగానే మనం చేయదలచుకొన్న పనులన్నీ పూర్తి అయినట్లుగా మనం భావించటం లేదు. అది మన ఆర్థిక విధానం కాదు. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానము మనము అనుసరిస్తున్నప్పుడు ఈ ప్రణాళికలో తీసుకొన్న కార్మికులను తర్వాతి ప్రణాళికలో ఎందువల్ల ఇముడ్చుకోలేకపోతామో నాకు అర్థం కాదు. కాబట్టి టెంపరరీ అని, వర్క్‌చార్జ్‌డ్ అనే పేరుతో కార్మికులను తీసుకొని వారికి రావలసిన న్యాయమైన సౌకర్యాలను చేయకుండా ఊరుకో నవసరం లేదు. కార్మికులకు ఈ వర్క్ కాకపోతే ఇంకో వర్క్ చేయటానికి ఎప్పుడూ ఉంటుంది. ఇవాళ నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి కాగానే, ఇక్కడి కార్మికులు రేపు పోచంపాడు ప్రాజెక్టుకు వెడతారు. వారు ఎక్కడ పని ఉన్నదో అక్కడకు పోతారనే గట్టి నమ్మకము నాకు ఉంది. స్టోన్ బ్రేకర్స్ స్కిల్ వర్కర్స్, వారు ఎక్కువగా తమిళనాడుకు చెందినవారై ఉంటారు. నాగార్జునసాగర్‌లోను వారే ఉన్నారు. కడప-కర్నూలు కాలవ ప్రాంతము లోను వారే ఉన్నారు. కాబట్టి వర్కర్స్ ఒక ప్రాంతమునుండి ఒక ప్రాంతానికి పోతారు. ఎక్కడ పనివుంటే అక్కడికి వారు వెళ్ళగలరు. కార్మికులు ఒక ప్రాంతమునుండి ఇంకో ప్రాంతానికి పోరనే వాదన సరైనది కాదు. కాబట్టి కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ బేసిస్ మీద తీసుకొనడానికి వీలు ఉన్నది. వర్క్‌చార్జ్‌డ్ పేరుతో వారికి రావలసిన హక్కులను లేకుండా చేయటము మంచిదికాదు. "వారిని పర్మినెంట్‌గా తీసుకొంటే డబ్బు ఎక్కువ అవుతుంది" అని ఒక సెక్రటరీగారు నాతో చెప్పారు. ఈనాడు కార్మికులు తిండి లేకుండా ఉన్నారని, వారికి విధిలేక 8 అణాలు ఇచ్చినా వస్తారని, 4 అణాలు ఇచ్చినా వస్తారని చెప్పి—వారిని వర్క్‌చార్జ్‌డ్ క్రింద, టెంపరరీ క్రింద నియమించి, 20 సంవత్సరాలు పనిచేయించుకోవటము ఈ ప్రభుత్వానికి

సరైన పద్ధతి కాదు. ఏదోవిధంగా దేశాన్ని దోచుకుపోవాలనే లక్ష్యముతో మన దేశాన్ని పరిపాలించిన బ్రిటిష్ ప్రభుత్వము అనుసరించిన పద్ధతి అది.

"ఈనాడు కార్మికులలో నిరుద్యోగం ఉన్నదికాబట్టి, వారు తిండిలేకుండా ఉన్నారుకాబట్టి మనం ఏవిధంగా తీసుకొన్నా వారు వస్తారు. మేము టెంపరరీగా తీసుకొంటాము ; వచ్చినవారే వస్తారు. వారిని పర్మినెంట్‌గా తీసుకోవటం ఎందుకు ? వారికి ఇతర సౌకర్యాలు కల్పించటము ఎందుకు ?" అని యీ ప్రభుత్వం వాదిస్తే వాదించవచ్చును. కాని శ్రేయోరాజ్యాన్ని నిర్మించి, ప్రజాశికాబద్ధమైన ఆర్థిక విధానాన్ని పెంపొందించుకొనాలనేదానిని అంగీకరించిన యీ ప్రభుత్వము ఆవిధంగా వాదించటం సరైనదికాదు. కార్మికులు, యజమానులు, ప్రభుత్వము—వీరుముగ్గురు కలిసి ప్రజాశికలను విజయవంతము గావించవలెను అని కేంద్రప్రభుత్వము చెబుతున్నది. అందుకు తోడ్పడేవిధంగా మన ప్రభుత్వము కార్మికులను పర్మినెంట్ బేసెస్‌మీద నియమించకపోవటం చాలా అన్యాయము. మూడేండ్లకన్నా ఎవరూ టెంపరరీగా ఉండటానికి వీలు లేదు అని కేంద్రప్రభుత్వము సూచించింది, మూడు సంవత్సరాలు టెంపరరీగా ఉన్నవారు, తరువాత ఆటోమాటిక్‌గా పర్మినెంట్ అవుతారు అని చెప్పింది. తర్వాత—మూడు సంవత్సరాలేకాదు ; ఒక సంవత్సరం టెంపరరీగా ఉన్న వారిని కూడ పర్మినెంట్ చేయాలని సూచించింది. అది ప్రస్తుతం కన్సిడరేషన్‌లో ఉన్నది. కాబట్టి ఒక సంవత్సరం టెంపరరీగా ఉన్న కార్మికులను తప్పనిసరిగా శాశ్వత వర్కర్స్‌గా తీసుకొని, శాశ్వత వర్కర్స్‌కు ఉన్న అన్ని సౌకర్యాలు వారికి కలుగజేయాలి.

రెండవ పేకమిటీ రిపోర్టులో మునిసిపల్ వర్కర్స్‌కు 20 రు. ఫిక్సెడ్ ; రు. 30 లు కరువుభత్యము మొత్తము 50 రు. లు ఇవ్వాలని సూచించారు. ఈ 50 రూపాయలు కూడ రోడ్స్ ఊడ్చేవారికి, ప్రతి స్వీపర్‌కు, స్కేవింజర్‌కు, పాయిఖానా శుభ్రము చేసేవారికి—అందరికీ ఇస్తారా అంటే లేదు. రు. 14 లు, రు. 12 లు ఫిక్సెడ్ పే కలిగిన కార్మికులు ఉన్న ప్రాంతాలలో ఆ కార్మికులను శాశ్వత వర్కర్స్‌గా తీసుకొని వారికిమాత్రమే రు. 50 లు ఇవ్వాలని సూచించారు. మిగిలిన వర్కర్స్‌కు అది వర్తించదు అన్నమాట, ఈనాడు స్వీపర్స్, స్కేవింజర్స్, డ్రయినేజ్ వర్కర్స్—వీరంతా (ఆంధ్రప్రాంతానికి సంబంధించినంతవరకు) కంటిన్‌జన్సీ వర్కర్స్‌గా ఉన్నారనేది అందరికీ తెలుసు. వారు 10, 20 ఏళ్ళనుండి పనిచేస్తున్నారు. వారిలో కొందరు కొన్నిచోట్ల కరవుభత్యం తీసుకొంటున్నారు. కొందరు కొన్నిచోట్ల ప్రావిడెంట్ ఫండ్ తీసుకొంటున్నారు. కాని వారంతా కంటిన్‌జెన్సీ పేరుతోనే ఉంటూవచ్చారు. కంటిన్‌జెన్సీ అంటే వారిని ఈ రోజున అట్టిపెట్టుకోవచ్చును. రేపు పొమ్మనవచ్చును. ఇటువంటి

కంటిన్‌జెన్సీ వర్కర్స్ మునిసిపాలిటీలలో సుమారు 20, 30 వేలవరకు ఉండ వచ్చును. వీరికి ఇది అప్లయికాదని (ఈ 50 రు. జీతం అప్లయికాదని) క్లియర్‌గా ఆ రిపోర్టులో వ్రాశారు. "వర్క్ చార్జ్‌డ్ , కంటెన్‌జెన్సీ వర్కర్స్‌కు యీ రెండవ పే కమిటీ రిపోర్టులో ఇచ్చిన వేతనాలు వర్తించవు, మునిసిపాలిటీ గుమాస్తాలకు, బంట్రోతులకు, అటెండర్స్‌కు మాత్రమే అవి వర్తిస్తాయి" అని స్పష్టంగా చెప్పారు. అంటే గ్రామాలను శుభ్రంచేసి మునిసిపల్ వర్కర్స్‌కు ఆ వేతనాలు వర్తించవని వ్రాశారు. బ్రహ్మానంద రెడ్డిగారు ఇదివరకు ఒకమాట చెప్పారు "నేను నర్సరావుపేట మునిసిపల్ కమిటీలో ఉన్నప్పటినుండి ఒకే అభిప్రాయాన్ని కలిగిఉన్నాను. నేను మంత్రిని కాకపూర్వంనుండి, శాసన సభ్యుణ్ణి కాకపూర్వంనుండీ అదే అభిప్రాయాన్ని కలిగిఉన్నాను. ఈ కంటిన్‌జెన్సీ అన్నది తీసివారవేయాలి పట్నం శుభ్రపరిచేవారిని, ఇతరులంతా అసహ్యించు కొనే వాటిని శుభ్రపరిచేవారిని కంటిన్‌జెన్సీ వర్కర్స్ అనటం అర్థంలేదు; వారికి ఆ కమిటీ సూచించిన వేతనాలు ఇవ్వకుండా ఉండటానికి వీలులేదు. వారికి ఆ వేతనాలు ఇవ్వటానికి నేను గట్టిగా పట్టుపడుతున్నాను." అని బ్రహ్మానంద రెడ్డిగారు అన్నారు. మంత్రివర్గంలోని మంత్రులందరూ కూడ దానిని అంగీకరిస్తున్నారు. కాని ఆచరణలో ఏమీ చేయటంలేదు.

అధ్యక్షా, ఈరోజున, ఆర్థికమంత్రి, మంత్రివర్గం అంతాకూడా అడిగి నప్పుడుమాత్రం అంగీకరిస్తారు. కాని, ఆచరణలోకివచ్చి ఆర్డర్సు వేసేప్పుడు మాత్రం contingency గానే వుండిపోతున్నది. నేను శ్రీ బ్రహ్మానంద రెడ్డిగార్ని అడిగాను.—"మీరు యింతగట్టిగా చెప్పుతున్నారుగదా, ఎందుకావిధంగా ఆర్డరు యివ్వరు ? ఏమంత్రి మీకు అడ్డువస్తున్నారు ? లేక ఏపార్టీ అడ్డు వస్తున్నది ?" అని. దానికి జవాబు ఏదో జరిగిపోతుంది అంటారు. ఇంకా, యిట్లానే జరిగి పోతూ వుండటం మనదేశానికిగాని, మన పట్టణాలకుగాని ఎంతమాత్రము మంచిదికాదు. ఈ సందర్భంలో నేను చెప్పబోయే యీ చిన్నవిషయం హాస్యా స్పదం కానేరదు. పట్టణంలో, ముఖ్యంగా బెజవాడ పట్టణంలో, పూరకనే పని చేసే పందులూ వున్నాయి. పందులు వీధులను పరిశుభ్ర పరుస్తుంటాయి. వాటిని జాగ్రత్త పెట్టుకోకపోతే చంపివెయ్యాలని మ్యునిసిపాలిటీ ఒక వుత్త రువు జారీచేయటం, దానిమీద అక్కడ వారు, హైకోర్టువరకు పోవడం జరి గింది, హైకోర్టులో 'విచ్చలవిడిగా వదిలితే ఆవిధంగా చేయవచ్చు' అని చెప్పారు. దీనిపై 2, 3 పత్రికలు coment కూడా చేశాయి. అసలు పట్టణాలను శుభ్ర పరచుటకు కావలసిన కార్మికులను నియోగించలేక పోయినపుడు. నిజంగా సమాజానికి శ్రేయస్కరమైన పందులను నాశనం చేయాలనటం, Labour force కు నష్టం కలగడమే అవుతుందని ఆపత్రికలు హేళనగా వ్రాయడం

జరిగింది. కనీసం పందులకు యిచ్చే శ్రద్ధకూడా ప్రభుత్వం కార్మికులయెడ తీసు కొనడంలేదు. అందుచేత మంత్రిగారు యీ విషయాలలో గట్టిగా పని చేయ వలయునని, వెంటనే చర్యలు తీసుకుని మునిసిపల్ వర్కర్స్ అందరికి యీ **contingency** ని తీసివేసి, వారందరిని పర్మనెంటు చేయవలసిందిగా కోరు తున్నాను. రు. 26-1-40 లు, మొత్తం 56 రూపాయలకు మించకుండాను, ఒకరూపాయి సంవత్సరానికి అధికంచేయు విధముగా యీస్కేలు వుండ వలయునని పే-కమిషన్‌యొక్క ప్రాథమిక రిపోర్టులోని మొదటి భాగము లోని ప్రధానాంశం. నేటి జీవన వ్యవస్థప్రకారం ఈ 60 రూపాయలు ఎందుకు చాలవు. జీవనవ్యయం, హనుమంతరావుగారి కమిటిప్రకారం 90 రూపాయలు వున్నది ఆయన 75 రూపాయలదాకా లెక్కవేసి అందులో **house rent** ను కొంత తేడాతో మినహాయించుటకు ప్రయత్నించి, అసలు యిప్పుడు **cost of living index** తయారుజేసే పద్ధతే పొరబాటని ఆకమిటీలో చెప్పారు. ఏవో కంట్రోలురేట్లు అని తీసుకుంటారు. ఆ కంట్రోలురేట్లకు ప్రపంచంలో ఏమీ దొరకదు. ఇంటిఅద్దె ఎప్పటికీ వున్నది వున్నట్లుగానే వుంటుందనే ప్రకారం **index** తీసుకుంటారు. అధ్యక్షా, ఇంటియజమాని శక్తిలేనివాడైతేతప్ప ఎప్పుడు ఒకేఅద్దె తీసుకోడు. 1949 లో ఎంత అద్దెవుందో, అంతే అద్దె 1959లో కూడా వుంటుంది అనడం హాస్యాస్పదం. అలాగే హోల్‌సేల్‌రేటు ఎంతవుందో, రిటైల్ రేటుకూడా అంతే వుంటుందని, యీరకంగా తయారుచేసిన **index** సరికాదని చెబుతూనే హనుమంతరావుగారి కమిటీ మరల ఆలెక్కలనే తీసు కుని 77 రూపాయలు అవుతుంది అన్నారు. కాని, నిజమైన పరిస్థితిని గమనిస్తే వారెంత నికృష్టమైన స్థితిలో వున్నారో తెలుస్తుంది. 1958 ఆఖరున నేను తయారుచేసిన లెక్కలప్రకారం, కుటుంబంకు మూడు యూనిట్లు, భార్య, భర్త, ముగ్గురు బిడ్డలుగా తీసుకుంటే నూరు రూపాయలు కనీసం అవుతుంది.

మోటార్ ట్రాన్స్‌పోర్టు పరిశ్రమకు సంబంధించి మినిమమ్ వేజెస్ కమిటీ తన రిపోర్టును యిచ్చింది. 1952 సంవత్సరపు లెక్కల ప్రకారం నిజామా బాదులో పనిచేసే ఒక కుటుంబానికి నూరురూపాయిలు అవుతుందని వారు చెప్పారు. నిజామాబాదులాంటి గ్రామములో మోటారు ట్రాన్స్‌పోర్టు పరిశ్ర మలో పనిచేసే ఒక క్లీనర్‌కు బ్రతకడానికి నెలకు వంద రూపాయిలుండాలి. భార్యాభర్తలు యిద్దరూ పనిచేస్తారుగదా! అని అనవచ్చు. అధ్యక్షా, నాకు అభ్యంతరంలేదు, భార్యాభర్తలకు యిద్దరికి పని కల్పించండి. 75 రూపాయిల చొప్పున యివ్వండి. ఎందుకంటె, 1952 సంవత్సరపు లెక్కల ప్రకారం నూరు రూపాయిలు కావాలని ఆ కమిటీవారు తమ రిపోర్టులో చెప్పారు. ధరలలో వచ్చిన మార్పుల మేరకు ఆలోచిస్తే అది ఈనాడు 150 రూ.లు అవుతుంది.

అంతేగాక, పనిచేసే ఒకరిపై ఒక భార్యా, ముగ్గురు పిల్లలు బ్రతకడం సాధ్యం కాదు. ఇది ఒక్క కమ్యూనిస్టుపార్టీయే చెప్పడం లేదు. 1937 ఆ ప్రాంతంలో Textiles కు సంబంధించి గాడ్గిల్ కమిటీ అనుకుంటాను, ఎప్పుడూ ఒక కార్మికుడు కనీసము యిద్దరినైనా పోషించవలసి వుంటుంది; అందువలన మొత్తము ముగ్గిరికి సరిపోయేట్లుగా అతని జీతము ఏర్పాటుచేయవలెను అని చెప్పారు. అప్పటినుండి, నేటివరకు ప్రతికమిటీ, ప్రతి గవర్నమెంటు ఆర్డరు కార్మికుడి జీతం మూడు యూనిట్సుక్రింద తీసుకుంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే బంట్రోతులకు రూ. 26-1-40-70 లు యిస్తున్నారు. 56 రూ.లతో. వారేవిధంగా బ్రతకాలి? అధ్యక్షా, మీరు ఒకసారి ఆలోచించండి. మా ప్రభుత్వందగ్గర డబ్బులేదు, యింకా ఎన్నో పనులు చెయ్యాలి, ఒకపూట తిని మరొకపూట పస్తు వుండండి, మేము యింతకంటె ఎక్కువ ఇవ్వలేము అని అనుకున్నా కనీసం 60 రు.లైనా ఈ మునిసిపల్ కార్మికులకు వర్తింపచేయడం లేదు. హైవేస్ వర్కర్సుకు వర్తింపజేయడంలేదు. Electricity Department లోని వారికి వర్తింపజేయడంలేదు. Work charged employees కు ఇవ్వడంలేదు. వీరు ఎలా బ్రతకాలో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఏ కమిటీ అయినా సరే 90 రూపాయిలనుండి 120 రూపాయిలవరకు వుండాలని చెబుతున్నది. కనీసం 60 రూపాయిలైనా వర్తింపజేయకుండా నెలలు, సంవత్సరాలు వాయిదాలు వేస్తున్నారు. ఇది చూడమని కోరుతున్నాను.

అదేవిధంగా మెడికల్, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులలో యిదే సమస్య వస్తున్నది. అసలు యీ మినిమమ్ వేజెస్ ఏ డిపార్టుమెంటుకు వర్తింపజేయాలి, ఏ డిపార్టుమెంటుకు అక్కరలేదు; ఇది అమలు జరపడంలో ఎందుకు ఆలస్యం జరుగుతున్నది; అనే విషయంలోకి నేనిప్పుడు పోదలచుకోనడంలేదు. కార్మికుల యూనియన్‌లలో పనిచేసేవారు కోరుతున్నట్లుగా Wage Board ఏర్పాటు చేశాము. వారి recommendations ప్రభుత్వంముందు ఉన్నవి. అడ్వయిజరీ కమిటీలు వేశారు. వారు చేసిన recommendations కూడా ప్రభుత్వంముందు ఉన్నవి. వాటిని ఎందుకు అమలు జరపడంలేదు; ప్రభుత్వం చేతిలో అధికారం ఉంది. నియమించిన కమిటీలు ఎంక్వయిరి జరిపి, అన్ని విషయాలు విచారించి, చేసిన recommendations ను అమలు జరపడానికి నెలలు, సంవత్సరాలు ఎందుకు పడుతున్నవి ? ఇప్పుడు తొమ్మిది కమిటీలు నియమించామని యీ 37 పేజీల రిపోర్టులో చెప్పారు. 9 పరిశ్రమలలో minimum wages and fixation of wages కొరకు Wage Board ను నియమించామని, Wage Act క్రింద ఆయిల్ మిల్స్, కార్‌పెట్స్ మొదలైన పరిశ్రమల గురించి ఆర్డర్స్ జారీ చేశామని చెబుతున్నారు.

అధ్యక్షా, దురదృష్టవశాత్తు ఆ ఆర్డర్సు మాముందు లేవు. గెజెట్ ప్రకటించివుండవచ్చు. కాని **M. L. As** ముందు లేవు. అయితే **M.L.As** ముందు అన్ని పెట్టమని ఎక్కడవుందిలెండి. లేబర్ మీద అంత ఎక్కువగా **interest** ఉంటే మా ఆఫీసులకు వచ్చి ఎందుకు తెలుసుకొనలేదు ? అంటేమాత్రం నేను క్షమాపణ చెప్పుకోవలసి ఉంటుంది.

మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఇండస్ట్రీ గురించి, మైకా ఇండస్ట్రీ గురించి ఆర్డర్సు జారీచేసే **process** లో (గతి పరిణామం) వున్నదని అన్నారు. అది ఎప్పుడు పూర్తి అవుతుందో తెలియదు. ఎప్పుడూ ఆ విధంగా 'గతిపరిణామం' లోనే ఉంటుంది. హోటల్సులో, కలప పరిశ్రమలో, సినిమాలలో పనిచేసే వారికికూడా కనీస వేతనాలు నిర్ణయించడానికి, ఆ షెడ్యూలుక్రింద చేర్చడానికి రాష్ట్రప్రభుత్వానికి అధికారం వుంది. ఈ సందర్భంలోనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన లేబర్ అడ్వయిజరీ కమిటీ (ప్రభుత్వ ప్రతినిధులతో, కార్మిక ప్రతినిధులతో కలిసి ఏర్పడినది) ఫారెస్టు డిపార్టుమెంటు లేబర్‌ను, ప్రత్తి - (**growing and pressing**) ఫ్యాక్టరీలలో పనిచేసేవారిని చేనేత పరిశ్రమలో పనిచేసేవారిని, సినిమా, హోటల్సులలో పనిచేసేవారిని, పెంకులు రాళ్ళు తయారు చేసేవారిని, అగ్గిపుల్లలు తయారు చేసేవారిని యీ **Minimum Wages Act** క్రిందకు తీసుకురావలయునని ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఇది ఆగష్టు ఒకటి, 1958 వ తేదీన చేశారు 'స్వరాజ్యం నా జన్మహక్కు' అని చాటిన జాతీయనాయకులు లోకమాన్య తిలక్ చనిపోయిన రోజు ఆగస్టు ఒకటి. కనీసం ఆ రోజున తీసుకున్న నిర్ణయానికి విలువ అయినా ఉంటుందేమోనని నేను ఇది జ్ఞాపకం చేస్తున్నాను.

20 నెలలు అయిపోయింది. అందరూ కలిసి అవతల కమిటీ వేస్తారా, విచారిస్తారా, విచారించిన తరువాత ఎంత స్కేల్సు వస్తాయి, దానిని అమలు పరచడంవల్ల లాభమే వస్తుందా, నష్టం వస్తుందా అనేసంగతి కాకుండా వాటిని షెడ్యూలుక్రింద తేవడానికి ఇంకా ఫైనలు ఆర్డరు రాలేదు. వారు చెప్పింది హోటల్సు, సినిమా పరిశ్రమ, వుడెన్ ఫర్నీచరు యీ మూడింటిని మాత్రమే- తొమ్మిదింటిని వారు ఏకగ్రీవంగా చేర్చాలని అంగీకరిస్తే- మూడింటిని మాత్రమే షెడ్యూలులో తేవడానికి **"action will be taken to fix minimum wages in these also"** అన్నారు. మిగిలిన వారిగతి ఏమైనది? వారు అంగీకరించిన దానికి 20 నెలలు అయినా చేర్చకపోతే ఎట్లా? నేను మొట్టమొదటనే సాధారణ చర్చ సందర్భంలో చెప్పినట్లు మంత్రులు అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పడం సంవత్సరం ఆఖరులో ఇంకోవిధంగా జరగడం అవుతున్నదని చూపించాను. ఇప్పుడు లేబరు అడ్వయిజరీ కమిటీ వేస్తామని అంగీకరిస్తారు. ఆర్డరు పాస్ చేయడానికి 20 నెలలు జరిగిపోతాయి. అది న్యాయంకాదు. గవర్న

మెంటు అంగీకరించినది అమలు జరుపకుండా యీ రకంగా చేయడం న్యాయం కాదంటున్నాను. అదేరీతిగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల సంగతి చాలకాలంనుంచి ప్రతి బడ్జెట్టులో అంటున్నాం. దానికి ఒక కమిటీని వేశారు. కమిటీవారు పంపిన రిపోర్టుకూడా వచ్చింది. దానిని ఎంతవరకు అంగీకరించారో, ఎప్పుడు రేట్లు నిర్ణయిస్తారో తెలియదు. నిర్ణయించిన రేట్లు అమలు ఏస్తాయా లేదా అనేది ఇంకొకసంగతి అనుకోండి. నాకు తెలిసినంతవరకు కమిటీవారు రిపోర్టు పంపినట్లుంది. 1948 నుంచి మినిమమ్ వేజెస్ ఆక్టు ఉంది. 1952 లోపల అన్నిటిని నిర్ణయించాలని కేంద్రప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రప్రభుత్వం నిర్ణయించకపోతూ ఉంటే సంవత్సరం సంవత్సరం పార్లమెంటు దాని జీవితాన్ని పొడిగిస్తూ 1959 ఆఖరుకి వచ్చారు. మళ్లా పొడిగిస్తారనుకుంటాను. పొడిగిస్తేతప్ప మినిమమ్ వేజెస్ ఆక్టుక్రింద వర్తింప చేయడంలో చిక్కులు ఉంటాయి. మే నెలాఖరువరకు పార్లమెంటు సెషను ఉంటుంది కనుక ఆ చట్టమును extend చేస్తే చేయవచ్చు. ఈ రీతిగా 27 లక్షల కుటుంబాలుగా ఉన్న కార్మికుల కనీస వేతనాలను నిర్ణయించి అమలు చేయడంలో మన ప్రభుత్వము ఏమీ చేయలేదు ఇక, ఫ్యాక్టరీలను ప్రతి సంవత్సరము ఇనస్పెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీస్ తనిఖీ చేయడము గురించి ఏమి చెబుతూ ఉంటారు? ఇన్ని క్రొత్త ఫ్యాక్టరీలు వచ్చాయి. ఇన్ని ఇనస్పెక్టు చేశాము. అసలు, సంవత్సరానికి ఒక పర్యాయం ఫ్యాక్టరీని ఇనస్పెక్టు చేస్తే ఏమైనా ఉపయోగంగా ఉంటుందా? "నాలుగో వంతు ఒక పర్యాయము ఇనస్పెక్టు చేశాము. ఆరోవంతు రెండు పర్యాయములు ఇనస్పెక్టు చేశాము. ఇరవైయ్యో వంతో, నలభయ్యో వంతో మూడు పర్యాయములు ఇనస్పెక్టు చేశాము. పదోవంతు ఎప్పుడూ చూడనేలేదు, సిబ్బంది లేదుకనుక అనే రీతిగా ఫ్యాక్టరీ ఇనస్పెక్షను జరిగితే ఏమిలాభము? ఒకవేళ ఫ్యాక్టరీ ఇనస్పెక్షను జరిగినా ఫ్యాక్టరీ యజమానులు ముందుగా తెలుసుకుని సక్రమంగా జరుగుతున్నట్లు చూపిస్తారని అందరికీ తెలిసినదే, తరచు తనఖీ చేయడానికి తగినంత సిబ్బంది లేకపోవడం వస్తున్నది. ఎందుకంటే ప్రభుత్వ ఖర్చులు ఎక్కువ దుర్వ్యయం కావడం వల్ల **Economy Committee** ని వేశారు. ఎక్కడ సిబ్బంది ఎక్కువ కావాలో అక్కడ ఉంచలేదు. ఎక్కడ అనవసరమో అక్కడ ఉంచారు. ఇదీ పొదుపు! చదువులో పొదుపు, వైద్యంలో పొదుపు కార్మికులకు నష్టం కల్గించే రీతిగా పొదుపు ఉద్యమం ఆరంభిస్తే దేశానికి అనర్థదాయకంగా ఉంటుందని చెప్పవలసి ఉంటుంది. సరే, కార్మికులకు ఇండ్ల సౌకర్యములు చేస్తున్నాం అని చెప్పారు. దానినిగురించి మా పార్టీ తరపున కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు చెప్పారు, కాంగ్రెసు సభ్యులుకూడా చెప్పారు, కార్మికులు ఉపయోగించడానికి వీలులేకుండా దూరంగా కట్టడం, పూరిగుడిసెలను కట్టి సంతృప్తి పడితేమాత్రం

లాభం లేదు. కేంద్రప్రభుత్వం డబ్బు ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం చేస్తుంది. పరిశ్రమాధికారులే కొంత భరించవలసి ఉంటుంది. దీనిని గురించి సరియైన శ్రద్ధ తీసుకోడం లేదు. నేను ఈ మధ్యనే మొదటి పర్యాయంగా ప్రధాన బొగ్గుగని, రాష్ట్రాని కంతటికి ఆర్థికంగా పునాదిగా పరిగణించ వలసిన కొత్తగూడెం వెళ్లాను. డోర్నకల్లు నుంచి వచ్చిన మంత్రిగారికికూడ ఆ ప్రాంతం సంగతి తెలుసును. నేను అక్కడికి వెళ్ళిన తరువాత ఎంత అమాయకత్వంలో నివశిస్తున్నారో నాకు కనబడింది. అక్కడ కార్మికుల ఇండ్లు చూచి వెంటనే అడిగాను. "ఇవి కార్మికుల డబ్బులేక కట్టుకున్నవా? కంపెనీవారు ఇచ్చినవా?" అని అడిగాను. అక్కడి కార్యకర్తలు అవి కంపెనీ కట్టి ఇచ్చినవే నని చెప్పారు. మామూలు పల్లెటూర్లలో చాల గలీజుగా ఇంటిమీద ఇల్లుకట్టిన పూరిగుడిసెలు ఉన్నవి. 20, 25 లక్షలటన్నుల బొగ్గు తయారవుతూ, ఆంధ్రదేశానికి పునాదిగా ఉన్న కొత్తగూడెంలో కార్మికులకు పూరిగుడిసెలను ఏర్పాటు చేయడం నాకు అర్థం కాలేదు. రాత్రివస్తే ఎలక్ట్రిసిటీ దీపాలు కనవడలేదు. మన గ్రామాలలో వెన్నెలరాత్రులలో విద్యుచ్ఛక్తి అనవసరంగా ఖర్చవుతుందని ఉపయోగించరు. అదే విధముగా "ఈ రోజు వెన్నెలరాత్రి కనుక విద్యుద్దీపాలు లేవా ?" అని అడిగాను. నాలుగైదు ఇండ్లకు ఒక దీపంకూడా లేదని చెప్పారు. కార్మికపేట అంతటికీ ఎక్కడనో ఉన్నవి. చాలభాగం చీకటిలోనే ఉండిపోతుంది. నీటి సదుపాయం లేదు. బస్తీకి రెండుమూడైనా కొళాయిలు ఇవ్వలేదు. ఈ మధ్యనే పాత గనినుండి 11 మైళ్ళ దూరాన క్రొత్త గని త్రవ్వకం జరుగుతున్నది. వారికి ఇండ్లు మెల్లమెల్లగా కడుతున్నారు. పూరిగుడిసెలకన్న అధ్వాన్నంగా ఉన్నాయి. కిటికీలు లేవు. ఒకటే గది. ముందు వరండా లేదు. వెనుక వరండా లేదు. స్త్రీలకు అడవిపుల్లలతో దడి కట్టుకుందాం అంటే ఫారెస్టు ఆక్టుకు వ్యతిరేకంగా పుల్లలు కొట్టినందుకు ఎందుకు డిస్మిస్ చేయకూడదు ? కారణాలు తెలియజేయవలసినదిగా నోటీసులు ఇవ్వడం జరుగుతున్నది. ఇక కార్మికులు 11 మైళ్ళు కొత్తగూడెం నుంచి వెళ్ళి మరల తిరిగి రావడానికి రవాణా సౌకర్యములు లేవు. కార్మికులకు అక్కడ కట్టే ఇండ్లు ఎప్పటికి పూర్తి అవుతాయో తెలియదు. పాత బొగ్గుగనులనుండి 11 మైళ్ళు నడిచి, పనిచేసి తిరిగి 11 మైళ్ళు నడిచి, మరునటి రోజు కూడా వెళ్ళడం ఎట్లా సాధ్య మవుతుందని ఆశ్చర్యం కలుగుతుంది. మంత్రిగారు ఉత్పత్తి పెంచాలి అంటారు. నేను బహిరంగసభలలో చెప్పేది ఇక్కడ చెబుతున్నాను. ఆ కార్మికుడిని "అయ్యా ! 11 మైళ్ళు వెళ్ళి పనిచేసుకు తిరిగిరా. నీవు ఎంత బొగ్గు త్రవ్వగలవో అంతా నీకే ఇచ్చేస్తాను" అని చెప్పినా, అంత కష్టపడి ఇంటికి రావలసిన మనిషి తాను త్రవ్విన బొగ్గు అంతా సొంతం అన్న తరువాతకూడా ఉత్పత్తి ఎక్కువ చేయగలుగుతాడా ? అని అడుగుతున్నాను అధ్యక్షా. ఇవన్నీ చేయకుండా

మేము కార్మికులకు సౌకర్యములు చేస్తున్నాం, వారు ఉత్పత్తి చేయాలంటే ఏమి ఉత్పత్తి చేస్తారు? అయితే రవాణాసౌకర్యము కలుగజేయడము అసంభవమా? ఏడవ మైలువరకు బొగ్గు తేవడానికి టబ్బులాగే రైలు ఉంది. కనీసం ఏడో మైలు వరకైనా ఉదయం కార్మికులను తీసుకుపోతే మిగతా నాలుగు మైళ్ళు నడిచి వెళ్ళుతారు. అదేరీతిగా తిరిగి సాయంత్రం ఏడవ మైలునుంచి కొత్తగూడెం కార్మికులను రైలుమీద తీసుకుని వెళ్ళవచ్చును. అదీ సాధ్యం కాదంటారు. రైలు వేసిన ఉద్దేశము బొగ్గును మోసికొని రావడానికి తప్పితే, బొగ్గును తయారుచేసే మనుష్యులకు మాత్రం కాదంటున్నారు.

బస్సులు పెట్టండయ్యా అంటే బస్సులు పెట్టడానికి రోడ్లులేవు, ఈరైలు దాటుతూ వుంటుంది. ప్రమాదాలు కాబట్టి బస్సులు లేవు అంటారు. ఇక కార్మికులు ఏవిధముగా పనిచేస్తారు. ఏరీతిగా సంతృప్తి చెందుతారు? ఉండే దానికా సరియైన ఇల్లులేదు. ఇక స్త్రీలు స్నానము చేయడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఒక ఇంటిమీద ఇంకొక ఇల్లు వుంటుంది. ఒకేగది ఉన్నపుడు స్త్రీలు ఆ గదిలోనే స్నానము చేస్తారా? ప్రక్కన ఏమైనా దడి కట్టుకొందామా అంటే దానికి ఏమీ అవకాశములేదు. ఈ రీతిగా కార్మికుల జీవనస్థాయి వున్నపుడు ఏదో ఎక్కువ ఉత్పత్తి చేస్తాము అంటే అది అసంభవమయిన విషయమని చెప్పక తప్పదు. సిరిపూర్‌లో కార్మికులు దౌర్జన్యాలు చేశారని, ఆల్విన్‌లో ఏదో దౌర్జన్యాలు చేశారని వెంకటస్వామిగారు చెప్పారు. దౌర్జన్యాలు చేశారా లేదా? ఎవరు చేశారు; దానికి బాధ్యులెవరని కోర్టు విచారించి తీర్పు చెపుతుంది. ఆ తర్కములోకి పోవడములేదు. కార్మికులే ఎప్పుడూ దౌర్జన్యాలు చేస్తున్నారని అనేక ఉదాహరణలు చెప్పారు. యజమానులు చేసిన దౌర్జన్యాల విషయములో యజమానులను **arrest** చేయడముగాని, వారిపై **cases** పెట్టడముగాని జరిగిందా? ఈ 12 ఏళ్ళ రాజ్యములోను అన్ని దౌర్జన్యాలు కార్మికులేనా చేసినది! ఎప్పుడూ కంపెనీ యజమానులు చేయలేదా? చేస్తే ఏమి చర్య తీసుకొన్నారు. ఇక్కడున్న లెక్కలనుబట్టి వారిదృష్టికి ఇంకొకటి తీసుకొని వస్తాను. కారణము ఏమీ లేకుండా అకస్మాత్తుగా నలుగురిని పనిలోంచి తొలగించి పారేస్తే దానిమీద కార్మికులు కోపపడి సమ్మెగిమ్మె చేయడము జరుగుతుంది. లేబరు కమిషనరు ఇచ్చిన లెక్కలను బట్టి చూస్తే ఈ సమ్మెలు ఎందుకు వచ్చినవో అన్నీ సమ్మెలు కాకపోయినా, ఈ గొడవలు ఎందుకు వచ్చినవో తెలుస్తుంది. 1957 లో 652, 1958 లో 661, 1959 లో ఎన్ని జరిగినవీ నా వద్ద లెక్కలు లేవనుకోండి. ఇన్ని తగాదాలు **workers** ను అకస్మికముగా **dismiss** చేయడమువల్ల, పనిలో నుంచి తొలగించడము వల్లనే వచ్చినవి. దాదాపు 1900 కేసులు వుంటే అందులో మూడవవంతు,వర్కర్లను **standing**

**orders** లేకుండా యజమానుల ఇష్టము వచ్చినట్లు, లేక అతను చెప్పిన పని చేయలేదనో **dismiss** చేయడము జరుగుతోంది. ఇక జీతాల గురించి 350 సమ్మెలు జరిగినవి. **Leave conditions** గురించి కొన్ని సమ్మెలు జరిగినా ప్రధానముగా 3 వ వంతు వర్కర్లను **dismiss** చేస్తున్నారు. ఉత్పత్తి ఎక్కువగా పెంచాలి. **Code of discipline** అని వీదో వెంకటస్వామిగారు చెప్పారు. వెంకటస్వామిగారి **I. N. T. U. C.** కి మాకు కొన్ని ఘర్షణ ఉన్నప్పటికి **I. N. T. U. C.** కార్మికులు ఏమి చెపుతున్నారో చూడండి. **Code of discipline** పెడతారు. అది కేవలం కార్మికుల చేతులు, కాళ్లు విరగకొట్టే దానికేనా ? ప్రభుత్వానికి, యజమానులకు **Code of discipline** లేదా ? ఆ పరిస్థితులలో **Code of discipline** ను మామీద అమలుజరిపి నట్లయితే ఏ రీతిగా కూడ మేము అంగీకరించ బోవడంలేదు ; దెబ్బలాడక తప్పదని చెప్పారు. నిజముగా వారికి కార్మికులతో సంబంధము వుంది కాబట్టే ఆ మాట చెప్పడానికి సాధ్యమయినది లేకపోతే సాధ్యముకాదు. కనీస వేతనాలు ఇవ్వమన్నాము. కొన్ని సౌకర్యాలు ఇవ్వండి అన్నాము. ఉత్పత్తి పెంచేదానికి సౌకర్యాలు కలుగచేయ మన్నాము. అలా చేయడము లేదనేది స్పష్టము. **Industrial Housing Schemes** ను యజమానులు, పెట్టుబడి దారులు సరిగా ఉపయోగించుకొనడం లేదు. ఈ మధ్య ప్లానింగుమంత్రి, కార్మికమంత్రిగా యున్న నందాగారు ఇలా అన్నారు "మేము కొంతడబ్బు ఇస్తాము పరిశ్రమాధికారులు కొంత డబ్బు వేసి తప్పనిసరిగా కార్మికులకు ఇండ్లుకట్టి ఇవ్వాలి అని చట్టము చేస్తే తప్ప లేకపోతే పని జరిగేటట్లు లేదు" అని అన్నారు. ఇక ప్రావిడెంటుఫండు, **insurance** గురించి వివరాలు నా వద్దలేవు అనుకోండి. మేము ఆలస్యముగా వెళ్ళడంవల్ల కార్పొరేషన్‌వారు వివరాలు సప్లయి చేయలేకపోయారు. తరువాత **minimum wages** గురించి చెప్పవలసియున్నది. అధ్యక్షా, పే-కమిషన్ సూచించిన రూ. 60 లు కానివ్వండి. హనుమంతరావు కమిటీ సూచించిన రూ. 60 లు కానివ్వండి. వాటినికూడ అమలులో పెట్టడంలేదు. లేబరు-కమ్-ఫ్యాక్టరీస్ ఇనస్పెక్టర్ ఇచ్చిన లెక్కలను బట్టి ఏయే జిల్లాలలో ఏ ఫ్యాక్టరీలో ఎంత జీతము కార్మికులకు వస్తుంది అనే వివరాలు వున్నవి అనుకోండి. ఆంధ్ర దేశములో కార్మికులకు గుమాస్తాలను, పెద్ద స్కిల్డువర్కర్లను తీసుకోకండి—కేవలము కార్మికులు అనబడేవారికి **average wage** ఎంత అన్నట్లయితే అది రూ. 40 అని ఆ రిపోర్టులోవుంది. స్వాతంత్ర్యము వచ్చి 12 సంవత్సరము లయింది. 10 సంవత్సరములు ప్రణాళికా బద్ధమైన ఆర్థిక విధానము చేసిన తరువాత కనీస జీవితవ్యయము రూ. 120 అని ప్రతికమిటీ చెపుతున్నది. లక్షాధికారికి, భిక్షాధికారికి సగటు కట్టినట్లుగా **skilled workers** కు **un-skilled workers** కు సగటుకడితే రు 40 అని తెలుస్తోంది. ఇప్పటి జీవిత

వ్యయములో శివ వంతుకూడ అతనికి రాకుండావున్న పరిస్థితులలో ఏదో మేము ఉత్పత్తి పెంచుతాము. చదువుకొనడానికి వీలు కలిగిస్తాము. వారు ఉత్సాహముగా చదువుకొంటారు అనడములో అర్థముందా అని అడుగుతున్నాను. కార్మికమంత్రిగారి దృష్టికి ఒక చిన్నవిషయాన్ని తీసుకొని వస్తున్నాను. శ్రీ నందాగారు పార్లమెంటులో కార్మిక మంత్రి. అంతకుముందు శ్రీ గిరిగారు కార్మికమంత్రిగా వున్న సంగతి మనకందరకు తెలిసినదే. గిరిగారు తమ పదవికి ఏ సమస్యమీద రాజీనామా ఇచ్చారు. బ్యాంకు ఎంప్లాయీస్ విషయముల్లో ఒక హైకోర్టు జడ్జిని నియమించి తీర్పు ఇవ్వమన్నారు. బ్యాంకర్ల వత్తిడివల్లనో, మరి ఎందువల్లనో ఆ జడ్జి ఇచ్చిన award ను అమలు జరుపకుండా కొంతమార్పు చేయడము జరిగింది. అలా మార్పు చేయడము న్యాయము కాదు. 'మార్పుచేసి కార్మికులకు నష్టం కలుగచేయడము మంచిది కాదు అలా మార్పు చేసినట్లయితే నేను మంత్రిగా వుండలేను' అని చెప్పి గిరిగారు రాజీనామా చేయడం జరిగింది. తరువాత నందాగారు ఆ పదవిని తీసుకొన్నారు. వీరుకూడ కార్మికులకు సంబంధించిన విషయాలలో గాంధిగారిక్రింద వుంటూవుండేవారు. ఈ రోజున బ్యాంకు ఎంప్లాయీస్ విషయములో ఇతర డిపార్టుమెంటులవారికి ఈయనకు తగువులాటగా వుంటోంది. మనము అంగీకరించిన సూత్రాలకు అమలు చేయకపోతే మనది ఏదో శ్రేయోరాజ్యమని సోషలిస్టు తరహా రాజ్యమని చెప్పడంలో అర్థంలేదు. కనీస వేతనాలైనా ఇవ్వకపోతే ఎట్లా ? మనదేశము ఇంగ్లీషువారి పరిపాలన క్రింద 200 సంవత్సరములుంది. మనము ఈ 12 సంవత్సరములలో ఏమి చేసుకొనగలమని చెపితే ఉపయోగము లేదు. ఈ రోజున ఫైనాన్సు డిపార్టుమెంటువారికి, నందాగారికి ఈ బ్యాంకు ఎంప్లాయీస్ విషయములో దెబ్బలాట, అలాగే ఆయనకు ప్రతి డిపార్టుమెంటుతోను ఘర్షణలు వస్తున్నసంగతి తెలును. అలాగే ఇక్కడ మన లేబరు మంత్రి ఇతరమంత్రులు దెబ్బలాడుకోవాలని అనడములేదు. లేబరుమంత్రిగారు కార్మికులకోసం అంగీకరించిన కనీస వేతనాలను అయినా అమలు జరిపేదానికి పూనుకోవాలి. అలా అమలు జరిపేదానికి చూడవలసి వుంటుంది. లేబరుమంత్రి అనేది ఒక అలంకారముగా వుంచదలచుకొంటే ఉపయోగము లేదు. అందుచేత లేబరుమంత్రిగారు దాని విషయములో చూడాలని చెవుతున్నాను. ఇక తగాదాల విషయమును గురించి వెంకటస్వామిగారు, అంజయ్యగారు, నరసింగరావుగారు చెప్పారు. 15 రోజుల లోపలనో, ఒక నెల లోపలనో conciliation proceedings పూర్తికావాలని Act వుంటే 5 నెలలో, 6 నెలలో జరగడం ఏమిటి ? conciliation అయిపోయిన తరువాత దానిని ఇంకా అమలుజరుపలేదేమిటంటే adjudication అని ఏదేదో అనడం జరుగుతోంది. లేబరు కమిషనరు ఇచ్చిన లెక్కలనే తమద్వారా వారిదృష్టికి తీసుకొనివస్తాను. 1958